30187 2

ప్లాస్టిక్ కేన్స్ & ఆర్టికల్స్
ఇంపోర్టెడ్ రామెటీరియల్స్‌తో నాణ్యమైన ప్లాస్టిక్ కేన్స్, ట్రేడ్ నిత్యావసర ప్లాస్టిక్ సామాన్లు, ఆంధ్రాలలో ప్రప్రథమముగా తయారీ చేయుచున్నాము. చిల్లరగాను, బారుగాను లభించును. స్థానికులు కావలెను.
విజయ ప్లాస్టిక్స్-చలూరు-(AP)

ఆంధ్రపత్రిక

Regd. No. M 1118 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 50 : సంచిక 285

మహేంద్రా దర్బార్ బత్తి
MAHENDRA DURBAR BATTI
ESTD 1946
INDRA PERFUMERY WORKS
P.B. NO. 23, KOLAR (MYSORE STATE)

సోమవారం 20-1-1964 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు : 7 నయాపైసలు

హైదరాబాదులో రాకెట్ పరికరాల ఫ్యాక్టరీ నిర్మాణానికి

వందమందిరష్యన్లతో డ్రాటు

కొలదివారాల్లో ప్రాజెక్టు నివేదిక సిద్ధం

డబ్బు విషయంలో కొద్దిపేచీ: 7% వడ్డీకి రష్యా పట్టుదల

న్యూఢిల్లీ, జనవరి 19:

హైదరాబాదులో రాకెట్ల ప్రాజెక్టును ఏర్పాటు చెయ్యటంలో ప్రభుత్వ నిపుణులకు, ఉన్నత శిక్షణ పొందిన 100 మంది రష్యన్ "రాకెట్ మనుష్యులు" తోడ్పడగలరని కొత్తగా అందిన సూచనలనుబట్టి తెలుస్తోంది.

ఈ నిపుణుల బృందానికి వెంచిన కొంత మందిసభ్యులు అప్పుడేఇక్కడుకువచ్చి, ప్రాజెక్టు నివేదికను రూపొందించటంలో సహాయ పడుతున్నారు. నివేదిక కొన్ని వారాలలోగా సిద్ధమవుతుంది.

హైదరాబాదులో ఏర్పాటు కానున్న ఎలెక్ట్రానిక్స్ ఫ్యాక్టరీ, చోదకాస్త్రాలకు అవసరమయ్యే ఎలెక్ట్రానిక్ గేర్లు తయారు చేస్తుంది. ఈ అస్త్రాలలో ఉండే భాగాలు అతి సున్నితమైనవి కావటంచేత, రవాణాలో పైతం అవి దెబ్బతినిపోయే అవకాశముంది.

ఈ అస్త్రాలను విమానాలలో ఎక్కించే ముందు లేదా భూమిమీదుంచి ఆకాశంలోకి వంపే రాకెట్లుగా ప్రయోగ కేంద్రాలలో అమర్చే ముందు, వీటిని పరీక్షించేందుకు సంక్లిష్టమైన పరశోధనాగారం కావలసి ఉంటుంది.

ఇది చాలాఖర్చుతో కూడినపని.

ఎంతటి వ్యయ, ప్రయాసలకు లోనుకావలసివచ్చినా భారతదేశంరాకెట్ యుగంలో ప్రవేశించితీరాలని ప్రధానమంత్రికొంతకాలం క్రితం పట్టుబట్టి ఉండటంచేత, రష్యా సహాయంతో తలపెట్టిన మిగతా అన్ని రక్షణ సామాగ్రుల కర్మాగారాలలోనూ, ఈ ప్రాజెక్టు శీఘ్రంగా అమలు కావచ్చునని కొందరు నిపుణులు విశ్వసిస్తున్నారు.

ఇది, అభివృద్ధిచెందిన దేశాలలో ఈ నాడు కనిపిస్తున్న ధోరణికి అనుగుణంగానే ఉన్నది. ప్రస్తుతం ఆదేశాలలోఫ్లైటర్‌విమానాలస్థానే రాకెట్లనుస్థిరపరచుకుంటున్నారు. అంతేగాక, అవి ఏవిటికాయేడుమరింతసంక్లిష్టమైనవిగా తయారు అవుతున్నాయి.

భారతదేశం వెంటనే అంత సంక్లిష్టమైన రాకెట్ల తయారీకి పూనుకొనకపోయినా, అటు ఉత్పత్తికి ఇటు నిర్వహణకుకూడా కావలసిన "రాకెట్ మనుష్యుల దళం" ఒకటి తయారు చేసుకునేదిశకు ప్రయత్నం ప్రారంభించాలనటంలో ఎట్టి సందేహంలేదు.

ప్రస్తుతం అందుతున్న సూచనలనుబట్టి, మాస్కో మొదట అస్త్రాల కూర్పులోనూ, ఆ తరువాత వాటి తయారీలోనూ సాంకేతిక సహాయం అందజేయగలదని తెలుస్తోంది.

సోవియట్ నిపుణులు ఫ్యాక్టరీ డిజైన్ రూపొందించటంలోనూ, యంత్రాలను వెల కొల్పటంలోనూ తోడ్పడుతారు. ఎలెక్ట్రానిక్ పరికరాలకూర్పు, తయారీలలో నిపుణులను తయారు చెయ్యటంలోకూడా బహుశా వారి సహాయం లభించవచ్చు.

అప్పుడే కొంతమంది భారతీయ సాంకేతిక నిపుణులు మాస్కోలో రాకెట్ ప్రాజెక్టుకు సంబంధించిన పనులలో శిక్షణ పొందుతున్నారు.

మాస్కో సహాయం, భూమినుంచి ఆకాశానికి ఆకాశంనుంచి భూమికి వెళ్లే రెండురకాల రాకెట్ల తయారీకి లభ్యమవుతుందో లేక ఆకాశంనుంచి భూమికివెళ్లే రాకెట్ల తయారికి మాత్రమే లభ్యమవుతుందో ఇంకా స్పష్టంగా తెలియలేదు.

భూమినుంచి ఆకాశానికి వెళ్లే రాకెట్లు తయారుచేయడానికి కావలసిన సదుపాయాలను కూడా మాస్కోనుంచివచ్చే నిపుణులు ఏర్పాటు చేసే అవకాశం బాగా ఉంది. కొద్ది యంత్రాల మార్పుతో రెండురకాల రాకెట్లను ఒకేచోట తయారుచేయవచ్చునని ఇక్కడ నిపుణులు భావిస్తున్నారు.

ఏది ఏమైనా ద్రవ్య సంబంధమైన ఇబ్బంది ఉండనే ఉంది. తాము ఇచ్చే బుణాన్ని 7% వడ్డీతో, ఐదు మొదలుకొని ఏడు సంవత్సరాలలోగా తీర్చి వెయ్యాలని రష్యన్లు పట్టుబడుతున్నారు.

ఇది ఒకమోస్తరుగా చిన్న ప్రాజెక్టు అంత క్లిష్టమైంది కూడాకాదు దీనికి, జెట్ ఫ్యాక్టరీలకు కావలసినంత ఎక్కువ పెట్టుబడి అక్కరలేదు.

మిగతా ప్రపంచమంతా మేలురకం జెట్ ఫైటర్లుతయారుచేసుకుంటున్నఈతరుణంలో మిగ్ విమానాలు తయారుచెయ్యటం అంత ప్రయోజనకరం కాకపోవచ్చునన్న ఆలోచన ఇక్కడ నిపుణులను వేధిస్తోంది.

డబ్బు, కాలం వెచ్చించి తయారుచేసుకున్న హిందూస్థాన్ ఫైటర్-24 పిడ ఇతోధికమైన శ్రద్ధచూపటం మంచిదని భావిస్తున్నవారు కొందరు ఇక్కడ ఉన్నారు. హెచ్. ఎఫ్ - 24 ను శీఘ్రగతిని అభివృద్ధి పరచాలనీ, ఉత్తమ ఫలితాలు సాధించుటలోగేందుకు మరికొంత ధనం వెచ్చించాలనీ, ఈ నిపుణులు భావిస్తున్నారు.

ఒకటవ మార్కు ఫైటర్ ఎలాగో బయట పడినట్లు కనిపిస్తోంది కాని, రెండవ మార్కు విమానం విషయంలో ఇంకా చాలా కృషిజరుగవలసి ఉంది. వైమానికబలం అవసరాలకు ఈ రెండవ మార్క్ ఫైటర్లే ఎక్కువగా ఉపయోగపడుతాయి.

మొదటి నమూనా విమానానికి ఎదురైన ఇబ్బందిని సరిచేయటం జరిగిందిగాని, రెండవ నమూనా విమానానికి హెచ్చు శక్తిగల ఇంజన్ సంపాదించే ప్రయత్నం ఇంకా కొనసాగుతూనే ఉంది.

జాంజిబార్ స్వాతంత్ర్య యోధాలు

ఆయుధవిసర్జన కార్యక్రమం

జాంజిబార్, జనవరి 18: స్వాతంత్ర్య యోధాల ఆయుధ విసర్జన జరుగుతున్నదని. జాంజిబార్ రేడియో స్టేషన్‌లోని విప్లవ కేంద్రం రద్దుచెయ్యబడుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

జాంజిబారుకు "సీవుత్వరివబ్లిక్ ఆఫ్ జాంజిబార్" నేను పౌరునుఅధికారీత్యా స్థిర తరచినట్లు ఆయన వెల్లడించారు.

అధ్యక్షుడు కరోమీని "కీల్డ్‌మార్షల్" జాన్ కిలోల్లో పదచ్యుతుని చేసినట్లు వెలువడిన వార్తలనను ప్రభుత్వ ప్రతినిధి ఖండించారు.

ముగ్గురు బ్రిటిష్ నిలేఖరులపై విధించబడిన నిర్బంధాలను తొలగించారు.

సోవియట్ ప్రభుత్వం జాంజిబార్‌ను గుర్తించినట్లు "టాస్" ప్రకటించింది.

ప్రదేశ్ కాంగ్రెస్‌కు ఏకగ్రీవ ఎన్నికలు

పి. ఆర్. ఓ. కృష్ణప్ప ఆశాభావం : జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 19:

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసు సంస్థకు ఎన్నికలు ఏకగ్రీవముగా జరుగగలవని, పోటీ అవసరమే వుండకపోవచ్చని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ యం. వి. కృష్ణప్ప ఆశాభావము వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు నాయకులతో తాము జరిపిన చర్చలలో తమకు ఈ నమ్మకము కలిగినట్లు, విభేదాలను సంపుకోవాలనే కృతనిశ్చయం వారిలో వ్యక్తమైనట్లు ఆయన చెప్పారు.

"ఆంధ్రకాంగ్రెసు వ్యవహారాలతో దశాబ్దముపైగా నాకు సంబంధముంది. మొట్టమొదటే సారిగా కాంగ్రెసు వాదులలో విభేదాలను నిన్నరించి రాజీకి రావాలనే ధోరణి కనబడింది" అని శ్రీ కృష్ణప్ప అన్నారు.

జనవరి 9 వ కేంద్ర రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ భువనేశ్వర్‌లో కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజు ఆంధ్రప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసరు బాధ్యతను స్వీకరించ వలసిందిగా నన్ను కోరారు. వెంటనే భువనేశ్వర్‌లో అందిన ఆంధ్రకాంగ్రెసు నాయకులను కలుసుకున్నాను. దేశశ్రేయస్సుకోసం అంతాకలిసి పనిచేయవలసిన అవసరాన్ని గుర్తించారు. విదేశీ దురాక్రమణ, ఆంతరంగిక చిక్కులు, ప్రధానమంత్రికి ఇటీవల సుస్థితేయడం, ప్రజాస్వామ్య సామ్యవాద ముగుర్చాలు భువనేశ్వర్‌లో కాంగ్రెసు ఇచ్చిన పిలుపు ఆంధ్ర కాంగ్రెసువాదులలో ఐకమత్యావశ్యకతను ప్రేరేపించి వుండవచ్చును. ఇది శుభసూచకము" అని శ్రీ కృష్ణప్ప చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో సంస్థకు ఎన్నికలు పైనుంచి క్రిందివరకు ఏకగ్రీవముగా జరుగ గలవని శ్రీ కృష్ణప్ప విశ్వసిస్తున్నారు. ఎక్కడైనా పోటీపుంటే ఎన్నికలు పేచ్చుగా, న్యాయంగా జరగేట్లు చూస్తామని చెప్పారు.

"ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గము నిన్న సమావేశమైనప్పుడు 1961 సంవత్సరము కాంగ్రెసు సభ్యత్వముగూర్చిన నిబంధనలు ఇచ్చారు. వీని ఆధారముగానే ఇప్పుడు ఎన్నికలు జరుగవలసివుంది. శ్రీ బన్సీలాల్ కొట్టేపోయిన 1½ లక్ష సభ్యత్వముగూర్చి ఒకటి రెండు రోజుల్లో అఖిలభారత కాంగ్రెసు సంఘంవారి నిర్ణయం రాగలదు.

ప్రదేశ్ కాంగ్రెసులో 21 కాంగ్రెసు జిల్లాలనుండి దాదాపు 310 మంది సభ్యుల ఎన్నిక జరుగవలసివుంది. ప్రదేశ్ కాంగ్రెసులో సహా వివిధ సంఘాలకు ఎన్నికలకు ఏకగ్రీవజాబితాను తయారుచేసే సంప్రదాయము జిల్లా కాంగ్రెసు సంఘాల ప్రతినిధులతో పి. సి. సి. నాయకులు సంప్రదించగలరు. జనవరి 24 వ మంగళ నేను ఇక్కడికి వచ్చే ఎంపి. సి. సి. ఏకగ్రీవ జాబితా అందవలయగలదని ఆశిస్తున్నాను.

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లు

జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను నిడదవోలేనేస్తూ డి, ఎల్. ఓ. లలో జయటనుండి వచ్చినవారు లేరని, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారేనని శ్రీ కృష్ణప్ప అన్నారు. డాక్టరు పట్టాభిగారి పాయానుండి కాంగ్రెసు అధ్యక్షపదవికి నలుగురిని సమకూర్చినఆంధ్రప్రదేశ్‌లో డి. ఆర్. ఒ. పనికి బయటవారిని దిగుమతిచేయవలసిన అవసరంలేదని శ్రీకృష్ణప్ప అభిప్రాయపడ్డారు.

పి. ఆర్. ఓ. శ్రీ కృష్ణ ఈ క్రింది వారిని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లుగా నియమించారు (1) శ్రీకాకుళము: శ్రీ యం. బె రాగినాయుడు, (2) విశాఖపట్నం: శ్రీ కె. విట్టిబాబు, (3) తూర్పు గోదావరి: శ్రీ కె. సూర్యనారాయణ, (4) పశ్చిమ గోదావరి: శ్రీ ఆర్. ఏసుపాదం, (5) కృష్ణా: శ్రీ గారపాటి చినకనకయ్య, (6) గుంటూరు: శ్రీ నర్సిరెడ్డి న్యాయవాది, నరసారావుపేట (7) నెల్లూరు: శ్రీ సి. సుబ్బయ్య (8) చిత్తూరు: శ్రీ వెంకటనరసరాజు, (9) అనంతపురం: శ్రీ ఎ. కానేటి రంగనాయకులు, (10) కడప: శ్రీ ఎ. వి. కేశవరావు (11) కర్నూలు: శ్రీ అక్బర్ ఆలిఖాన్ (12) మహబూబ్‌నగర్: శ్రీఅబాయూసుఫ్ (13) హైదరాబాద్ నగరం శ్రీ జె. చొక్కారావు, (14) హైదరాబాద్‌జిల్లా: శ్రీ యం. యస్. పద్మారావు (15) మెదక్: శ్రీ విజయరంగారావు (16) నిజామాబాద్: శ్రీ కె. వి. శ్రీనివాసరావు (17) అదిలాబాద్: శ్రీ నారాయణరావు పవార్ (18) కరీంనగర్: శ్రీ కె రంగా పాలరావు (19) వరంగల్: శ్రీ ఎ. బలరామిరెడ్డి (20) ఖమ్మం: శ్రీ కె శాంతయ్య (21) నల్గొండ: శ్రీ గోపాలమూర్తి.

అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లను వేసుకునే అధికారము డి. ఆర్. ఓలకు ఇచ్చినట్లు శ్రీ కృష్ణప్ప చెప్పారు. అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించేసమయం జిల్లాకాంగ్రెస్ సంఘాలు ఇచ్చిన జాబితాను దృష్టిలో వుంచుకోవలసిందిగా డి. ఆర్. ఓలను కోరారు.

జనవరి 23 వ తేదీ ఉదయం 10 గంటలకు గాంధీభవన్‌లో జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్లను కలుసుకొనుచున్నట్లు శ్రీ కృష్ణప్ప తెలియజేశారు. ఎ. ఆర్. ఓ జాబితాలను వెంటనే పి.సి. సికి పంపించవలసిందిగా కోరారు.

మద్రాస్, జనవరి 19: కొత్తా ఆంధ్రప్రదేశ్, కొత్తా మద్రాస్‌లలో రేపు సాయంత్రములోగా వర్షపాతము చెదురుగా వుండవచ్చును.

జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల ప్రచారం

సమాచార శాఖమంత్రి సూచన

హైదరాబాద్, జనవరి 18: సమాచార శాఖమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి ఇక్కడ జిల్లాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలప్రచారము అవసరమని అన్నారు. ప్రయాణసౌకర్యాలు, తదితర సౌకర్యాలు జిల్లాల్లోని పత్రికా రచయితలకు కల్పించాలని చెప్పారు.

తమ గౌరవార్థము ఆంధ్రప్రదేశ్ పత్రికా రచయితల సంఘం ఏర్పాటుచేసిన సత్కారసభలో మాట్లాడుతూ పత్రికా రచయితలకు సాధ్యమైన, న్యాయమైన సౌకర్యాలను ప్రభుత్వము కల్పించగలదని శ్రీ బ్రహ్మానందరెడ్డి హామీ ఇచ్చారు. జంట నగరాల్లో పత్రికారచయితలకు ఇస్తున్న ప్రయాణసౌకర్యాలను జిల్లాకేంద్రాల్లోని రచయితలలుకూడా ఇవ్వాలన్నారు. అభివృద్ధికార్యక్రమాలుగూర్చి జిల్లాల్లో ప్రచారము జరుగుతోందిగాని ఇంకా బాగా జరగాలని చెప్పారు. సమాచారశాఖ సమర్థముగా పనిచేయుటకు అవసరమైన మార్పులు చేయవలసిందిగా రచయితలను మంత్రి కోరారు.

ప్రారంభములో సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు స్వాగతము చెప్పారు. ప్రస్తుతము సంఘంలో 170 మందివరకు సభ్యులు వున్నారని, యూనిన్ ప్రారంభించిన ప్రెస్‌క్లబ్‌లో సభ్యులుకాని వారు గూడా చేరవచ్చని చెప్పారు.

అమెరికాలో దారిద్ర్య నిర్మూలన కృషి

జాతి విచక్షణపై పోరాటంలో భాగం

వాషింగ్టన్, జనవరి 18: అమెరికాలో దారిద్ర్య నిర్మూలనకు కృషిచేయ తలపెట్టినట్లు అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ఇటీవల ప్రకటించారు.

నీగ్రోలకు పౌరహక్కులను సాధించేందుకు పోరాడుతున్న నాయకులతో అధ్యక్షుడు శ్రీ జాన్సన్ నేడు సంప్రతించారు. తాము తలపెట్టిన దారిద్ర్య నిర్మూలనోద్యమంపై, వారి అభిప్రాయాలను శ్రీ జాన్సన్ కోరారు.

దారిద్ర్యంపై బేషరతుగా పోరాటాన్ని ప్రకటిస్తున్నానని, ఈ సమస్యపై త్వరలో కాంగ్రెసుకు ప్రత్యేక సందేశము పంపదలచానని శ్రీ జాన్సన్ ఇటీవల ప్రకటించారు.

దారిద్ర్య, నిరక్షరాస్య తలపై పోరాటము జాతివివక్షణపై జరిగే పోరాటంలో భాగంగా శ్రీ జాన్సన్ భావిస్తున్నారని శ్రీ జేమ్స్ ఫార్మర్ చెప్పారు.

(పతి 4 గురు నీగ్రో కార్మికులలో ఒకరు నిరుద్యోగిగా వున్నారనీ, (పతి ఆరు నీగ్రో కుటుంబాలలో ఒక కుటుంబమువారు మురికివాడలలో నివసిస్తున్నారనీ అర్బన్‌లీగ్ అధ్యక్షుడు శ్రీ విట్నీయంగ్ పత్రికావిలేకరులతో చెప్పారు.

ఈ 15 వ తేదీన ఢిల్లీ కన్‌టోన్‌మెంట్‌లో జరిగిన సైనిక దినోత్సవ సందర్భంలో పదాతి బలసేనాని జనరల్ జె. ఎన్. చౌధురి, లెఫ్టినెంట్ కుమారి యు. ఆర్. చౌధురికి విశిష్ట సేవాపతకం (తృతీయశ్రేణి) బహూకరించారు.

కమ్యూనిస్టు చైనాను గుర్తిస్తూ ఈ నెలలోనే ఫ్రాన్స్ ప్రకటన

ఆఫ్రికా రాజ్యాల వైఖరిలో కూడా మార్పు : సమితిలో చైనాకు ప్రవేశం లభించే వీలు

పారిస్, జనవరి 19: అమెరికా ఖండితంగా తన వ్యతిరేకతను వ్యక్తం చేసినప్పటికీ కమ్యూనిస్టు చైనాను గుర్తించ దానికే ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్ నిశ్చయించుకొన్నట్లు అధ్యక్ష కార్యాలయానికి సన్నిహితులైన వారు నిన్న తెలియజేశారు.

జనవరి 31 వ తేదీని డిగాల్ విలేకరులతో గోష్ఠి జరుపనున్నారు. ఈలోగానే ఫ్రాన్సు పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించగలదని యిక్కడ అనుకొంటున్నారు. దీనిపై అధికారపూర్వకమైన వ్యాఖ్యలేమీరాలేదు.

పరిగణనకు నాందికాగల చర్యతీసుకోగలరని అభిజ్ఞ రాజకీయవర్గాలు తెలియజేసినవి.

తైవాన్ ప్రభుత్వంతో తెగతెంపులులేకుండానే కమ్యూనిస్టు చైనా ఫ్రాన్సు ఈమధ్యంతరంగా గుర్తించగలదని "లేమాండే" పత్రిక ప్రకటించింది.

ప్రభుత్వపక్షంతో సహా నేర్పేరు పార్టీలకు చెందిన అరుగురు ఫ్రెంచి డిప్యూటీలు నిన్న నిక్కడనుంచి పెకింగ్‌కు బయలుదేరి వెళ్లారు. వారచ్చట 15 రోజులపాటు వుంటారు. ఫ్రెంచి విదేశాంగమంత్రి "ఆసిన్సులైనే" వారు వెళ్లారు చైనాలో వాణిజ్య, సాంస్కృతిక ఒడంబడికలు చేసుకోవానికి గల అవకాశాలను వారు పరిశీలిస్తారు.

వీరి నాయకుడు శ్రీ ఫ్రాంకోయిస్‌బెనార్ విలేకరులతో ముచ్చటిస్తూ తాము పెకింగ్‌లో వుండగానే చైనాను (ఫ్రాన్సు గుర్తిస్తే ఆశ్చర్య పడనవసరం లేదన్నారు.

ఈ సంవత్సరం ద్వితీయార్థంలో గుర్తింపు జరుగవచ్చునని మొదట అనుకొన్నారు. కాని డిగాల్ ఆ కార్యక్రమాన్ని త్వరితంచేసేశారు.

అమెరికా అధ్యక్షుని ఎన్నికల (ప్రచార సమయంలో ఇటువంటి అంతర్జాతీయ సమస్యను తీసుకొనరాదనుకొని, అవిఅయిపోయేవరకుదాచుకోవడానికి వేచివుండడంకాని డిగాల్‌కు సమ్మతి కరం కాదని అంటున్నారు.

తైవాన్‌ను (ఫాన్సు ఒకచోట గుర్తిస్తూ వుండగానే పెకింగ్‌నుకూడా గుర్తించడానికి చైనా సమ్మతించిందా? అన్న (ప్రశ్నకు ఏ (ప్రభుత్వాధికారి సమాధానమివ్వడంలేదు.

అమెరికా వైఖరి చూపినంతవరకు తటపటాయించిన పెక్కు ఆఫ్రికన్ రాజ్యాలుకూడా ఫ్రాన్సుమార్గం అనుసరించి పెకింగ్‌ను గుర్తించగలవని, ఆ విధంగా ఐక్యరాజ్యసమితిలో చైనా సభ్యత్వానికి అవసరమైన మెజారిటీ అభిచగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అమెరికా నిరంతర నిరాకరణ నిర్ణయమే చైనా పట్ల అమెరికా వైఖరి మారబోదని అమెరికా అటార్నీ జనరల్ శ్రీ రాబర్ట్ కెనెడీ నిన్న టోకియోలో (ప్రకటించారు.

బ్రిటన్ వైఖరి

లండన్‌లోని (ఫెంచి రాయబారి శ్రీ జాక్వి డికీర్సెల్ బుధవారం సాయంకాలం లండన్‌లో ఒకచోట సందర్భంలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ ఆర్. ఏ.బట్లర్‌కు పారిస్, పెకింగ్‌లమధ్య సంబంధాలపై (ఫెంచి (ప్రభుత్వం ఉద్దేశాలను తెలియజెప్పినట్లు అతి విశ్వసనీయమైన బ్రిటిష్‌వర్గాలు నిన్న లండన్‌లో (ధువపరిచినవి. అయితే ఈ సమస్యపై (ఫెంచి (ప్రభుత్వంనుంచి ఎటువంటి అధికారవర్తమానం రాలేదని ఈ వర్గాలే పేర్కొన్నవి: (ఫెంచి విధానంపై బ్రిటిష్ అధికారపూర్వకంగా ఎట్టివ్యాఖ్య ఇంతవరకు చెయ్యలేదు.

పెకింగ్ (ప్రభుత్వాన్ని తాముగుర్తించదలచినట్లు ఫ్రాన్సు బ్రిటన్‌కు తెలియజేసిందని పారిస్‌లో విశ్వసనీయవర్గాలు అభిప్రాయపడుతున్నవి.

శ్రీ రాబర్ట్ కెనెడీ టోకియోలో గోష్ఠి జరిపినప్పుడు పెకింగ్ పరిగణనపై ఫ్రాన్సు అమెరికాకు (ప్రాథమిక నివేదికమాత్రమే పంపిందని అదే తుదిదికాదని అన్నారు.

కొలంబోలో అమెరికా నౌక ప్రవేశానికి శ్రీలంక పరతు

అణ్వస్త్రాలున్నవేమో తెల్పాలని అభ్యర్థన

కొలంబో, జనవరి 19:

అమెరికా నౌకాదళానికి చెందిన "గ్రీన్‌విచ్‌బే" నౌకలో అణ్వస్త్రాలు వున్నవీ లేనిదీ తెలిపేవరకు అది కొలంబోలో ఆగి తిరిగి (ప్రయాణం సాగించడానికి అనుమతిని సింహళం నిరాకరించినట్లు "సండే అబ్జర్వర్" పత్రిక (ప్రకటించింది.

"గ్రీన్‌విచ్‌బే"కొలంబో రేవులలో (ప్రవేశించానికి సదుపాయాలు కలుగ జేయులంటూ శ్రీ లంకను అమెరికా కోరినట్లు "సండే అబ్జర్వర్" తెలియజేసింది.

హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళం కార్యక్రమాల పట్ల శ్రీ లంక అనుమానించగల విధానం పై ధోరణిలో వుండగలదని కూడా ఆ (పత్రిక సూచించింది.

హిందూ మహాసముద్రంలో ఫ్రెంచి నౌకాదళం నిరోధంపట్ల శ్రీ లంక (ప్రభుత్వం యింకా ఎట్టి (ప్రకటన చెయ్యలేదు.

ఈ విషయమై కొలంబో కొన్ని తటస్థ రాజ్యాలలో సంప్రదిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇప్పుడు ఇలాంటి చిన్నపాటి రాకెట్ యుద్ధనౌక "ప్రాంజెర్స్"పట్ల పైగాన్ చేరుకొన్నది. అది హనామాయిలోకేలు అక్కడి అధికార వర్గాలు అన్నవి. ఆనౌక అక్కడ మూడురోజులు వుంటుంది.

యుద్ధమంటేభయంలేనిది అవివేకులకు మాత్రమే

చైనా నాయకుల ఉన్మాదాన్ని గర్హిస్తూ కృశ్చేవ్ వ్యాఖ్య : క్యూబా రక్షణకు హామీ

మాస్కో, జనవరి 19:

సోవియట్ (ప్రధాని శ్రీ కృశ్చేవ్ చైనా నాయకుల యుద్ధోన్మాదాన్ని ఖండించారు. తాను యుద్ధమంటే భయపడుతున్నానని వారు ఆరోపించడాన్ని కూడా శ్రీ కృశ్చేవ్ గర్హించారు.

మాస్కో సమీపనగల కాలినిన్‌లోని ఒకఫ్యాక్టరీని సందర్శించిన సమయంలో శ్రీ కృశ్చేవ్ మాట్లాడుతూ యుద్ధమంటే నిజంగా భయపడని అవివేకిని చూడాలని తానింకాకుతూహల పడుతున్నానన్నారు. అభంశుభం తెలియని పాప, లేదా ఎవడో "అవివేకి" ఏమన్నా, ఏదన్నా భయపడక పోవచ్చునని ఎత్తిపొడిచారు.

క్యూబా (ప్రధాని డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో కూడా శ్రీ కృశ్చేవ్‌తోపాటు ఆఫ్యాక్టరీని సందర్శించారు.

సోవియట్ (ప్రధాని తన విమర్శలలో చైనా పేరుచెప్పి ఖండించకపోయినా చైనా నాయకులనే దృష్టిలో పెట్టుకొని విమర్శలు వేసినట్లు స్పష్టమౌతున్నది.

"కృశ్చేవ్‌దే తప్పు. యుద్ధమంటేనే ఆయనకు భయం" అని విమర్శించే కామ్రేడులు విదేశాలలో వున్నమాట నిజమేనంటూ సమరమంటే జంకని 'అవివేకి'ని చూడాలని అభిలషిస్తున్నానని శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సామ్రాజ్యవాదుల, శత్రువుల ధోరణి గురించి సోవియట్ (ప్రధాని (ప్రస్తావించి "మాకు యుద్ధం అవసరంలేదు. కాని శత్రువులు అంతగా కోరి మాపై బలవంతంగా తెచ్చిపెట్టితే మేము వారలను అణచివేస్తాము. అందుకు అవసరమైన సాధన విధానాలన్నీ మాచేతుల్లో వున్నాయి. దురాక్రమణదారులు ఈ విషయం (గహించడం మంచిది" అని హెచ్చరించారు.

కాస్ట్రోకు హామీ

క్యూబాపై అమెరికా దాడిచేసేపక్షంలో రాకెట్లనునియుక్తంగా వినియోగించి దెబ్బతీయగలమని డాక్టర్ కాస్ట్రోకు శ్రీ కృశ్చేవ్ అభయమిచ్చి వున్నారు.

సోవియట్ (ప్రజల జీవనస్థితిగతులు ఎంతగా అభివృద్ధిచెందితే వారంతగా బూర్జువాలుగా మారిపోతారని చైనానాయకులు విమర్శించడం చిత్రాతిచిత్రమన్నారు.

క్యూబాలో రష్యా రాకెట్లనుంచి దరిమిలా తిరిగి తెప్పించుకొన్నదని కొందరుచేసిన విమర్శలు గురించి శ్రీ కృశ్చేవ్ (ప్రస్తావించి క్యూబాను ముట్టడించరన్న హామీ లభించినదిగనే ఉపసంహరణ జరిగిందని, అయినా సోవియట్ భూ భాగంనుంచికూడా రాకెట్లు గమ్యంచేరగలవని తెలుసుకొనడం మంచిదన్నారు.

ఆర్థిక రంగంలో రష్యా వెనుకబడుతున్నదని అమెరికా రహస్యదూతలు పంపిన వార్తలు గురించి శ్రీ కృశ్చేవ్ (ప్రస్తావించి క్యూబా నిజంకు శత్రువులైనవారి ఈ ఊహలు అసత్యములన్నారు. మున్ముందు పెట్టుబడి దారీ రాజ్యాలనుంచి రష్యా అపారధాన్యాలు కొనుక్కోవలసిన అగత్యం వుండబోదన్నారు.

(పపంచమంతటా కమ్యూనిజం వర్ధిల్లి దానికి శాయశక్తులా పాటుపడగలమన్నారు.

అమెరికా నిరంకుశత్వం నుంచి బైటపడడానికి (ప్రయత్నిస్తున్న పనామా (ప్రజలను సోవియట్ రష్యా బలపరుస్తున్నదని కూడా శ్రీ కృశ్చేవ్ అన్నారు.

సామ్రాజ్యవాదులు, గెంటివేయ బడకముందే ఉపసంహరించుకోవడం మంచిదని సలహా యిచ్చారు.

ఇంకా యిలా అన్నారు:

"నేను రెండు (ప్రపంచ యుద్ధాలు చూశాను. నాకుమారుడు, వైమానికుడు, గత యుద్ధంలో అసువులు బాశాడు.

"మనము నిజమైన లెనినిస్ట్ మార్గం అనుసరిస్తున్నాము. మనం చెప్పదూతపథంనుంచి తప్పించలేరు. మానవజాతిపై యుద్ధ (ప్రభావం మనకు తెలుసు.

"మనం శాంతికోసం యోచించడంలేదు. భయపడి మనం యుద్ధం నివారించడంలేదు. శత్రువులు సవరం అనికార్యం చేస్తేవారిని తడిచి పెట్టగల సర్వసాధనాలూ మనచేతిలోనే వున్నాయి."

అత్యద్భుత శక్తికల రాకెట్‌ను కొత్తగా సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారని ఆయన తెలియజేశారు.

ఈజిప్టు, ఇండొనీషియా, అల్జీరియాలు తమ శత్రువులనుంచి విముక్తి పొందడానికి రష్యా సహాయపడించంటూ ఇట్టి సహాయానికి నోచుకోగల ఇతరదేశాల జాబితా తానిక్కడ యివ్వనవసరం లేదన్నారు.

ఢిల్లీనుండి వచ్చే రైళ్లరాకిలో ఆలస్యం

నాగపూర్ డివిజన్‌లో (ప్రమాదం ఫలితం

మద్రాస్, జనవరి 19: నాగపూర్ డివిజన్‌లో (ప్రమాదము సంభవించినందున రేపు ఇక్కడికి చేరవలసిన ఢిల్లీ-మద్రాస్ ఢీలక్సు, ఢిల్లీ-మద్రాస్ జి. టి. ఎక్స్(ప్రెస్, ఢిల్లీ-మద్రాస్ జనతా ఎక్స్(ప్రెస్, 12 గంటలు ఆలస్యంగా నడుస్తున్నట్లు దక్షిణరైల్వే పి.ఆర్.ఓ. తెలుపుతున్నారు.

మద్రాస్-ఢిల్లీ ఢీలక్సు ఎక్స్(ప్రెస్ 6½ గంటలు ఆలస్యంగా బయలుదేరుతుంది.

లక్నోలో శీతువు

లక్నో, జనవరి 19: లక్నోలో విపరీతమైన చలిగా ఉన్నందున ఆ చలికి నేటి ఉదయం ఇద్దరు వ్యక్తులు మరణించారు. వారిలో ఒకరు పబ్లిక్‌వర్క్స్ శాఖ ఉద్యోగి.

నిన్నరాత్రి లక్నోలోని కనిష్ట శీతోష్ణస్థితి 1.5 సెంటిగ్రేడు డిగ్రీలు ఉన్నది. ఈ శ

* వర్గ ప్రకటనలు *

ట్రైయినింగు

టెలిఫోన్ ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, అసిస్టెంట్ స్టేషన్‌మాస్టర్లుగను, వైర్‌లెస్ ఆపరేటర్లుగను ట్రేయినింగ్ పొందు నిమిత్తము P.U.C., H.S.C. XII Class, S.S.L.C., Matric pass/failed విద్యార్థిని, విద్యార్థులు కావలెను. దరఖాస్తు ఫారమునకు, పూర్తి వివరములకు: రు 1–00 ఎం.ఓ.నాపంపవలెను,

T. Apparao, U.T.T. College, Nandyal, Kurnool (Dt.)

రీజనల్ రిసర్చిలేబరేటరీ,

హైదరాబాదు-దక్కన్-9
(కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ & ఇండస్ట్రియల్ రిసర్చి)
ప్రకటన నెం. 1/64

ఈ క్రింద తెలిపిన ఖాళీలకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) హార్టికల్చరల్ ఓవర్సీర్ (ఒకటి) గ్రేడ్: రు. 180–10–290–ఇబి–15–380. ముఖ్యమైన అర్హతలు: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానము. హార్టికల్చరు మరియు సివికల్చరులో కనీసము 7 నుండి 10 సంవత్సరములు అనుభవముండవలెను. ఆర్నమెంటల్ గార్డెన్, లాన్స్, (టిప్లాంట్స్), అటాచ్‌డ్ వర్కరీ మొదలగువాటిని అర్థవేజ, ప్లాను చేయుకలిగి సరియైన స్థితిలో వుంచగలిగియుండవలెను. సివికల్చరు లేక హార్టికల్చరు నందు డిగ్రీకాని డిప్లమాగాని యుండతగినది.

(2) టెలిఫోను ఆపరేటరు (ఒకటి) గ్రేడు: రు. 110–3–131–4–155–ఇబి–4–175–5–180. ముఖ్యమైన అర్హతలు: మెట్రిక్యులేషను లేక దానికి సమానము. సివిలిస్ టెలిఫోను ఎక్స్‌ఛేంజి ఆపరేటింగు నందు ట్రెయినింగు పొందియుండవలెను. మరియు ఇంగ్లీషు భాషలోనుగా మాట్లాడ కలిగివుండవలెను. అభ్యర్థులు 2 లేక 3 సంవత్సరములు, టెలిఫోను ఆపరేటరుగా అనుభవము వున్నయెడల మంచి అవకాశముండును. ప్రభుత్వ వసతి లభియందు పనిచేయుట తెలిసి యుండుటయు, మరియు పరిసర ప్రాంత భాషలు తెలిసి వుండుటయు అదనపు అర్హతగా పరిగణింపబడును.

(3) గార్డెన్ చౌదరి (ఒకటి) గ్రేడ్: రు. 110–3–131. ముఖ్యమైన అర్హతలు: ఇంగ్లీషు చదువను, వ్రాయను తెలిసియుండవలెను. హార్టికల్చరు మరియు సివికల్చరు నందు 5 నుండి 7 సంవత్సరములు అనుభవం కలిగి నూపర్‌వైజుచేయు సమర్థతకలిగి యుండవలెను. మెట్రిక్యులేషను మరియు/లేక హార్టికల్చరు నందు గాని. సివికల్చరునందుగాని డిప్లమా పొందియుండతగినది.

ఈ ఉద్యోగములకు ఉద్యోగనిర్మాణతరువాత పన్నను యివ్వబడును. హైదరాబాదులోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల ఆంక్షువలె అన్ని అలవెన్సులు యివ్వబడును.

దరఖాస్తులను సాదా కాగితముమీద పంపుచూ, అందు తమపేరు, వయస్సు, పుట్టినతేదీ, విద్యార్హతలు, మరియు పూర్వము & ఇప్పటి అనుభవము వగైరా పూర్తి వివరములను తెల్పవలెను.

దరఖాస్తులను అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, రీజనల్ రిసర్చి లేబరేటరీ, ఉప్పల్ రోడ్, హైదరాబాదు-దక్కన్-9వారికి 10-2-64 తేదీనగాని లేక అంతకు ముందుగా గాని చేరునట్లు పంపవలెను.

ఈ మధ్యలో ఎట్టి ఉత్తరప్రత్యుత్తరాలు అంగీకరించబడవు. దరఖాస్తు పై భాగమున ప్రకటన నెంబరును విశదముగ తప్పక తెల్పవలయును.

కావలెను

P.U.C., S.S.L.C., H.S.C., లేక S.S.C. పాస్ లేక ఫెయిల్‌లయిన అభ్యర్థుల నుండి ఈ క్రింది కోర్సులలో శిక్షణ పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. (1) A.M.I.E. (స్టూడెంట్‌షిప్) బి. ఇ. డిగ్రీకి సమానము (2) A.M.C.E.T. (ఆటో) డిప్లమా (3) ఓవర్‌సీర్ అండ్ డ్రాఫ్ట్స్‌మన్. ప్రాస్పెక్టస్‌కు, దరఖాస్తు ఫారమునకు రు. 1/- పంపగోరబడినది. Correspondent, S. C. Engineering College, Bellary. (Registered by Govt.)

ఆంధ్రప్రదేశ్ పారెస్టు డిపార్టుమెంటు వేలము నోటీసు

యావన్మందికి యిందుమూలముగా తెలియజేయడం యేమనగా:–

చిత్తూరు జిల్లా పడమటి ఆటవీశాఖకు సంబంధపడిన కట్టెల కూపులు (ఫ్యూయలు, ఫేగట్టువుడ్ కూపులు) రేంజ్కు, 1964–65 వ సంవత్సరమునకు, శ్రీ చిత్తూరు జిల్లా పడమటి ఆటవీశాఖాధికారి వలనగాని వారివలన నియమితులైన వారివలనగాని, చిత్తూరు పడమటి ఆటవీశాఖాధికారి కార్యాలయమున, 1964 వ సంవత్సరము ఫిబ్రవరినెల 1వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు బహిరంగముగా వేలం వేయబడును. వివరములను తెలిసికొనగోరువారు శ్రీ చిత్తూరు పడమటి ఆటవీశాఖాధికారిని నేరులో, లేక పుత్తూరుమధ్యారాగాని వ్రాసి తెలిసికొనవచ్చును.

(సం) డి. యస్. గంగాభేడ్కర్,
చిత్తూరుజిల్లా పడమటి ఆటవీ శాఖాధికారి,
చిత్తూరు.

IV వ అసిస్టెంట్ జడ్జి, సిటీసివిల్‌కోర్టు, మద్రాసు O. S. No. 1855/1963

వాది:– ... కే. రామన్న

ప్రతివాదులు:–1. జి. వెంకటనరసయ్య, 2. జి.లక్ష్మీనరసయ్య 3. జి.ఎ. నరసింహులు. ఈ దావాలో ఒకటి, రెండు ప్రతివాదులున్నూ, (గొల్లపల్లి జానకిరామయ్య కుమారులు) అనంతపురం సెకండ్ రోడ్ ఎక్సటెన్షన్‌లో లలితాప్రసాద్ అయిల్ మిల్లు వ్యాపారం చేయు వారైన జి. వెంకటనరసయ్య, మరియు జి.లక్ష్మీనరసయ్యలకు యిందువెంట నోటీసు ఇవ్వడమేమనగా ఈ దావాలోని ఒకటి రెండు ప్రతివాదులైన మీరున్ను, ఒకటవ ప్రతివాది కుమారుడు జి. ఎ. నరసింహులున్ను 31–1–1962 తేదిన కే. విజ్జెమ్మ పేర వ్రాసియిచ్చి, తరువాత వాది పేరునకు మేడాపరుచేయబడిన ప్రామిసరీ నోటు బాకీ మొత్తం రు.15430–99లున్ను భర్తులున్ను రాబట్టుకొన, వాది మీమీద దాఖలుచేసిన సైదావా మీహాజరునిమిత్తం 31–1–64 తేదీకి వాయిదాయేయబడినదనియు, సదరు 31–1–64 నాడు మీరు సైకోర్టుకు హాజరుకానంతట, సైదావా ఎక్సుపార్టీగా తీర్మానించబడును.

ఎస్. కే. దామోదరం & పి. శేషయ్య,
వాదితరపు అడ్వకేట్లు, మద్రాసు.

వర్గ ప్రకటనలు

లైను ఒకటికి ఛార్జీ ... రు. 1-25
కనీసపు ఛార్జీ ... రు. 5-00

వివరములకు:
అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్ర పత్రిక, మద్రాసు–1.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

తేది 1–4–1964 నుండి 31–3–1966 వరకు 24 (యిరువదినాలుగు) నెలల కాలము గూడూరు, బిట్రగుంట, తెనాలి, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, భీమవరము, మచిలీపట్నము, తాడేపల్లి, మాచర్ల, దోనకొండ షెడ్డులయందు ఫ్యూయల్ హాండిలింగ్ పనులకై సీలు చేసిన టెండర్లు కోరడమైనది.

2. ఈ టెండర్లను సీలుచేసిన కవర్లలోను, నిర్ణీత ఫారములలోను పంపవలెను. ఈ ఫారములు కావలసినవారు డివిజనల్ మేమాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ, వారికి సదరు టెండరు ఫారముయొక్క ఖరీదు క్రింద అయిదు రూపాయలు మాత్రము (యీ సొమ్ము ఏవరి స్థితిలోను జమరాదు) చెల్లించి పొందిన రశీదును డివిజనల్ మూపరింటెండెంటు (మెకానికల్), విజయవాడ, వారికి దాఖలుపర్చి పొందవలెను.

3. పైన తెలిసిన ఒక్కొక్క షెడ్డునకు యెన్నెన్ను సొమ్ము యీ క్రింది విధముగా చెల్లింపవలెను:

గూడూరు	... రు. 3,000/–	కాకినాడ	... రు. 1,600/–
బిట్రగుంట	... రు. 5,000/–	భీమవరం	... రు. 1,400/–
తెనాలి	... రు. 1,300/–	మచిలీపట్నం	... రు. 1,600/–
విజయవాడ	... రు. 5,000/–	తాడేపల్లి	... రు. 3,000/–
రాజమండ్రి	... రు. 5,000/–	మాచర్ల	... రు. 1,700/–
		దోనకొండ	... రు. 3,000/–

ఈ సొమ్మును 10–2–1964 తేదీ మ॥ 3 గంటలలోగా డివిజనల్ పే మాస్టర్, దక్షిణ రైల్వే, విజయవాడ, వారికి చెల్లించవలెను.

4. టెండర్లను 12–2–1964 తేదీ మ॥ 3 గంటలలోగా డివిజనల్ మూపరింటెండెంటు (మెకానికల్), విజయవాడ, వారికి దాఖలు చేసికొనవలెను.

5. టెండరు ఫారములొరకై పంపు మనియార్డర్లు 7–2–1964 తేదీ తర్వాత డివిజనల్ పేమాస్టర్ ఆఫీసునందు అందుకొనబడవు. అయినా కూడా, టెండర్లు స్వయముగా కొనదలచినవారు 10–2–1964 తేది మ॥ 12 గంటలవరకు డివిజనల్ పే మాస్టరునకు టెండరు ఖరీదు చెల్లించవచ్చును.

6. టెండర్వెంట, ప్రస్తుతపు ఇన్‌కంటాక్సు చెల్లించిన సర్టిఫికేటు జతపర్చి పంపవలెను. లేకున్న టెండర్లు పరిశీలింపబడవు.

7. టెండర్లు షెడ్యూలునందు అన్ని పనులకు కొటేషనులు తెలుపవలెను. టెండరరు యే అయిటమునైనా ఖాళీగా వదలిపెట్టినచో, సదరు టెండరు చెల్లదు.

8. టెండరర్లు తమ టెండరు వెంట యీ క్రిందివానిని దాఖలుపర్చవలెను:–

(ఎ) కూలీలమీద తగినంత అదుపు కలిగివుంటూ, యీ పనులను తృప్తికరముగా చేయగలిగియుండుటకు నిదర్శనము.

(బి) ఈ రైల్వేమీది యే డిపాయందుగాని ఫ్యూయల్ పనులందు గల లోగడ అనుభవము మరియు ఆ పని తృప్తికరముగా చేయునట్టి నిదర్శనము.

9. డివిజనల్ మూపరింటెండెంటు (మెకానికల్) విజయవాడ వారి ఆఫీసునందు, 12–2–1964 తేదీన మ॥ 3–30 గంటలకు అప్పట్లో సదరు ఆఫీసులో హాజరైవున్న టెండర్లు లేక వారి అధికారము పొందిన ప్రతినిధుల యెదుట టెండర్లు తెరువబడును.

10. ఏ టెండరునుగాని, లేక అన్ని టెండర్లనుగాని యే కారణము తెలుపకనే నిరాకరించే అధికారమును డివిజనల్ మూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, విజయవాడవారు రిజర్వుచేసికొనియున్నారు.

విజయవాడ
10–1–1964.

డివిజనల్ మూపరింటెండెంటు
(మెకానికల్)



ఉత్తరప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ (పంత్‌నగర్) కళాశాల భవనం. ఈ విశ్వవిద్యాలయానికి ఇల్లినాయిస్ (అమెరికా) విశ్వవిద్యాలయం సహాయం చేస్తున్నది.

ఆరోగ్య సాధనం

బైసికిల్

నగరం మధ్య నుంచి నిండు నీలిరంగు మోటారుకారు వేగంగా శివారు పల్లెలవైపు పోతూ ఉంది. సమీపంలోనేఉన్న పార్కు దగ్గరకు రాగానే ఆ కారు పక్క లోడ్డుకు మళ్లి, మరికొంత దూరం ముందుకు పోయి ఆగిపోయింది. దానిలోనుంచి డ్రయివరు దిగి, ఆదుర్దాగా అటూ ఇటూ చూస్తాడు. నెమ్మదిగా కారు వెనక భాగానికి వెళ్లి, డక్కీ తలుపు ఎత్తి, దానిలో ఉన్న సైకిల్ విడి. భాగాలను బయటకు తీసి, బడ దానిలో ఒకటి చేర్చి, సవారికి సైకిల్ సిద్ధం చేస్తాడు. మరొక దఫా అటూ ఇటూ చూచి, గభాలున ఆ సైకిల్‌మీద ఎక్కి, పార్కులో ఉన్న చిన్న త్రోవ వెంట త్వరితంగా వెళ్లిపోతాడు. హాడావిడిగా సైకిల్ తొక్కుకుంటూ వెళ్లే ఈ వ్యక్తి నేరస్తుడని పాటకుడు బహుశా భావించవచ్చు. ఇతను నేరం చేసిన చోటుకు తిరిగి వస్తున్నాడనో, లేక దాచి పెట్టుకున్న సొమ్ము లేదా మరొకటి ఏదైనా కనుగొనడానికి వెడుతున్నాడనో అనుకోవచ్చు. కాని ఇదేదీ నిజం కాదు. ఆ వ్యక్తి ఒక పౌరుడు. వ్యాపార సంబంధాలు కల ప్రయాకుడు. అతను ఆశిస్తున్నది కేవలం ఆరోగ్యం.

ఈ విధంగా ఆరోగ్యం పొందడానికి ప్రయత్నిస్తున్నది ఈ ఒక్క పౌరుడు మాత్రమే కాదు. ఆధునిక జీవిత పద్ధతుల వల్ల ఆరోగ్యాన్ని కోల్పోయిన పెక్కు మందికి సైకిల్ తొక్కడమనేది ఒక మందుగా

శ్రీ
ఆల్‌ప్రెడ్ సుటోరియస్

పశ్చిమ జర్మనీ డాక్టర్లు అనేక మంది సిఫారసు చేస్తున్నారు. వృత్తి సంబంధమైన నాగరిక జీవితంలో ఏకపక్షంగా ఉండే మానసిక, శారీరక పద్ధతులవల్ల కలిగే నష్టాలను తొలగించడానికి సైకిల్ తొక్కడం మంచిదని వీరు భావిస్తున్నారు.

ఉదాహరణకు ఈ పౌరుడు సంగతి చూద్దాము. ఇతను రోజుకు సగటున 400 కిలో మీటర్ల దూరం రద్దీ హెచ్చుగా ఉండే పట్టణ ప్రాంతంలో కారు తోలుతాడు. మధ్యమధ్యన తన కాతాదారులతో బహు క్లిష్టమైన వ్యాపార విషయాలు మాట్లాడి వస్తాడు. ఏదో ఒక విషయం మీద నిరంతరం ఆందోళన చెందుతూ ఉంటాడు. చివరకు అతిగా సిగరెట్లు తాగుతాడు. ఈ మధ్యను కారు ఆగిపోయినందున, ఇంజను తిరిగి 'స్టార్టు' కావడానికి తన కారును తానే తోసుకోవలసి వచ్చింది. అలా చేసినప్పుడు ఆయనకు గుండె దడవచ్చింది. తల తిరిగినట్లు అనిపించింది. ఆ వెంటనే ఆయన డాక్టరు దగ్గరకు వెళ్లి ఈ సంగతి చెప్పుకున్నాడు. దీనికి డాక్టరు చెప్పిన సలహా "నీ గుండె ఇలాంటి పనులకు అలవాటు పడలేదు. చిన్నదైన గుండె అలవాటు లేని పనులు చేయలేదు. క్రమక్రమంగా అలవాటు చేస్తే ఇలాంటి పనులకు కూడా అలవాటు పడిపోతుంది. కనుక మీరు సైకిల్ అయినా తొక్కండి. తోటపని అయినా చేయండి." అని డాక్టరు చెప్పిన ఈ సలహా ప్రకారం ఆయన సైకిల్ తొక్కడం ప్రారంభించాడు. అప్పటి నుంచి గుండెజబ్బుగా ఉన్నదనేది వదిలింది. సాయంత్రానికి నీరస పడిపోయే స్థితిపోయి, దప్పిపోయినా ఉషారుగా ఉండే స్థితి వచ్చింది. తల నొప్పులు వగైరాలు హటాత్తుగా మాయమైనాయి.

సైకిల్ తొక్కడంవల్ల ఆరోగ్యానికి సంబంధించిన లాభాలు మరికొన్ని ఉన్నాయి. కాళ్ల కండరాలు శరీరం బరువు సంతటిని మోయడానికి బాయింట్ల దగ్గర బిగబట్టి ఉంచవలసిన అవసరం తప్పి, సైకిల్ సీటు మీద కూర్చుని కేవలం కాళ్లు ఆడించడం వల్ల, కొన్ని రకాల కండరాలు విశ్రాంతి తీసుకొనడానికి వీలు కలుగుతుంది: శరీరంలో పెరిగిన కొవ్వు కూడా సైకిల్ తొక్కడం వల్ల కరిగి పోతుంది. తొమ్మిది కిలోమీటర్లు సైకిల్ తొక్కివచ్చిన వ్యక్తిని శాస్త్రజ్ఞులు పరిశీలించగా అతని బరువు 230 గ్రాములు తగ్గినట్టు, 22 కిలోమీటర్లు సైకిల్ తొక్కిన మనిషి తూకం చూడగా 722 గ్రాముల కొవ్వు కరిగినట్లు కనుగొన్నారు.

ఇంతగా ఆరోగ్య లక్షణాలు కలిగిన ఈ "ఉక్కు గుర్రం" స్వల్ప దూరాలకు రాకపోకలు సాగించడంలో మంచి సహాయకారి. అయితే ఇది సేదవారి ప్రయాణ సాధనమన్న చులకన భావం పశ్చిమ జర్మనీలో ఉంది: పెద్ద హోదా కలవారిలో కొంతమంది తాము సైకిల్ తొక్కుతూ ఉండగా ఇతరులు చూస్తే తమ ప్రతిష్టకు భంగమని భావించి, డాక్టర్ల సలహా ప్రకారం స్నేహాల గదులలో సైకిళ్లు బిగించి, ఎవ్వరూ చూడకుండా ఆ పని చేసేవారు. కాని ఇప్పుడు అలాంటి భావం పోయింది. ఈ మధ్యను ఉత్తర జర్మనీ వచ్చికబుళ్ళ ప్రాంతాలలో సైకిల్ ప్రభావం పెరిగింది. రద్దీ హెచ్చుగా ఉండే రోడ్లకు, దూరంగా ప్రకృతి సిద్ధమైన పరిసరాలలో పెక్కు సైకిల్ రోడ్లు వేశారు. కొన్ని చోట్ల పట్టణాలలోపలికి మోటారు కార్లు రావడాన్ని నిషేధించి, సైకిళ్ల మీద రావాలని శాసించారు.

ఈలోగా పశ్చిమ జర్మనీలో ఒక హాట సర్వత్రా వినవస్తున్నది. ఏమనంటే— ఉక్కు గుర్రం మీద స్వారీ చేస్తున్న చికాకు ముఖం మనిషికి పెద్దవారు కూడా ఆ చుట్టు ప్రక్కల ఎక్కడో ఉంటుంది.

(యు. పి. ఎస్.)

క్రీడారంగం:

కృష్ణన్‌కు ఆంధ్ర టైటిల్: లికచెవ్‌పై విజయం

విజయవాడ విద్యార్థికి జూనియర్ టైటిల్

గుంటూరు, జనవరి 19:– సోవియెట్ ఆటగాడు శ్రీ లికచెవ్‌ను భారత మేటి ఆటగాడు శ్రీ ఆర్. కృష్ణన్ నేటి ఉదయమిక్కడ సరాసరి సెట్లలో 6–1, 6–3, 6–1 గేములతో ఓడించి ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ చేజట్టారు.

కృష్ణన్ శక్తివంతమైన బ్యాక్‌హ్యాండ్ డ్రైవ్‌లు యుక్తియుతమైన (డ్రాప్ షాట్స్) ప్రేక్షకుల ప్రత్యేక ప్రశంసల నందుకొన్నవి.

నేడే జరిగిన జూనియర్స్ సింగిల్స్ ఫైనలులో విజయవాడ లయోలాకాలేజి ఆటగాడు శ్రీ సి. వి. కె. భూపతి గుంటూరు వైద్యకళాశాల విద్యార్థి శ్రీ సి. ప్రభాకర్‌పై 6–6, 6–3 గేములపై గెలుపొందారు.

డబుల్స్ ఫైనల్లో కృష్ణన్, స్పియర్

ఆంధ్రప్రదేశ్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న కృష్ణన్, స్పియర్‌లు, వినయ్ ధావన్, భవ్వారీలాల్‌లను 6–2, 8–6, 6–3 గేములతో ఓడించి ఫైనల్సు చేరుకొన్నారు.

సింగిల్స్ సెమిఫైనలులో శ్రీ లికచెవ్ (రష్యా) శ్రీ స్పియర్‌పై (యుగోస్లావియా) 7–5, 6–3 గేములలో గెలుపొంది ఫైనలులో కృష్ణన్‌తో పోటీకేసేర్హత సంపాదించుకున్నారు.

లికచెవ్, సిద్ధాఖన్‌లో ఈవరకే డబుల్స్ ఫైనలు చేరుకొన్నారు.

పశ్చిమ మండలంచే 2 వ ఇన్నింగ్స్ మొదలు

అహమ్మదాబాద్, జనవరి 19: ఎం. సి. సి., పశ్చిమమండలం జట్లకు జరుగుతున్న క్రికెట్ పోటీలో నేడు ఆట (మూడవరోజున) ఒకగంట ఆట జరిగినమీదట ఎం. సి. సి. తన మొదటి ఇన్నింగ్స్‌ను ముగించినట్లు ప్రకటించింది. అప్పటికి ఎం. సి. సి. ఐదువికెట్లు నష్టానికి 400 పరుగులు గావించింది.

నిన్న సాయంకాలం ఆట ఆపుచేసేనరికి ఎస్. సి. సి. మూడు వికెట్లనష్టానికి 310 పరుగులు చేసింది. ఎడ్రిచ్ 150, బోల్డ్ 113 పరుగులు గావించి ఔట్ అయినారు.

నేటితో ఈ పోటీ ఆఖరు.

పశ్చిమమండలం మొదటి ఇన్నింగ్స్‌ను 208 పరుగులకు ముగించినవిషయం పాఠకులకు విదితమే.

నేటి మధ్యాహ్నానికి పశ్చిమమండలం రెండవ ఇన్నింగ్స్‌లో ఒక్క వికెట్టు పోగొట్టుకొనుండా 40 పరుగులు చేసింది.

పావెల్‌చే ఆసియా రికార్డు స్థాపన

200 మీటర్ల పరుగు

బెంగుళూరు, జనవరి 18: ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్‌కు చెందిన శ్రీ కె. వైత్తే పావెల్ నేడిక్కడ రాష్ట్ర ఎథ్లెటిక్ పోటీలలో 200 మీటర్ల దూరాన్ని 21.4 సెకండులలో పరుగిడి మొత్తం ఆసియాకు కొత్త ప్రమాణం స్థాపించారు.

ఇంతవరకు ఆసియా ప్రమాణం 21.6 సెకండులు.

మద్రాసు-ఆంధ్ర ఫుట్‌బాల్ మ్యాచ్ "డ్రా"

కానమూర్, జనవరి 18: నేడిక్కడ పంచప్రాంత ఫుట్‌బాల్ టోర్నమెంటులో ఆంధ్రలంతటి మేటి టీముతో మద్రాసు సమఉజ్జీ కాగలిగింది. ఈ రెండు జట్లకు జరిగిన మ్యాచిలో ఎటూ గోలుకాలేదు.

కలకత్తా అల్లర్లు

నష్టపడ్డవారికి ప్రధాని నిధినుంచి లక్షవిరాళం

న్యూఢిల్లీ, జనవరి 18: కలకత్తా అల్లర్లలో నష్టపడ్డవారి సహాయార్థం ప్రధానమంత్రి జాతీయ సహాయనిధినుంచి లక్షరూపాయల మొత్తం పశ్చిమబెంగాల్ గవర్నర్‌కు పంపబడ్డది.

కలకత్తాలో ప్రశాంతత

కలకత్తా, జనవరి 18: కలకత్తాలోను, జిల్లాల్లోను నాలుగురోజులనుంచి పరిస్థితి ప్రశాంతంగానే వుంటూ ఉన్నది.

అన్నిచోట్ల అంతా శాంతంగానే వున్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ చెప్పిన దానినిబట్టి తెలుస్తున్నది.

కర్ఫ్యూ నిబంధనలు యింకో రెండు గంటలు సడలించినట్లు కలకత్తా పోలీస్ కమిషనర్ ప్రకటించారు.

తల్‌తోలా పోలీస్‌స్టేషన్ ప్రాంతం మినహా మిగతా అన్ని ప్రాంతాల్లోను కర్ఫ్యూ యివ్వబడు సాయంత్రం 7 గంటలనుంచి ఉదయం 5 గంటలవరకు అమల్లో ఉంటుంది.

ప్రాంతీయ భాషలకు రోమన్ లిపి

హుమయూన్ కబీర్ సూచన

పాటియాలా, జనవరి 18: పాఠశాలలో ప్రాంతీయ భాషల బోధనకు 'రోమన్' లిపిని అనుసరించడం మంచిదని, భాషాసమన్వయానికి ఇదొక మార్గమని కేంద్రప్రభుత్వంలో పెట్రోలియం కెమికల్స్ శాఖా మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ సూచించారు.

పంజాబ్ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ ప్రాథమిక దశ గడచిన తరువాత ఇంగ్లీషు నేర్చుకొనేటప్పుడు విద్యార్థులందరికీ రోమన్ లిపి సరియగు మార్గమవుతుందని, అదిగాక వారు మాతృభాషగాని ఇతరప్రాంతీయభాషలను నేర్చుకోవడంగానితేలిక అవుతుందని శ్రీ కబీర్ అన్నారు.

"రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వం ఆమోదించిన పథకం ప్రకారం ప్రాథమిక దశ దాటిన తరువాత విద్యార్థులు, మూడు భాషలను మూడురకాల లిపులలో నేర్చుకోవలసింది ఇలా కాకుండా ఒకేరకపు లిపియొయించుకుని పద్ధతి ఏర్పాటుచేసుకోవాలి. మాతృభాషకు ఒక లిపి తతిమ్మా రెండుభాషలకు ఒక లిపి ఉండటం మంచిది" అని ఆయన సూచించారు.

మదరాసు వార్తలు

గుడిసెల పునర్నిర్మాణానికి రు 1.14 లక్షలు

మద్రాసు, జనవరి 18: ఇటీవల వరదలు, తుపానుకు దెబ్బతిన్న గుడిసెల పునర్నిర్మాణానికుగాను ప్రభుత్వము అదనముగా రు. 1,14,000 లు మంజూరుచేశారు. ఇది వరలో రు 43 వేలు వంచిపెట్టారు.

గవర్నరుకు కొత్తకారు

మద్రాస్, జనవరి 18: గవర్నరు ఉపయోగము నిమిత్తము రు 25 వేలు ఖర్చుపెట్టి ఎయిర్‌కండిషన్ కారు కొనాలని మద్రాస్ ప్రభుత్వమువారు ఉద్దేశించారు. చీఫ్ సెక్రటేరియట్‌కు రు 1005 లక్షలతో మరోమూడు కార్లను కొనాలని కూడా నిశ్చయించారు.

బియ్యం సేకరణ: దిగుమతి చేసిన నిల్వల మినహాయింపు

మద్రాస్, జనవరి 18: మిల్లర్లు, పర్మిట్ల విద్వదమలను పురస్కరించుకొని బయట నుండి తెప్పించే బియ్యం, ధాన్యాన్ని సేకరణ నుండి మినహాయించాలని మద్రాసుప్రభుత్వము నిశ్చయించింది. గత ఆయిదేళ్ళనుండి ఆహార ధాన్య పర్మిట్లు పొందినవున్న కమిషన్ ఏజెంట్లనుకూడా సేకరణనుండి మినహాయించారు.

టాంకుల నిర్మాణం

మద్రాస్, జనవరి 18: ఫ్రెంచి సహకారంతో ఎ. యం. ఎక్సిలెంట్ టాంకుల నిర్మాణముగూర్చి ఆయుధఉత్పత్తి మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. లయిదేళ్ల క్రితము భారతీయసైన్యము కొన్ని ఫ్రెంచి టాంకులను తెప్పించారు. ఇవి మన అవసరాలకు తగినట్లుగా వున్నట్లు కనిపించాయి. ప్రస్తుతము ఒక ఫ్రెంచిబృందము అవడిలోని టాంకుల కర్మాగారమును సందర్శించారు.

అమెరికా వ్యవసాయం-2

పశుగణాభివృద్ధికి శాస్త్రీయపద్ధతులు

అమెరికాలో వ్యవసాయ పరిశోధన కృషి ఒక క్రమ పద్ధతిలో జరపటం ప్రారంభమైనది మొదలు పశు సంవర్ధన రంగంలో ఎంతో అభివృద్ధి జరిగింది.

1862 లో అమెరికా వ్యవసాయశాఖ, లాండ్ గ్రాంట్ కళాశాలలూ, ఏర్పాటు జరిగే నాటికి, పశువులకు మేత పెట్టటంలో, సంతానోత్పత్తి విషయంలో పశు సంవర్ధన కృషిలో శాస్త్రీయ పద్ధతులు అంటే ఏమిటో ఎవరికీ తెలియదు.

ఈనాడు అమెరికాలో పశు సంవర్ధన కృషి అత్యంత ఆధునిక పద్ధతుల్లో జరుగుతున్నది.

డాక్టర్ రాల్ఫ్ ఇ. హాగ్సన్
[అమెరికా పశుసంవర్ధనశాఖ డైరెక్టర్.]

నేలను, సంటలను సరైన పద్ధతిలో వినియోగించుకొని, తద్వారా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకొనటానికి ఇది ఎంతో దోహదం చేసింది. ప్రజలకు బలవర్ధక ఆహారం లభించటానికి ఇది తోడ్పడింది.

పరిశోధనలవల్ల, పశు సంతానోత్పత్తి విషయంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించటంవల్లనూ ఈ సత్ఫలితాలు కల్గినవి. పరిశోధనలవల్ల మేలు రకం జాతి జంతువులు, పశువులు లభించినవి. వాటికి మంచి మేత, బలవర్ధకమైనది లభించింది. పశు సంవర్ధన పద్ధతుల నిర్వహణలో అభివృద్ధి వచ్చింది.

అమెరికాలో పశు సంవర్ధనకు ఆధునిక కృషి ఈ శతాబ్దారంభంలో మొదలైంది. అక్కడక్కడ జరిగిన పరిశోధన పరిశీలన లనుబట్టి అప్పట్లో అమెరికన్ పశు జాతుల కంటే ఐరోపాలోనివి చాల మంచివని తేలింది. అప్పుడు పశు సంతానోత్పత్తికే, అవి ఎట్లా పని చేసేది పరిశీలించే కార్యక్రమాలూ ప్రారంభించబడినవి. ఐరోపానుంచి మేలు జాతి జంతువులను ఇందుకోసం తెప్పించటం జరిగింది. దేశంలో ఏ ప్రాంత వాతావరణానికి సరిపడే జంతువులను ఆ ప్రాంతాలకు తెప్పించారు. వాటినుంచి మేలురకం మిశ్రమ జాతుల సృష్టి ప్రారంభించబడింది. ఇవి సుశక్తమైన పద్ధతులు. పశు సంవర్ధన కృషికి ఏ దేశమైనా వీటిని తేలికగా అనుసరించవచ్చును.

సహకార ప్రాతిపదికపై దేశవ్యాప్తంగా నిర్వహించబడిన, ఉత్పత్తి, ఉపయోగ పరీక్షలు అమెరికాలో పశు సంపదభివృద్ధికి ప్రాతిపదిక అయింది. మేలుజాతి జంతువులను ఎన్నికచేసి, వాటిని తగిన ప్రాంతాలకు పంపటంలో ఈ ఫలితాలు తోడ్పడినవి. నాణ్యమైన పశువుల, గొర్రెల, పందుల మందలను పెంచటానికి ఇది తోడ్పడింది. బాగా పాలు ఇచ్చే పశువులను పెంచటానికి పాడి పరిశ్రమవారు ఈ పద్ధతులను ఫలప్రదంగా ఉపయోగించుకో గలిగారు.

పశు కృత్రిమ సంపర్క పద్ధతి ద్వారా జంతువులో మరింత నాణ్యమైన వాటి అభివృద్ధి సాధ్యమయింది. అమెరికాలో ఉన్న 250 లక్షల ఆవులలోనూ, 35 శాతం (అంటే మూడో వంతుకు పైగా) కృత్రిమ సంపర్క పద్ధతిలో పుట్టినవే. ఏటేటా వీటి సంఖ్య పెరుగుతున్నది. ఈ పద్ధతిలో పశు సంతానోత్పత్తి ఎక్కువగా జరగకపోతే మరింత మంచి జాతుల అభివృద్ధి పెంపకం, వాటి ఉపయోగాన్ని మరింత బాగా కనుగొనే పద్ధతులను కనుగొనే పరిశోధనలు తీవ్రం చేస్తున్నారు.

ఇది ఇట్లా ఉండగా, బలవర్ధకాహారం గురించిన కొత్త పరిశోధనల వివరాలను పశువులకు మేత పెట్టే పద్ధతుల్లో కూడా మార్పులు వచ్చినవి. ఈనాడు, తళతళలాడుతూ జాలి ప్రాముఖ్యం ఇస్తున్నారు. పశువులకు మిశ్రమ ఆహారం పెట్టే పద్ధతి ఎక్కువగా వాడుకలో ఉన్నది.

పశువులు సరిగా పెరిగి ఉపయోగానికి రావటానికిగాను వాటికి పెట్టే మేతలో క్రిమిపిష్ట పదార్థాలు, హార్మోన్లు, ఖనిజాలు, ఎమినో యాసిడ్ పదార్థాలు, హార్మోన్లు, అదనపు కొవ్వు పదార్థాలు, యూరియా, మొలాసెస్, మాంసత్యత్తులు మొదలగునవి కలపటం మంచిదని పరిశోధనలు కనుగొన్నారు.

సామర్థ్యం పెంచటానికి ఏమి చేయదగునో చూడటానికి (బాయిలర్లు (కోడి పిల్లలు) మంచి ఉదాహరణ. 20 ఏళ్ళనాడు ఒక కోడిపిల్ల పెరిగి పెద్దదై, మూడు పౌనుల తూకం రావాలంటే 12½ పౌనుల ఆహారం కావాలి. 13 వారాలు కాలం పట్టేది. ఈనాడు అదే స్థానే కోడి 9 వారాలలో 7½ పౌనుల ఆహారంతోనే పెరుగుతున్నది. అందువల్లనే అమెరికాలో ఏటా 200 కోట్

కాశ్మీర్ ప్రభుత్వంలో లోపాల సర్దుబాటుకు యత్నం

రాష్ట్రపతితో సదర్ ఇరియూసత్ కరన్ సింగ్, మాజీప్రధాని బక్షీలనమాలోచన

న్యూఢిల్లీ, జనవరి 18: జమ్మూ-కాశ్మీరు రాష్ట్ర సదర్ ఇరియూసత్ డాక్టర్ కరన్‌సింగ్, మాజీ కాశ్మీరు ప్రధాని బక్షీ గులాం మహ్మద్ నేడిక్కడ వేర్వేరుగా రాష్ట్రపతితో సమావేశమైనారు.

వారు రాష్ట్రపతికి కాశ్మీరు పరిస్థితిని గురించి తమ అంచనాలను నివేదించినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ కరన్‌సింగ్ తర్వాత దేశీయాంగ మంత్రి శ్రీ నందాను కలుసుకుని వారితో సమాలోచనలు జరిపారు. ఈ సమావేశంలో దేశీయాంగశాఖ కార్యదర్శి శ్రీ వి. విశ్వనాథన్ కూడా పాల్గొన్నారు.

నేడు డాక్టర్ కరన్‌సింగ్, బక్షీ గులాం మహ్మద్ వేర్వేరుగా ప్రధానిని కలుసుకున్నారు. అయితే వారు సూముూలుగా ప్రధానిని చూసి రావటానికి వెళ్ళినట్టు తెలుస్తున్నది.

పవిత్ర కేశావశేషాలోదంతంలో దర్యాప్తులు జరిగినప్పుడు జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వంలో కొన్ని లోపాలున్నట్టు వెల్లడైంది. వాటిని తొలగించటానికి కాశ్మీరు, కేంద్ర నాయకులమధ్య ప్రస్తుత సమాలోచనలు జరుగుతున్నాయని తెలుస్తున్నది.

కాశ్మీరు పరిస్థితిపై తన అభిప్రాయాలను నెల్లడించేస్తూ నేడు మాజీకాశ్మీరు మంత్రి శ్రీ జి. ఎం. సదిక్ శ్రీ నందాకు లేఖవ్రాశారు. ఈ లేఖ ప్రతులను పార్లమెంటు సభ్యుడు శ్రీ వి. ఎం. తారికీ స్వయంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ ఎం. సి. చాగ్లా, శ్రీ లాల్ బహదూర్ శాస్త్రిలకు అందజేశారు.

శ్రీ సదిక్‌కాక మరో ఇద్దరు కాశ్మీరునాయకులు కూడా-శ్రీ ఓ. పి. ధార్, శ్రీ మీర్ కాశిం-నేడిక్కడకు వచ్చారు.

(రాష్ట్రవిద్యామంత్రి, సీట్ పనరులమంత్రి శ్రీ పాల్సన్ పింగ్ అజాద్, శ్రీ గులాం మహమ్మద్ మీర్-ఇప్పుడిక్కడే వున్నారు.

కాశ్మీరు ప్రధాని శ్రీ షంసుద్దీన్, బక్షీ గులాంమహమ్మద్, శ్రీ సదిక్, శ్రీ అజాద్, శ్రీ మీర్ లేవు వేర్వేరుగా దేశీయాంగ మంత్రిని కలుసుకుంటారని భావిస్తున్నారు.

బక్షీ మాటలపై వ్యాఖ్యలు

బక్షీ నిన్న కాశ్మీరు పరిస్థితిని గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలపై నేడు వివిధ ప్రాంతాలనుండి అనేక ప్రకటనలు వెలువడ్డాయి.

కాశ్మీరులో నేడు కొందరు షేక్ అబ్దుల్లాను విడుదల చేయాలని, ప్లెబిసైట్ కోరుతున్న పాకిస్తాన్ కోర్కెను అంగీకరించాలని నినాదాలు చేస్తున్నారని బక్షీ అన్నారు.

బక్షీ చెప్పిన మాటలు నిజంకావని శ్రీ ఏ. ఎం. తారీక్ ఎం.పి, శ్రీ మహమ్మద్ షఫీ, శ్రీ బాలరాజ్ పూరి వేర్వేరు ప్రకటనలు చేశారు. జమ్మూ-కాశ్మీర్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు శ్రీ సయద్‌నజీర్ హుస్సేన్ సంనాని, శ్రీ ఎం. అబ్దుల్ ఘనీగోని బక్షీ అభిప్రాయాలను సమర్థిస్తూ సమిష్టి ప్రకటన చేశారు.

జమ్మూ-కాశ్మీర్ ప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ ప్రేంనాథ్ డోగ్రా జమ్మూలో ఒక ప్రకటనచేస్తూ భారత ప్రజాభిప్రాయాన్ని కప్పిపుచ్చటానికి బక్షీ ఆ విధంగా ప్రకటించారని ఆరోపించారు.

అకాలీ అధ్యక్షుపదవి

అమృత్‌సర్, జనవరి 18: అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ ఇవాళ ఇక్కడ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ, పదేళ్ళ నేనే అకాలీదళ అధ్యక్షపదవికి తాను పోటీ చేయబోనని చెప్పారు.

అకాలీదళ సర్వసభ్య సంఘంలోని 411 మంది సభ్యులు (తారాసింగ్‌వర్గం) దేవు నూతన అధ్యక్ష, కార్యనిర్వాహకులను ఎన్నుకునేందుకు సమావేశమవుతున్నారు. "నాకు ఏ పదవీపట్ల విరక్తిచేతకాక్తి లేదు" అని ఆయన అన్నారు.

ఆయూబ్‌కు రాధాకృష్ణన్ జవాబు

పాక్ ప్రభుత్వం పరిశీలన

కరాచీ, జనవరి 19: పాకిస్తాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ జనవరి 13 న పశ్చిమ బెంగాల్‌లో అల్లర్లనుగురించి పంపిన సందేశానికి భారత రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ పంపిన సమాధానాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తోందని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

మత సామరస్యంకోసం ఉభయదేశాల ప్రజలకు తా మిరువురు సమష్టిగా విజ్ఞప్తిచేయాలని డా. రాధాకృష్ణన్ తమ సమాధానంలో ఆయూబ్‌కు సూచించారు.

హైదరాబాదు (సిద్ధు)లో రెండురోజులు గడిపి, ఆయూబ్‌ఖాన్ నిన్ననే కరాచీకి తిరిగి వచ్చారు.

మద్యనిషేధానికి వ్యతిరేకంగా పోలీస్ ఉద్యోగి ప్రచారం

కోయంబత్తూరు, జనవరి 18: కోయంబత్తూరులో ఒక పోలీసుస్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్, మద్యనిషేధం మద్రాసు రాష్ట్రంలోపూర్తిగా విఫలమైనదంటూ కోయంబత్తూరుజిల్లాలో బహిరంగంగా కరపత్రాలు పంచిపెట్టారు. పోలీసులలో నూటికి 75 మంది త్రాగుబోతులనికూడా ఈ కరపత్రాలలో పేర్కొనబడింది.

ఈ కరపత్రాలపంపిణీ సంగతి పోలీసు ఉద్యోగి ఒక ఒకరు ఇవాళ ఇక్కడ వెల్లడించారు.

తాసిల్ ఇన్‌స్పెక్టర్‌పేరు అర్జునన్ రేపు పాయంత్రం ఈరోడ్‌పట్టణంలో జనసమ్మర్దం గల ఒక ప్రాంతంలో తాను నాటుసారాబట్టీ కూడా ఏర్పాటుచేయబోతున్నట్లు ఈయన అధికారులకు తెలియజేశారట. డబ్బుగలవాళ్లు త్రాగితే పోలీసులు ఏమీచేయడంలేదని, పేదవాళ్లు మద్యనిషేధానికి సంబంధించి చిన్న వేరంచేసినా వాళ్లను జైలుకు పంపుతున్నారని ఈయన ఆరోపించాడు.

మద్యనిషేధ నేరస్థులను పట్టుకోడానికి వెడుతూ, ఈరోడ్ సబ్ ఇన్‌స్పెక్టర్ మురాచా మరోనలుగురు పోలీసులు ప్రమాదంలో చనిపోయినందుకు, సానుభూతిసూచకంగా అర్జునన్ తనపని తలపెట్టాడట.

అర్జునన్ తన కరపత్రాలను ముఖ్యమంత్రికి ఇతర మంత్రులకు శాసనసభ్యులకు పంపాడట. ఆయన ఎక్కడ ఉన్నదీ ఇంకా తెలియలేదు.

మంత్రుల పర్యటనలు

హైదరాబాద్, జనవరి 16: పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి జనవరి 21 న కర్నూలు వెడతారు. మర్నాడు కడపవెళ్లి 23 న ఉదయగిరి సందర్శిస్తారు. ఉదయం మంత్రి ఉట్లవాగుమీద రిజర్వాయరు నిర్మాణమునకు శంకుస్థాపనచేస్తారు. అత్మకూరు చెరువుమొగలో బొగ్గేరుమీద ఆనకట్టకుకూడా శంకుస్థాపనచేస్తారు.సాయంత్రం వడమటి కంభంపాడు పంపింగ్ స్కీము ప్రారంభించి 25 న తేదీన తిరుపతి వెడతారు. ఆ మర్నాడు రాజధానికి తిరిగివస్తారు.

పరిశ్రమల మంత్రి డాక్టర్ యం. యస్. లక్ష్మీనరసయ్య జనవరి 19 న విమానములో మద్రాస్ వెడతారు. 21 న తిరువళూరు వెళ్లి ఆ మర్నాడు రాయలసీమ ప్రాంతపరిశ్రమలు, వాణిజ్య అసిస్టెంటు డైరక్టర్ల సమావేశములో పాల్గొంటారు. 23 న రాష్ట్రసేవా వృత్తులమండలి సమావేశములో పాల్గొని 24 న తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి శ్రీసీలం సంజీవరెడ్డి జనవరి 29 న విజయవాడవెడతారు.మర్నాడు ఉదయం 10 గంటలకు కళాశాలభవనమునకు శంకుస్థాపన చేయుటకు బస్సులో వెడతారు. సాయంత్రానికి గుంటూరుచేరి లయన్స్ పబ్లిక్ స్కూలుకు శంకుస్థాపనచేసి రాత్రికి తెనాలి చేరుకుంటారు. ఆ రాత్రే మెయిల్లో బయలుదేరి మద్రాస్ వెడతారు.

ధర్మదాయాలమంత్రిణి శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి 21 వ తేదీన కరువేడులో శివాలయానికి శంకుస్థాపనచేసి రాత్రికి తిరిగి వస్తారు. 22 వ తేదీన కారులో కర్నూలు వెడతారు. తదుపరి కడపకువెళ్లి మర్నాడు ఒంటిమిట్ట, మైదుకూరు, తిరుపతి చూస్తారు. 24 న తిరుపతిలో ధర్మాదాయశాఖ ఉద్యోగుల వార్షిక సమావేశములో పాల్గొంటారు. జనవరి 27 న ఆమె కావలి, నెల్లూరు వెడతారు. 28 న రాజధానికి తిరిగివస్తారు.

వివాహం

హైదరాబాద్, జనవరి 18: నేవ వ్యవసాయకుటుంబీకులు, శ్రీమతి పి. సుశీల సోదరి పి. పద్మ, పి. పరమేశ్వరి కడుగాశాల (అక్కౌంటెంట్సు) లో పనిచేసే శ్రీ ఎ. రామానుజ రావు తో హైదరాబాద్‌లో వివాహం జరిగింది. న్యాయవాదులు, శ్రీ ఎ. నాగేశ్వరరావు, శ్రీ మతి పద్మావతి, శ్రీ జన్నయ్య, (సినీ నటీనటులు) అన్నపూర్ణా పిక్చర్స్‌కు చెందిన శ్రీ డి. మధుసూదనరావు వివాహానికివచ్చి వధూవరులను ఆశీర్వదించారు. శ్రీ యస్. సి. సత్యనారాయణగారు, శ్రీమతి కల్పకం; బాలబ్రహ్మాణ్యం, సి. జయశ్రీ సాంధి, శ్రీ యం. వెంకటరావు, కుమారి అప్సాలత కుంకర్ణిల సంగీత కచేరి జరిగింది.

తూర్పు పాకిస్తాన్ నుండివచ్చిన 7450 మంది నిర్వాసితుల కుటుంబాలకు దండకారణ్యంలో స్థిరనివాసం కల్పించారు. దండకారణ్యంలో ఇప్పుడు పచ్చనిపొలాలు, పచ్చికబయళ్ళు, చక్కని గ్రామాలు ఏర్పడుతున్నాయి. ఫొటోలో ఆ ప్రాంతంలోని ఒక కొత్తరోడ్డును చూడవచ్చును.

కలకత్తా అల్లర్లపై ఆయూబ్ ఖాన్ అభాండాలు: రాధాకృష్ణన్ తిరస్కృతి

ఉభయదేశాలలో మత సామరస్యానికి సమష్టి కృషి అవసరమని

పాకిస్తాన్ అధ్యక్షునికి రాష్ట్రపతి సూచన

న్యూఢిల్లీ, జనవరి 18: పాకిస్తాన్ పత్రికలు, పాకిస్తాన్ రేడియో, ఇటీవల కొనసాగించిన భారత వ్యతిరేక ప్రచారం పట్ల విచారం తెలుపుతూ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ ఆయూబ్ ఖాన్‌కు ఒక లేఖ వ్రాశారు. కలకత్తా అల్లర్లలో సంభవించిన జనసమ్మర్దాన్ని గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు సూచించిన అంకెలు అతిశయోక్తులుగా కనుపిస్తున్నాయని రాష్ట్రపతి తెలిపారు.

ప్రభుత్వం తీసుకున్న కఠినచర్యల ఫలితంగా కలకత్తాలోను యింకా అల్లర్లు తెలరేగిన తదితరప్రాంతాల్లోను మామూలు పరిస్థితి ఏర్పడ్డదని ఆయన పేర్కొన్నారు.

భారత పాకిస్తాన్‌లలో మత సామరస్యం కోసం తాము ఉభయులూ సమష్టిగా విజ్ఞప్తి చేయాలని ఈ లేఖలోనే కోరారు.

[లేఖాంశాలను సంక్షిప్తంగా నిన్ననే ప్రచురించాం.—సం]

అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ లేఖకు రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ పంపిన సమాధానంలో యింకా యీ విధంగా ఉంది:

"జనవరి 13 నాటి మీ జాబు పాకిస్తాన్ లోని మా హైకమీషనర్‌ద్వారా అందింది. పశ్చిమ బెంగాల్‌లోను, అంతకుముందు తూర్పు పాకిస్తాన్‌లోని ఖుల్నాజిల్లా తదితరప్రాంతాల్లోను జరిగిన అల్లర్లను మా ప్రభుత్వం ఖండిస్తున్నది. విచ్ఛలవిడిగా చెలరేగిన యీ అల్లర్లలో గృహదహనాలు, యాటిలతోపాటు అల్పసంఖ్యాకవర్గంవారికి ఆస్తి, ప్రాణనష్టాలు సంభవించాయి. ఖుల్నా అల్లర్లలో దాదాపు 200 మంది మృతిచెందినట్లు మాకు అందిన సమాచారాన్నిబట్టి తెలిసింది. తూర్పు పాకిస్తాన్‌లో చాలాచోట్ల యీ అల్లర్లు యింకా కొనసాగుతూనే వున్నట్లు తెలుస్తున్నది. నారాయణ్‌గంజ్, ఢాకాలలో యివి కొత్తగా చెలరేగాయి.

"శాంతిభద్రతలను కాపాడటంలోను, సమాన ప్రాతిపదికపై జనాభాలోని అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పించటంలోను తనకుగల బాధ్యతను మా ప్రభుత్వం పూర్తిగా గుర్తించివుంది.

సైనికపాలన ఏర్పడ్డదనటం సరికాదు

జననష్టాన్ని గురించి మీకు నివేదించబడిన అంకెలు అతిశయోక్తులతో కూడివున్నాయి. కలకత్తాలోని కొన్నిప్రాంతాల్లో సైనికపాలన అమలు జరుపబడినదనటం గూడా సరికాదు. సివిల్ అధికారాన్ని శంకించకుండా శాంతిభద్రతల పునరుద్ధరణ బాధ్యత మాత్రమే వారికి అప్పగించబడ్డది. 150 మంది వ్యక్తులు-ముస్లింలుకాని వారితోసహా-ప్రాణాలు కోల్పోయారు. ముస్లిమేతరులు ఎక్కువగా పోలీసు కాల్పుల్లో మరణించారు. నేరనిరోధక చర్యగా అనేకవేలమందిని అరెస్టుచేయటం జరిగింది. పెక్కుచోట్ల ఉమ్మడి జరిమానాలు విధించబడుతున్నాయి. కలకత్తాలో దేశీయాంగమంత్రి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని శాంతిదళాలు పనిచేయ నారంభించాయి. పటిష్ఠమైనచర్యలు తీసుకోటానికి, పౌరులందరికీ పూర్తి రక్షణ కల్పించటానికి ప్రభుత్వం దృఢనిర్ణయంతో వున్నదని దేశీయాంగమంత్రి నొక్కిచెప్పారు. ఇళ్లు విడిచిపెట్టి పోయినవారు తిరిగివస్తున్నారు. అల్పసంఖ్యాకవర్గం నాయకులు చాలమంది దేశీయాంగమంత్రిని కలుసుకొని శాంతి శాంతి భద్రత స్థాపనల్లో తమ హామీ ఇచ్చి వున్నారు.

"శాంతంగా ఉండవలసినదిగా పాకిస్తాన్ ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ మీరు చేసిన ప్రకటన నాకు ఎంతో ఆనందం కలిగించింది. శాంతిభద్రతలస్థాపనకు తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం దృఢసంకల్పంతో ఉన్నదని తెలుసుకున్నందుకు సంతోషిస్తున్నాను.

పవిత్రదేశంపై ఆయూబ్ ప్రకటన: రాష్ట్రపతి విచారం

"పవిత్రకేశం అపహరణపై మీరు స్వయంగా చేసిన ప్రకటనలు ప్రధానమంత్రికి, నాకుగూడా విచారం కలిగించాయి. ఈ సందర్భంలో మీ విదేశాంగ మంత్రి ఆధారంగా ప్రకటనచేయటం దురదృష్టకరం. ఎట్లాంటి ఆధారం లేకుండా పవిత్రకేశం అపహరణను హిందువులకు అంటగట్టి హజరత్‌బల్ సంఘటనకు మతానికి ముడిపెట్టటం పాకిస్తాన్‌లో మొదటినుంచి జరుగుతూనే వచ్చింది. దీనిపై పాకిస్తాన్ పత్రికలు గగ్గోలుగా భారత వ్యతిరేక ప్రచారం ప్రారంభించి, మత ఉద్రేకాలను రెచ్చగొట్టటానికి చేయరాదనేదంతా చేశాయి.

ఇస్లాంకు ప్రమాదస్థితి ఏర్పడ్డదనే ఊహాగానాలు, పాకిస్తాన్‌లో యింకా నివసిస్తున్న హిందువులపై కక్ష సాధించటానికి తూర్పు పాకిస్తాన్ ముస్లింలను విధిగా రెచ్చగొట్టాయి. 20 వేల గుంపు ఊరేగింపు జరుపుకుంటూ ఖుల్నాలోను, పరిసర ప్రాంతాల్లోను యథేచ్ఛగా అనేకరోజులపాటు భయోత్పాతం కలిగించటానికి అనుమతించటం జరిగింది. దీని మూలంగా తూర్పు పాకిస్తాన్‌లోని అల్పసంఖ్యాకవర్గంవారు నిరాశ్రయ కష్టనష్టాలకు లోనుకావటం తటస్థించింది. ఈఖుల్నా సంఘటనల మూలంగానే తూర్పుపాకిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థులలోసంచలనంబయలుదేరటం, దానిపై పశ్చిమ బెంగాల్‌లో అల్లర్లు చెలరేగటం తటస్థించింది.

"పశ్చిమ బెంగాల్‌నుంచి తూర్పుపాకిస్తాన్‌కు వెళ్లినట్లు ఆరోపించబడిన నిర్వాసితులను గురించి మీరు కొన్నినిర్దిష్టమైన అంకెలు ఉపయోగించారు. భారత ప్రభుత్వంనుంచి వీసాలుగాని పాస్పోర్టులుగాని లేకుండా తూర్పు పాకిస్తాన్ సరిహద్దునవున్న భారత ప్రాంతాల్లోకి అక్రమంగా ప్రవేశించి, యిటీవల పాకిస్తాన్‌కు తరిగివెళ్లిన పాకిస్తానీలు, వీరిలో చాలామంది విధిగాఉండి ఉండాలి."

అధ్యక్షుడు ఆయూబ్ లేఖ

అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ జనవరి 13 న వ్రాసిన లేఖలో యీవిధంగా వుంది:

"ముఖ్యంగా కలకత్తాలోను, పరిసర జిల్లాలైన 24 పరగణాలు హుగ్లీ, హావుర్, బర్దాన్, యింకా పశ్చిమ బెంగాల్‌లోని యితర ప్రాంతాల్లో ఏర్పడిన మత విషయకమైన పరిస్థితిని గురించి నా ప్రభుత్వానికి చాలా సంక్షుభితమైన వార్తలు వస్తున్నాయి. మాకు అందిన సమాచారాన్ని బట్టి కలకత్తాలో పరిస్థితి అదుపు తప్పినట్లు తెలుస్తున్నది. పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ నిన్నచేసిన ఒక ప్రకటనలో యీ విషయాన్ని అంగీకరించి తీవ్ర అందోళన వ్యక్తంచేసినట్లు కనిపిస్తుంది. నగరంలో అయిదు ప్రాంతాల్లో భారతపౌరుల తక్షణం పరిపాలన బాధ్యతను స్వీకరిస్తున్నట్లుమరిన్ని సైనికబలాలు వచ్చినమీదట మరో ఆరు ప్రాంతాల్లో సైనికపాలన అమలు జరుపనున్నట్లు ఆయన చెప్పినదాని నిబట్టి తెలుస్తున్నది.

కలకత్తాలోనుపైనపేర్కొన్నతదితరప్రాంతాల్లోను ముస్లింలు విశేషంగా విధించబడుతున్నారని, ముస్లిం ఆస్తిపాస్తులు ధ్వంసం చేయబడుతున్నాయనీ వార్తలు వస్తున్నాయి. ఒక విదేశీవార్తాసంస్థ తెలిపిన సమాచారం ప్రకారం యింతవరకు 200 మంది మరణించినట్లు, కలకత్తాలో నిన్న ఒక్కరోజున 200 గృహదహనాలు సంభవించినట్లు తెలియవచ్చింది. అనధికార అంచనాలనుబట్టి ముస్లిం ప్రాణాలకు ఆస్తిపాస్తులకు సంభవించినష్టం యింకా విశేషంగా వుంటుందని భావించవలసి వున్నది.

ఈ లూటీలు, హత్యలమూలంగానిన్నఒక్కరోజునే 15 వేల మంది ముస్లిం నిర్వాసులు పశ్చిమబెంగాల్ నుంచి తూర్పుపాకిస్తాన్‌కు వెళ్లినట్లు తెలిసింది. ఆ తరువాత యీ సంఖ్య 20 వేల దాటినట్లుగాగూడా వార్తలు వచ్చాయి.

శాంతిభద్రతలను కాపాడటానికి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం సమస్త చర్యలు తీసుకుంటున్నది. ఇకముందు తీసుకోటానికిగూడా దృఢసంకల్పంతోవుంది.

పశ్చిమబెంగాల్ సంఘటనల మూలంగా తూర్పు పాకిస్తాన్‌లో ఆందోళన ఉద్రిక్తతలు హెచ్చివస్తటానికి మత విషయకంగా శాంతి వెంకొల్పవలసిన ప్రధాన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ పాకిస్తాన్ ప్రజలకు నేనొక విజ్ఞప్తిని జారీచేస్తున్నాను.

"పరిస్థితియొక్క తీవ్రతను మీరు గుర్తిస్తారనే విశ్వసిస్తున్నాను. ముస్లిం అల్పసంఖ్యాకులకు భయం తీరిపోయి తిరిగి తమ సమయిళ్ళకు వచ్చేటట్లు శాంతిభద్రతల పునరుద్ధరణకు మీ ప్రభుత్వం గట్టిచర్య తీసుకుంటుందని నమ్ముతున్నాను. భారత, పాకిస్తాన్‌ల శ్రేయస్సుకు యిది అవసరమని మీరు అంగీకరిస్తారనగూడా నేను విశ్వసిస్తున్నాను.

పదవీకాలం ముగిసే పరిషత్ సభ్యులు

హైదరాబాద్, జనవరి 18: ఆయాసియోజకవర్గములనుండి పరిషత్‌కు ఎన్నికైన ఈ క్రిందివారి పదవీకాలము 1964 జూన్‌లో పూర్తిగానున్నది.

శాసనసభ సియోజకవర్గమునుండి ఎన్నికైనవారు: శ్రీయుతులు యం. భోజ్‌రెడ్డి, కె. వి. ప్రతాపరెడ్డి, బి. చిన్నవారెడ్డి, డి. రమాకాంతరావు, ఆర్. సీతారామయ్య (కాంగ్రెసు), అరుట్ల అచ్చిమనరసింహారెడ్డి, జి. బి. అప్పారావు. చీకటి పరిబరాంనాయుడు, ముక్తాం మొహియుద్దీన్, శ్రీమతి భారతీ దేవిరంగా (ప్రతిపక్షము).

నామినేటెడ్ సభ్యులు: శ్రీయుతులు బి. ఎస్. రెడ్డి, జి. సుబ్బరాజు, పి. వెంకటరావు, పాలూనీజాన్ షెర్వానీ.

స్థానిక అధికారసంస్థల సియోజకవర్గం నుండి ఎన్నికైనవారు; శ్రీమతి పి. కనకకుమారి, శ్రీమతి మానికొండ సూర్యావతి, శ్రీయుతులు బి. అదినారాయణరావు, పి. సత్యనారాయణ, పి. వెంకటకృష్ణారెడ్డి, పి. వీరరాఘవరెడ్డి, కె. రామచంద్రారెడ్డి, కె. సుబ్రహ్మణ్యంనాయుడు, ఎర్రం సత్యనారాయణ, ఎ. గురువారెడ్డి, వెంకటనరసింహారావు, శీలం సిద్ధారెడ్డి.

శీఘ్ర ఆర్థికాభివృద్ధి

స్వయంపోషకమైన ఆర్థికవ్యవస్థకు ముఖ్యమని శ్రీ టి. టి. కె. హెచ్చరిక

జైపూర్, జనవరి 18:

దేశ ఆర్థికాభివృద్ధి పరింతగా స్వశక్తిమీద ఆధారపడి వుండేందుకు వీలుగా ఆర్థికాభివృద్ధి రేటు త్వరితగతిని పెరగాలి. అని ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడిక్కడ చెప్పారు.

రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ కృష్ణమాచారి ఇంకా యిలా అన్నారు: తృతీయ ప్రణాళికా కాలంలోని మొదటి మూడేండ్లలో ఆర్థికాభివృద్ధి రేటు 2 శాతము మాత్రమే. ఈ అభివృద్ధి జనాభా పెరుగుదల శాతముతో కొంచెము ఇంచుమించు సమానంగావుంది. దేశ ఆర్థికాభివృద్ధి 7% చొప్పున పెరగాలి.

ప్రణాళికను అమలుజరుపడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నాము. ఇందుకు కారణము ప్రణాళికలు అమలుతోబాటు ఆచరించవలసిన క్రమశిక్షణను అంగీకరించేందుకు ఎవ్వరుకూడా సిద్ధపడకపోవడమే. ప్రతి ఒక్క వర్గమువారు ఏదో ఒకవిధమైన క్రమశిక్షణకు లోబడాలి.

ధరలు పెరిగాయి. ధరలను అదుపుచేసేందుకుతప్పకుండాఏదోఒకచర్యతీసుకోవాలి.అంటే సంఘంలోని 'కొందరిని' అదుపులో పెట్టాలి. కాని ఎలాంటి కంట్రోలువద్దంటారు ప్రజలు.

దిగుమతులనుండి రక్షణ కల్పించమని వ్యాపారస్థులు కోరరు. పెద్దపెద్ద వ్యాపార సంస్థలు మొదలైనవాటి పోటీనుండి రక్షణ కల్పించమని మరికొందరు కోరారు. అంచెలవారీ ఎక్సయిజుసుంకం విధింపు పద్ధతిని కొందరు సూచించారు. వీటన్నిటిని చేయుతెకంటే ప్రభుత్వం జోక్యం చేసుకోవడం అవసరం.

ధరల తగ్గించేందుకు మీమీ సంస్థలలో మూడవ 'షిఫ్టు' ఏర్పాటు చేయండని, లేదా తక్కువలాభాన్ని తీసుకోండని నేను వ్యాపారస్థులను కోరితే, అది వ్యక్తి స్వేచ్ఛాస్వాతంత్ర్యాలలో జోక్యం చేసుకున్నట్లు భావించబడుతుంది. ఎవరైనా ఒకరు ఐశ్వర్యవంతులైతే ఇతరులను మరచిపోతారు. వచ్చిన చిక్కల్లా ఇక్కడే.

ప్రణాళికల అమలుకు ఎక్కువగా డబ్బు కావాలి. పన్నుల ద్వారా మాత్రమే డబ్బు వస్తుంది. పన్ను చెల్లించే ప్రతి 10 మందిలోనూ 4 గురు మాత్రమే పూర్తిగా పన్ను చెల్లిస్తున్నారు. ఈ పరిస్థితులలో వెలజీలాలు పుచ్చుకొనే ప్రజలపై పన్నులభారం పడుతూంది.

కష్టంచేసేవాడికి ఫలితాన్ని అనుభవించేందుకు అర్హతవుంది. కాని ఏలాటివని చేయనివాడు, ఇతరుల కష్టఫలితాన్ని అనుభవించరాదు."

ఈ సమావేశానికి పశ్చిమ పాకిస్తాన్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, గుజరాత్‌నుండి ప్రతినిధులు హాజరయ్యారు.

అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య

హైదరాబాద్, జనవరి 18: జీవనము గడవటము కష్టమై, అప్పులబాధ పడలేక మైలార్‌గడ్డలో కె. నరసింహం ఉరిపోసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తున్నది. క్రిందటివెలలోనే నరసింహం మలోకనిపద్రయిం క్లీనింగ్ వ్యాపారమును రు 1100 లకు తీసుకున్నాడు. కాని ఆ వ్యాపారముతో పొట్టగడవలేదు. వీరికి భార్య, ఆరుగురు సంతానమువుంది.

కరువుభత్యంకోసం కమ్యూనిస్టుల ఆందోళన

జాతీయ కార్మిక కాంగ్రెసు కార్యదర్శి విమర్శ

హైదరాబాద్, జనవరి 17: జాతీయ కార్మిక కాంగ్రెసు ఆంధ్రప్రదేశ్ సంఘ కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు నిన్న జాతీయ కార్మిక సంఘసమావేశములో ఇక్కడ మాట్లాడుతూ అయిదేళ్లవరకు ఒకపద్దుము చేసుకున్నాక హెచ్చుధరల అంచెవన్నుకు కమ్యూనిస్టుల అధీనములోవున్న సంఘము ఆందోళన చేయడమునాని జీతాలు పెంచమనడంగాని సబబుగదనిఅన్నారు. శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

ప్రాంతీయ కర్మాగారాన్ని ఆంధ్రప్రాంతానికి మార్చాలని శ్రీ వెంకటరత్నం అన్నారు. శ్రీ బి. నాగేశ్వరరావు కమ్యూనిస్టుల అధ్వర్యాన వున్న సంఘ కార్యకలాపాలను విమర్శించారు. అధికారులుగూడా జాతీయ కార్మిక సంఘంలో వుండేవారిని న్యాయంగా చూడాలని శ్రీ జగన్నాథరావు అన్నారు.

టెల్కోతో కలిసి కారు సామానుల ఉత్పత్తి

పశ్చిమజర్మనీ సంస్థ సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 17: 'టెల్కో'తో కలిసి కొన్నిరకాల మోటారు సామానులను ఉత్పత్తి చెయ్యడం విషయమై పశ్చిమజర్మనీలోని డైమ్‌లర్-బెన్జ్ సంస్థ అధ్యక్షుడు శ్రీ వాల్టర్ హిట్ జింగర్ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారితోను, భారీ ఇంజనీరింగ్ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతోను చర్చించారు.

ఆయన ఈ విషయమై నేడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, ఏయే సామానులను ఈ విధంగా తాము ఉత్పత్తిచెయ్యాలని అనుకుంటున్నది తెలియజెప్పడానికి నిరాకరించారు.

"ఈ సామానులను వెంటనే ఉత్పత్తి చెయ్యవలసిన అవసరంవుంది. ఇవి రవాణా పరిశ్రమకు ఉపయోగిస్తాయి" అని మాత్రం అన్నారు.

'టెల్కో'లోనే ట్రక్కుల ఉత్పత్తిపై సాలుకు 18 వేల నుండి 24 వేలకు పెంచడాన్ని గూర్చిగూడా తాను చర్చించానని, రెండేళ్ళలో ఈ అభివృద్ధిని సాధించాలని ఆలోచన అనికూడా శ్రీ హిట్‌జింగార్ చెప్పారు.

టెల్కోలో ప్రస్తుతం సాలుకు 14400 ట్రక్కులు తయారవుతున్నాయి. వచ్చే జూలైనాటికి ఈ ఉత్పత్తి 18 వేలు అందుకుంటుంది. డైమ్‌లర్-బెంజ్ సంస్థ సహకారంతోనే ఇక్కడ ఈ ట్రక్కులు నిర్మాణం అవుతున్నాయి.

దక్షిణ రైల్వే

26-1-1964 వ తేదీ ఆదివారమునుండి నెం. 23 & 24 మద్రాసు-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ రైలుబండ్ల వేగము హెచ్చింపబడును, గాన వాని రాకపోకల వేళలలో దిగువ తెలిపిన విధముగా మార్పులు చేయబడుచున్నవి.

రైలు నెం. & వివరము	స్టేషను	పోక Xoll Xll	స్టేషను	రాక Xoll Xll
23 మద్రాసు-బెంగుళూరు ఎక్స్‌ప్రెస్	మద్రాసు సెంట్రల్	13-00	బెంగుళూరు సిటీ	20-35
24 బెంగుళూరు-మద్రాసు ఎక్స్‌ప్రెస్	బెంగుళూరు సిటీ	11-10	మద్రాసు సెంట్రల్	19-10

ఈ మార్పులవేళల ననుసరించి దిగువ తెలుపబడిన మద్రాసు-జోలారుపేట-బెంగుళూరు మరియు బంగారుపేట-మారికుప్పం సెక్షనులమీద రైలుబండ్ల రాకపోకల వేళలయందు కూడా మార్పులు వాటి కెదురుగా తెలిసిన విధముగా వుండగలవు.

రైలు నెం. & వివరము	స్టేషను	పోక Xoll Xll	స్టేషను	రాక Xoll Xll
95 మద్రాసు-బెంగుళూరు పాసింజర్	మద్రాసు సెంట్రల్	6-10	బెంగుళూరు సిటీ	20-00
99 జోలార్‌పేట-బెంగుళూరు పాసింజరు	జోల

రామచంద్రపురం సహకార కేంద్ర బ్యాంకు భవనంలో శ్రీ బిక్కిన వెంకటరత్నంగారి ఛాయా చిత్రాన్ని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈనెల 14 వ తేదీన ఆవిష్కరించారు.

సోవియట్ వ్యవసాయము

పరిశీలక్

రెండు కారణాలవల్ల, ఇప్పుడు రష్యాలో వ్యవసాయం స్థిరీకరణలను సర్వాలోకన చేయవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఒకటి : అమెరికా నుంచి కొన్ని లక్షల టన్నుల గోధుమలను రష్యా కొనడం. రెండు : ఇక రెండేళ్లలో పూర్తి కానున్న రష్యా సప్తవర్ష ప్రణాళికను సవరించి, రసాయనిక పరిశ్రమల అభివృద్ధికి పెద్దపీట మొత్తాలను కేటాయించడం. ఈ రెండు కారణాలకు అవినాభావ సంబంధం ఉంది. రష్యాలో వ్యవసాయోత్పత్తులు దేశావసరాలకు తగినంతగా లేవని, వ్యవసాయాభివృద్ధికి భారీ పద్ధతులను (large scale) కాక, పెంద్ర వ్యవసాయం (Intensive farming) పద్ధతులను అనుసరించ దలుస్తున్నారని, ఈ అవినాభావ సంబంధం వెల్లడిస్తున్నది. రష్యాలో 46 సంవత్సరాలనాడు కమ్యూనిస్టు ప్రభుత్వం నెలకొన్నా, వ్యవసాయరంగంలో పూర్వమైన పెక్కు సూత్రాలు జరిగినా, వ్యవసాయోత్పత్తులు మాత్రం దేశావసరాలకు తగినట్లుగా పెరగక పోవడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. అందువల్లనే రష్యాలోని కమ్యూనిస్టు వ్యవసాయ పద్ధతులను గురించి సమగ్రంగా తెలుసుకొనవలసిన అవసరం ఏర్పడుతున్నది.

కమ్యూనిజంలో వ్యవసాయానికి సిద్ధాంతరీత్యా ప్రత్యేకమైన స్థానం ఉంది. (1) సిద్ధాంతం, (2 వ్యూహం, (3) కార్యాచరణ, రీత్యా వేర్వేరు దశలు ఉన్నాయి. వీనిని ముందుగా అవగాహన చేసుకుంటేనే గాని కమ్యూనిస్టు వ్యవసాయ పోకడలు సులభంగా అర్థంకావు. కమ్యూనిస్టు సిద్ధాంతం ప్రకారం సొంత ఆస్తి అనేది ఎవ్వరికీ ఉండకూడదు. ఉత్పత్తి సాధనాలన్నీ సమాజ పరం కావాలి. అలా కానప్పుడు ప్రయివేటు ఆస్తి ద్వారా దోపిడీ పెరిగి, కేపిటలిజం పుట్టి, అభివృద్ధి చెంది, ఇంపీరియలిజానికి దారితీస్తుంది. సమాజంలో ద్వేషాలను పెంచుతుంది. కనుక ప్రయివేటు ఆస్తి, హక్కు భుక్తాలు అనేవి ఎవ్వరికీ ఉండకూడదు. అయితే ఈ సిద్ధాంతాన్ని అమలు జరపడంలోను, సిద్ధాంత ప్రాబల్యాన్ని పెంపొందించడంలోను "వ్యూహం" ఉండాలి. అదే వర్గ కలహ పద్ధతి. ఒకవైపున పేద రైతులను ధనిక రైతుల మీదికి రెచ్చగొడుతూ, మరొకవైపున భూస్వాములను హతమారుస్తూ ధనిక రైతులను ముందుగా "రుటుస్థులు" చేయాలి. ఆ తర్వాత వారిని కూడా ఒక వర్గంగా తొలగించాలి. చివరకు రైతు—కూలి అనే వ్యత్యాసం లేకుండా అందరినీ శ్రామికులుగా చేయాలి. ఇదీ కమ్యూనిస్టు వ్యూహం సారాంశం. అయితే ఇది చెప్పిన తర్వాత వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి కార్యక్రమం రావాలి. అది కూడా కమ్యూనిస్టు సిద్ధాంతాలకు అనుగుణం ఉండాలి. అందువల్లనే కార్యాచరణ భాగమనేది ఇంతవరకు స్థిరమైన రూపాన్ని ఇప్పటికీ సాందలేక పోయింది. వ్యవసాయ రంగంలో కమ్యూనిస్టు విధానాలు విఫలమైనట్లు అనుభవంలోకి వస్తుపడింది.

కమ్యూనిస్టు విధానాలు విఫలమైనా, వ్యవసాయానికి సంబంధించిన ఒక సంగతి మాత్రం ప్రపంచానికి స్పష్టంగా తెలియవచ్చింది. వ్యవసాయాన్ని కేవలం ఉత్పత్తి పెంచే (స్పాట్ర్) దృష్టిలో కాక, ఉత్పత్తి కొనసాగించే మానవుల (రైతుల) సాంఘిక వ్యవస్థ అనే దృక్పథంలో చూడక పోవడం పెద్ద లోపమని కూడా అనుభవమయింది ధృవపడింది. రైతుకు—పొలానికి, రైతుకు—పశువులకు, రైతు కుటుంబానికి—వ్యవసాయ జీవితానికి అవినాభావ సంబంధం కలదని, పంటలు పండడం, పండక పోవడం అనే దానికి వాతావరణం, నీటి సప్లయిలు, ఎరువుల వగైరాలు ఎంతగా అవసరమో, రైతుకు—భూమికి మధ్య ఉన్న అనుబంధం కూడా అధికోత్పత్తి సాధనకు ప్రధానమని ప్రపంచ కమ్యూనిస్టులు ఇప్పుడిప్పుడు గ్రహిస్తున్నారు. పోలెండు, యుగోస్లావియా, హంగరీ వగైరా తూర్పు ఐరోపా కమ్యూనిస్టు రాజ్యాలలో రైతులను కొత్త దృష్టిలో చూస్తూ, సిద్ధాంత విరుద్ధమైన మార్పులతో, రష్యనిసరి సవరింపులతో ప్రోత్సహిస్తున్నారు. సోవియట్ రష్యా రైతులు కూడా ఇదాంటి అదృష్టం పట్టుకుంటానే అని కూడా కొందరికి ఉంది. అది ఎంతవరకు సాధ్యమవుతుంది తెలుసుకోవలంటే రష్యాలో వ్యవసాయ పరిణామాలను సంగ్రహంగా పర్యాలోకన చేయడం అవసరమని.

2

రష్యాలో వ్యవసాయ పరిణామాలు నాయకులనుబట్టి మారుతూ వచ్చాయి. అందువల్ల లెనిన్, స్టాలిన్, బుల్గానిన్ల లక్ష్యాలు లేదా వ్యవసాయ విస్తరణాలు అనే విభాగాల కింద విడజేసి పరిశీలించడం సులభం.

లెనిన్ నాయకత్వాన సాగిన వ్యవసాయ విప్లవంలో కమ్యూనిస్టు సిద్ధాంతం కంటె, వ్యూహం కీలకమైనదిగా ఉంది. 1917 లో రష్యా ప్రభుత్వాన్ని చేజట్టడానికిగాను, పెద్ద రైతులను, చిన్న రైతులను రెచ్చగొట్టి భూస్వాములు ఎస్టేట్ల పాలనం నెమరువేయడానికి ఆదేశ మిచ్చాడు. 1917 నుంచి 1927 వరకు ఈ విధానం సాగింది. వర్గ దృక్పథంతో, రక్తపాతం మధ్య జరిగిన ఈ వ్యవసాయ సంస్కరణల పరిణామం, వాటి లక్ష్యాలూ, సోవియెట్ ఆర్థిక చరిత్రను సమగ్రంగా పరిశీలించిన మారిస్ డాబ్ (సోవియెట్ ఎకానమీ డెవలప్‌మెంట్ 2 వ అధ్యాయం 9 వ భాగంలో) ఇలా వివరించారు :

"1917—18 లో జరిగిన భూ సంస్కరణలలో పెద్ద ఎస్టేట్లను విభజించడమే కాక రైతుల కమతాలను అంతటా సమానంగా ఉండేటట్లు చేసి, వ్యక్తిగతంగా వ్యవసాయం చేయడానికి వారి సంఖ్యను పెంచారు. దీనివల్ల వ్యవసాయోత్పత్తిలో మార్పు వచ్చింది. రైతుల కింద ఉన్న సాగు భూమి మామూలు 70 వంతుల నుంచి 96 వంతులకు పెరిగింది. 1914 నాటి 180—190 లక్షల రైతు కుటుంబాలు ఉండేవి. 1928 నాటికి 250 లక్షలకు పైగా ఉన్నవి. అప్పుడే గ్రామీణ జనాభా పెరిగింది. దానిలో సగానికి పైగా పురుషులు 27 సంవత్సరాలు పైబడిన కమతాలుగా ఉండేవి. అంటే 1920 నాటికి అయిదింటి రెండు వంతుల భూమి రైతుల మొత్తం భూమిలో మూడవ వంతుగా 15—27 ఎకరాల కమతాలు ఉండేవి. అలాంటివి ఇప్పుడు సగానికి సగమైనవి. ఈవిధంగా మధ్యమ తరగతి రైతులు పెరిగారు.

"ఇక వ్యవసాయ పరికరాల విషయం చూద్దామంటే సమానత్వం దాదాపు శూన్యం. రైతు కుటుంబాలలో నాల్గవ వంతుకు వ్యవసాయం చేసుకొనడానికి పశువులు లేవు. అందువల్ల బాడుగకు తెచ్చుకున్న వాటితో పని చేసుకోవలసి వచ్చింది. 1929 లో రష్యా ప్రణాళికా సంఘంవారి అంచనాలవల్ల, రైతులలో పదవ వంతుగా ఉన్న ధనికుల చేతులలో వ్యవసాయోత్పత్తి సాధనాలలో నూటికి 35—45 వంతులు చిక్కుకొని ఉన్నవని తెలిసింది. ఈ అసమానత్వంవల్ల 1917 లో భూసంస్కరణలు జరిగినా, కులక్ భూస్వాములు బలుస్తూ వచ్చారు.

"గ్రామీణ ఆర్థిక వ్యవస్థ 1917 కు పూర్వం ఉన్న తీరునే ఉండిపోయింది. వ్యవసాయ పద్ధతులు పూర్వానికి వలెనే సాగినవి. ఉత్పాదక శక్తి లక్కుచ స్థాయిలో ఉంది. ఏదో ఒక రకంగా ఉన్న అభివృద్ధి వాడడంలేదు. అభివృద్ధి చెందుతున్న పరిశ్రమలు, పెరిగిపోతున్న జన్తీల జనాభా అవసరాలకు అది సరిపోనడంలేదు. వ్యవసాయ పరికరాలను ఆధునిక రీతులలో పెంచుదామంటే, అందుకు పెట్టుబడి విపరీతంగా అవసరమైంది. వ్యవసాయ పరికరాలు లేనందున రైతులకు పరస్పర సాహకర్యాలు పెంచినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికి (1920) రష్యా పారిశ్రామికాభివృద్ధి కూడా జరగలేదు. 1924—25 లో 5000 ట్రాక్టర్లను, 1926—26 నాటికి 17,000 ట్రాక్టర్లను దిగుమతి చేశారు. సరి 1800 దేశంలోనే తయారు చేసుకోనా లనుకున్నారు. అలా అనే సంవత్సరాలలోను సుమారు 23000 ట్రాక్టర్ల దిగుమతి చేసుకుంటూ, దేశంలో 10,000 ట్రాక్టర్లు తయారు చేస్తూ వచ్చారు. అయితే వానిని చిన్న చిన్న కమతాలలో వాడుకున్నందున ఆశించిన ఫలితం ఉండదు. కనుక కొన్ని సమష్టి క్షేత్రాలలో మాత్రమే వాటిని వాడుతూ వచ్చారు. రైతులకు దిగుమతి చేసిన రసాయనిక ఎరువులు కాక, విరివిగా సప్లయి. చేయడానికి తగిన ఎరువుల పరిశ్రమ కూడా దేశంలో అభివృద్ధి చెందలేదు. అది కూడా చిక్కులు తెచ్చింది.

"సమానంగా భూములు పంచిన తీవ్ర ఫలితం మరో కటి కలదని 1925 తర్వాత కాని మరింతగా స్పష్టపడలేదు. అప్పటి పంటలు బాగా పండినవి. పాగులో ఉన్న భూమి విస్తీర్ణం కూడా హెచ్చింది. కాని, మార్కెట్‌కు ధాన్యం సప్లయిలు (మార్కెటబుల్ సర్‌ప్లస్) పెరగలేదు. అందువల్ల అపరిధాన్యాల ఎగుమతులను తగ్గించి, బస్తీలకు లిండిగింజలు సప్లయి చేయవలసిన అవసరం వచ్చింది. ఆ మేరకు భారీఎత్తున పరిశ్రమాభివృద్ధికి అవసరమైన యంత్రాల దిగుమతి తగ్గించారు. లేదా, బస్తీలకు లిండిగింజల సప్లయిని అయినా కత్తిరించాల్సిన క్లిష్ట సమస్య ఏర్పడింది. భూములన్నీ పంచడం జరిగినందున మూటికి 85 వంతుల ధాన్యోత్పత్తి పేద, మధ్యరకం రైతుల వద్ద ఉండి పోయింది. దీనికి తోడు వారు పండించుకున్న పంటను సాలు పొదువుగా హెచ్చుగా వాడుకొనడం ప్రారంభించారు. దానిలో గ్రామాల మొత్తంమీద అమ్మబాపే ధాన్యాలు తక్కువై పోయినవి. మార్కెట్టుకు సప్లయిలు పెంచడ మెలాగన్న సమస్య ప్రధానమై పోయింది."

ఈ కాలంలోనే లెనిన్ "నెప్" అనే నూతన ఆర్థిక విధానాన్ని అనుసరించారు. లేనీ పద్ధతిని ధాన్యం కమూళ్ళు జరిపించారు. అంటేకాని, రైతులకు పంచి యిచ్చిన భూముల బోరికి బోరుగా పోలేదు. కమతాల పునర్విభజనం, పునర్వ్యవస్థీకరణకు తంటాపెట్టలేదు. ఇదంతా 1917 నుంచి 1927 వరకు కమ్యూనిస్టు ప్రభుత్వం ఆధ్వర్యాన రష్యాలో జరిగింది. ఈనాడు కూడా భూసంస్కరణలు అమలు జరిపిన ప్రజాస్వామిక దేశా లన్నింటిలోను వ్యవసాయ పరికరాల లోపం, ఎరువుల కొరత, మార్కెట్‌కు పంటల సప్లయిల తగ్గుదల, రైతుల నిత్య జీవితావసర వాడకాల పెరుగుదల అనే సమస్యలు ఉన్నాయి. అంటే వీనిని ఏవిధ పరిష్కరించారన్న దానిలోనే కమ్యూనిజానికి—ప్రజాస్వామ్యానికి లేదా ఉంది. కమ్యూనిజానికి కార్మిక నియంతృత్వం ముఖ్యం. ప్రజాస్వామ్యానికి సామ్యత పాలన సంక్షేమం ప్రధానం. కమ్యూనిజానిది వర్గ దృక్పథం. ప్రజాస్వామ్యానిది సామాజిక దృష్టి. అందువల్ల పన్ను భారం పెంచినా, నిర్బంధ ధాన్యసేకరణ కొనసాగించినా, భూసంస్కరణలు చేసినా ప్రజాభిప్రాయం— ప్రజాభిమానం అనేది ప్రజాస్వామ్యంలో పనిచేస్తుంది. కమ్యూనిజానికి దాని అవసరం లేదు. అందువల్లనే స్టాలిన్ హయాంలో హింసా పద్ధతిని, రక్తపాతంతో కూడిన రెండవ వ్యవసాయ విప్లవం రష్యాలో సంభవించింది. దీనిని రష్యా చరిత్రకారులే (ఎ హిస్టరీ ఆఫ్. యు. ఎస్. ఎస్. ఆర్. 3 వ వాల్యూమ్. 155 అధ్యాయం) ఇలా వర్ణించారు :—

"1927లో సోవియెట్ జాతీయ ఆర్థిక వ్యవస్థను మొత్తంమీద అభివృద్ధి చేయడానికి (1) వ్యవసాయ క్షేత్రాలు వెల్లివెదురుగా ఉండడం, (2) వెదురుబడిన పద్ధతులతో వ్యవసాయం సాగుతూ ఉండడం లనేవి పెద్ద అవరోధంగా తయారైనవి. ధాన్యాన్ని పుష్కలంగా సప్లయి చేస్తూఉండే భూస్వాములను తొలగించడంవల్ల మార్కెట్‌కు అందుబాటయ్యే ధాన్యములు యుద్ధాత్పూర్వం కంటె తగ్గినవి. వ్యవసాయ క్షేత్రాలను చిన్న చిన్న కమతాలుగా విడగొట్టడ మనేది 1918 లో ప్రారంభమైనా విప్లవం సాగుతున్నన్ని సంవత్సరాలూ ఇది కొనసాగుతూ వచ్చింది. ఈ చిన్న కమతాలు పూర్తిగా స్వయంపోషకం కాలేకపోయినవి. 1927 నాటి అపరధాన్యాల ఉత్పత్తి 1913 నాటి ఉత్పత్తితో సమానంగా ఉన్నా యుద్ధాత్పూర్వం మార్కెట్‌లోకి వచ్చే ధాన్యాలు మామూలు వంతు మాత్రమే సప్లయి అవుతున్నవి. విప్లవానికి పూర్వం భూస్వాములు 104 లక్షల టన్నుల ధాన్యాలు అమ్మేవే, వారిని అణచుతూ ఉండే విధానాలను సోవియెట్ ప్రభుత్వం అనుసరించినప్పటికి 20 లక్షల టన్నులను మాత్రమే అమ్మజాలారు. 1927 నాటికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ కేంద్రాలు కలిపి దాదాపు 5 లక్షల టన్నుల ధాన్యాలను మాత్రమే మార్కెట్టుకు అందివ్వగలిగినవి. ఇలా అపరధాన్యాల సప్లయి అతి స్వల్పంగా ప్రభుత్వాన్ని ఇబ్బందిపెట్టినది. ఈ సమస్య పరిష్కారానికి గాను, వ్యవసాయంలో వెనుకబాటుతనాన్ని తొలగించి, యంత్రాలను సప్లయిచేసి, అది కూడా భూమిని సమష్టిగా సాగుచేసే ప్రాతిపదికపైనే సులభం కాగలదు. కనుకనే ఈ కొత్త మార్గాన్ని (సమష్టి వ్యవసాయ క్షేత్రాల మార్గాన్ని) స్టాలిన్ సూచించారు."

"ఇంకా రష్యా వ్యవసాయ వ్యవస్థను సోషలిస్టు పద్ధతిని పునర్వ్యవస్థీకరించడం కూడా క్లిష్ట సమస్యగా తయారైంది. 1929 నాటికి 2½ కోట్ల వ్యష్టి (రైతు) వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. అందులో నూటికి 35 బీదవి. 60 మధ్యమ తరగతి రైతులవి. నాలుగైదు పెద్ద భూస్వాములవిగా ఉన్నాయి. 1929 వరకు సోవియెట్ ప్రభుత్వం భూస్వాములను అదుపులో ఉంచే విధానాలను అనుసరించింది. వారిపై పెద్దపన్నులు విధించింది. నిర్ణీతమైన ధరలకు వారి ధాన్యాలు నిర్బంధంగా అమ్మేటట్లు చేసింది. భూములను కౌలుకు ఇవ్వడాన్ని శాసనరీత్యా కట్టుదిట్టం చేసింది. 1929 సంవత్సరాంతానికి సమష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల సంఖ్య పెరగడంతో ఈ విధానా లన్నింటికి స్వస్తిచెప్పి భూస్వాములను ఒక వర్గంగా సమూలంగా నిర్మూలించే విధానాలను అనుసరించింది. 1918 లో పరిశ్రమలలో పేటెంటిన్చిన హక్కులను తొలగించినట్లుగానే ఈ భూస్వాముల హక్కులను కూడా 1929 లో తొలగించింది. భూస్వాముల ఉత్పత్తి సాధనాలను ప్రభుత్వానికి కాక, సమష్టి వ్యవసాయ క్షేత్రాల పరం చేశారు. 1933 నాటికి అంటే తొలి పంచవర్ష ప్రణాళిక గడువు చివరకు ఈ కార్యక్రమం పూర్తిచేయాలని తలంచబడింది. కాని, 1930 మే నాటికే ప్రధానమైన ప్రాంతాలలో సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పాటుచేయడం నూటికి 40—50 వంతుల వరకు పూర్తి చేశారు. ఈ సందర్భంలోనే "విజయ అహంకారం" తగదని, తొందరపడడం మంచిదికాదని పార్టీ కార్యకర్తలను స్టాలిన్ హెచ్చరించాడు. 1930—33 మధ్య సమష్టి వ్యవసాయ క్షేత్రాలనుంచి మార్కెట్‌కు అందుబాటు కాగల ధాన్యాదులు 40 రెట్లు పెరిగినవి."

ఈవిధంగా లెనిన్ కాలంలో రైతు అందరికీ సమానంగా పంచిపెట్టిన, అందుబాటులో ఉన్న భూములను పది సంవత్సరాలకే స్టాలిన్ హయాంలో లాక్కున్నారు. బలవంతాన సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పారు. రైతుల వ్యక్తిగతమైన కమతాలు పోయినవి. వ్యవసాయ కూలీల హోదాలో సమష్టి క్షేత్రాలలో పనిచేయవలసి వచ్చింది. కమ్యూనిస్టు సిద్ధాంతం ఆచరణలో అమలు జరిగినది. ఆహారధాన్యాల హెచ్చుగా నూర్కెట్టుకు సప్లయి అయినవి. వ్యవసాయ రంగంలో సోషలిస్టు పునర్నిర్మాణం జరిగింది.. కాని—

"50 లక్షల మంది ధనిక రైతులు, కులక్ భూస్వాములపై దారుణంగా పోరాటాన్ని సాగించి సమష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించారు. అయితే దీనిని రైతులు ప్రతిఘటించారు. పంటలను నాశనం చేశారు. పశువులను చంపి వేశారు. 1929—33 మధ్య రష్యాలో పశు గణాలు సగానికి సగం తగ్గిపోయినవి. అనేక లక్షలమంది ఆకలితో మరణించారు. ఈ కాలంలోనే జనన మరణాల లెక్కలను ప్రభుత్వం ప్రకటించనలేదు. లక్షలమంది కులక్ భూస్వాములు నిర్బంధ కార్మిక శిబిరాలకు పంపింపబడ్డారు. 1935 నాటికి దాదాపు వ్యవసాయరంగ మంతటిలోను సమష్టి పద్ధతి ప్రవేశపెట్టారు. రైతుల ప్రతిఘటన ఫలితంగా ప్రతి రైతు తన స్వంతానికి ఎక రంబాలిక భూమితోపాటు కొన్ని పశువులను కూడా సొంతంగా ఉంచుకొనే సౌకర్యాన్ని అప్పటికి పొందాడు." (ది కమ్యూనిస్ట్ కాన్స్పిరసీ—స్టిఫెన్‌కింగ్ హాల్—పేజీ 156.)

"1913 నాటికి జారిస్టు రష్యాలో ఆరు కోట్ల పశువులు ఉండేవి. యుద్ధం, విప్లవం, అంతర్యుద్ధం, కరువు కాటకాల అనంతరం కూడా 1928 నాటి వాటి సంఖ్య ఏడు కోట్లకు పెరిగింది. ఇవన్నీ రైతుల కింద ఉన్న పశుగణాలే. రైతు వ్యవసాయానికే లోబడుతున్నవే. ఆ తర్వాత సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ప్రారంభమైనాయి. 1932 నాటికి తెలిసిన అంకెలనుబట్టి పశువుల సంఖ్య 410 లక్షలకు తగ్గింది. అదే కాలంలో పందుల సంఖ్య 260 లక్షల నుంచి 120 లక్షలకు, గొర్రెలు, మేకల సంఖ్య 147 లక్షల నుంచి 52 లక్షలకు, గుర్రాల సంఖ్య 33 లక్షల నుంచి 20 లక్షలకు తగ్గింది. ఈవిధంగా వచ్చిన పశువుల సప్లయిని 1941 నాటికి గాని రష్యా భర్తీ చేసుకొనలేదు. సమష్టి వ్యవసాయ క్షేత్రాల స్థాపనకు ఎదురుతిరిగిన భూస్వాములు తమ పశువులను చంపివేసుకున్న పరిణామం ఇది." (ఎడ్వర్డ్ క్రాంక్ షా. 1955 బి. బి. సి. ప్రసంగం.)

ఈవిధంగా సమష్టి వ్యవసాయ క్షేత్రాలను స్థాపించినా, రైతులను ఒక వర్గంగా నిర్మూలించినా, సోవియెట్ రష్యాను తిరిగి కొత్త సమస్యలు ఎదుర్కొన్నాయి. అందులో పశుగణాభివృద్ధి అనేది ముందు కావచ్చింది. ఆ తర్వాత వ్యవసాయ పంటల సప్లయి సమస్య కూడా ఏర్పడింది. నాలుగు సంవత్సర్ల ప్రణాళిక ద్వారా 20 సంవత్సరాలు కృషి చేసినా, స్టాలిన్ హయాంలో జరిగిన వ్యవసాయ విప్లవంలో సంభవించిన నష్టం భర్తీ కాలేదు. 1953 వేసవి కాలంలో శ్రీ బుల్గేనిన్ చేసిన క్రింది ప్రకటన దీనిని ధృవపరుస్తూ ఉంది :

"దేశంలో ఆవుల సంఖ్య యుద్ధాత్పూర్వం కంటె 35 లక్షలు తక్కువగా ఉంది. 1928 లో పెద్ద భూస్వామ్య (సమష్టి వ్యవసాయ క్షేత్రాల స్థాపనకు పూర్వ దశ) 89 లక్షలు తక్కువగా ఉంది. ఉనాదు 332 లక్షల గొర్రెలు ఉంటే ఈనాడు 243 లక్షల గొర్రెలున్నాయి."

సమష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడంలో సంభవించిన ఇలాంటి నష్టాలను తోడు ద్వితీయ ప్రపంచ యుద్ధంవల్ల కూడా పెద్ద నష్టాలు సప్లయిలు రష్యాకు సంభవించాయి. యుద్ధానంతరం వ్యవసాయరంగం పరిస్థితులను చక్కబరచడానికి అయినప్పటికి, 1950 నుంచి ప్రతి ఫ్లన్నెస్ వ్యవసాయరంగంలో ముందుకు వచ్చాయి. అప్పటి నుంచి రష్యా వ్యవసాయంలో మూడవ నిష్క్రమణ ప్రారంభమైంది. ఇదికూడా వ్యవసాయ పదార్థాల సప్లయికి సంబంధించినదిగా ఉండడం గమనార్హం.

రష్యాలో కమ్యూనిస్టు సిద్ధాంతాలను అమలుపరచడంవల్ల ప్రపంచ ప్రజలకు ప్రదర్శించిన పరిశ్రమాభివృద్ధి జరిగింది. జన్తీలలో నివసించేవారి సంఖ్య హెచ్చింది. పేదలందరికీ సృష్టి కరమైన ఆహారం సప్లయి చేయడం అనేది ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం రష్యాలో ఏలక సమస్య అయింది. పాలు నుంచి—ఎగ్గాల దాకా అపరధాన్యాలు, పాలు, మాంసం, గుడ్లు నట్టబాలకు పుష్కలంగా సప్లయి చేయించడం ప్రధాన సమస్య అయింది. ఈ సమస్య పరిష్కారానికి సంబంధించిన విధానాలలోనే స్టాలిన్ అనంతరం రష్యా కమ్యూనిస్టు నాయకులు అంతర్గతంగా వివాదాలు పడ్డారు. స్టాలిన్ విధానాలు సవరించాలనే నిర్ణయానికి వచ్చారు. తద్వారానే కమ్యూనిస్టు రష్యా అధినేత కాగలిగాడు, యుద్ధానికి రైతులిచ్చిన శ్రీ నికితా బ్రుష్చేవ్. శ్రీ బ్రుష్చేవ్ అనుసరిస్తున్న విధానాలు, సోవియెట్ రష్యా లాభా వ్యవసాయ పరిణామాలను తెలుసుకోవాలంటే, నేటి రష్యా వ్యవసాయిక వ్యవస్థ చరిత్ర కూడా స్థూలంగా అయినా తెలుసుకొనడం అవసరం. ఆ వివరాలు తెలిసిన నప్పుడు కమ్యూనిస్టు వ్యవసాయ విధానాలు అర్థంకావు. రైతులకు కమ్యూనిజం బిగించే ఉక్కుచట్రం ఆకలింపు కాదు.

3

రైతుల వ్యక్తిగత కమతాలను రద్దుచేస్తూ రష్యాలో నిర్మించిన సోషలిస్టు వ్యవసాయ వ్యవస్థలో రెండు ప్రధాన విభాగాలు ఉన్నాయి. ఒకటి : సమష్టి క్షేత్రాలు (కోల్కోజ్). రెండు : ప్రభుత్వ క్షేత్రాలు (సోవకోజ్). వీటి నిర్మాణం కూడా అంచెల వారీగా జరిగింది. సమష్టి క్షేత్రాల స్థాపనలో మూడు దశలు ఉన్నాయి. కమ్యూనులు, ఆర్టెల్, టోజ్ కమ్యూనులలో భూములను మాత్రమే కాక, ఉత్పత్తి సాధనాలను, శ్రామిక శక్తిని కూడా సమాజం పరం చేశారు. సోషలిజంలో ఇది అత్యున్నత దశ. ఇందులో ప్రయివేటు ఆస్తి అనేది ఏ రూపంలోనూ ఉండదు. ఆర్టెల్ అనేది కమ్యూన్ కంటె విభిన్నమైనది. దీనికింద భూ వనరులు సమాజ పరం చేసినా, దీనిలో పనిచేసే రైతులకు ప్రయివేటుగా గృహ కమతం అనేది యిస్తారు. రైతు సొంత కమతంలోపాటు ఆర్టెల్‌లో కూడా పని చేయవలసి ఉంటుంది. అదే ప్రధానమైన బాధ్యత కూడా. నివాస స్థలం, కుటుంబ సామానులు అనేవానిలో వ్యక్తిగతమైన ఆస్తి హక్కులు ఉంటాయి. ఇదొక రకమైన సహకార వ్యవసాయం వంటిది. ఇక టోజ్‌లో ఉత్పత్తి సాధనాలను సమాజపరం చేయరు. కాని సమష్టిగా పనులు చేయడం తప్పనిసరి..

సోవియెట్ ప్రభుత్వం తొలి రోజల్లో ముందుగా కమ్యూన్‌లను ప్రోత్సహించారు. కాని అవొక ప్రయోజనంగా సాగించలేదు. ఆ తర్వాత టోజ్‌లను కూడా ప్రోత్సాహపరచారు. క్రమక్రమంగా ఈ కమ్యూన్‌లు, టోజ్‌లు పరిణమైపోయి, చివరకు ఆర్టెల్స్‌కు దగ్గర అయినాయి. 1929 నాటికి టోజ్‌లు నూటికి 70.2 గాను, ఆర్టెల్సు 33.6 గాను, కమ్యూనులు 6.2 గాను ఉన్నాయి. 1930 లో టోజ్‌లు పూర్తిగా కాదని, ఆర్టెల్ ప్రధానమైన వ్యవసాయ సంఘం అని రష్యా కమ్యూనిస్టుపార్టీ తీర్మానించింది. 1932 నాటికి ఇవి నూటికి 95.9 అయినాయి. 1934 నాటికి ఈ విధానం తిరిగి మారిపోయింది. కమ్యూన్ అనేది భవిష్యత్తుకు సంబంధించిన ఉత్తమ వ్యావసాయిక వ్యవస్థ అని, ఆర్టెల్ మాత్రమే ప్రస్తుతానికి ప్రధానమైనదని స్టాలిన్ ప్రకటించాడు. ఈ ఆర్టెల్స్ చివరకు కోల్కోజ్‌లు అయినాయి. 1934 జూన్‌లో ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వు ప్రకారం ప్రతి కోల్కోజ్ రైతు ఒక ఆవు, కొన్ని పందులు, మేకలు, కోళ్ళు, స్వంత ఆస్తిగా ఉంచుకొనడానికి వీలుపడింది. ఈవిధంగా (కోల్కోజ్‌లు) సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పడ్డాయి. రైతులు ఆస్తి హక్కు, భూమి హక్కు, సొంత కమతం లేని వ్యవసాయకూలీలు అయినారు.

సోవకోజ్ (ప్రభుత్వ క్షేత్రం) అనేది రష్యాలో అంతర్యుద్ధ కాలంలో ఏర్పడింది. భూస్వాములను నిర్మూలించి, వారి ఎస్టేట్లలో (వేలకొలది ఎకరాలలో) ప్రభుత్వ క్షేత్రాలను ఏర్పాటు చేశారు. సమష్టి వ్యవసాయానికి నమూనా కేంద్రాలుగాను, శాస్త్రీయ పద్ధతుల అనుసరణకు మార్గదర్శకంగాను, గ్రామాలలో ప్రభుత్వ "కార్మికుల" నాయకత్వం ఏర్పడడానికి, ప్రభుత్వానికి అవసరమైన వ్యవసాయపు సప్లయిలు సరానిని పొందడానికి వీనిని ఉద్దేశించారు. సుమారు వది సంవత్సరాల వరకు ఇవి ఆశించిన విధంగా పని చేయలేదు. వీనిలో రకరకాల మార్పులు చేశారు. కమతాల విస్తీర్ణం తగ్గించారు. పంటల రకాలు, పద్ధతులు మార్చారు. పశుగణాలను సమకూర్చడంలో కూడా మార్పులు చేశారు. అయినా లాభం లేకపోయింది. చివరకు ప్రభుత్వ క్షేత్రాలలోని భూములను సమష్టి క్షేత్రాలకు ఇవ్వడం సాగించారు. 1938 నాటికి ఈ మార్పులు పెద్దగా జరిగాయి. 1938 లో సగటున ప్రతి ప్రభుత్వ క్షేత్రంలోను 3130 హెక్టరుల పాలం, 330 మంది వ్యవసాయికులు ఉంటూ వచ్చారు. ఈ క్షేత్రాలు 1932 లో 4337 ఉండగా 1938 లో 3961 మాత్రమే ఉన్నాయి. క్రమంగా ఇవి వ్యవసాయ పరిశోధన క్షేత్రాలు, నమూనా క్షేత్రాలుగా మారిపోయాయి.

ఇక ఈ సమష్టి క్షేత్రాల (సోవకోజ్) వ్యత్యాసాలు నాలుగు ఉన్నాయి. (1) సోవకోజ్‌ల నిర్వహణలో ప్రభుత్వానిది తుది నిర్ణయం ఉంటుంది. నియామకాలు, ఏర్పాట్లు ప్రభుత్వ ఆదేశం ప్రకారం జరుగుతాయి. కాని కోల్కోజ్‌లో సభ్యులనుంచి ఎన్నికైన కార్యనిర్వాహకవర్గం ద్వారా జరుగుతాయి. కోల్కోజ్‌ల నియామకాలు, కార్యక్రమాలు ఎన్నికైన ప్రతినిధుల ద్వారా సాగుతాయి. (2) సోవకోజ్‌ను ప్రభుత్వం ఎక్కడైనా సరానిని నెలకొల్పవచ్చు. కాని, కోల్కోజ్ అలా కాదు. రైతులు "స్వచ్ఛందంగా" సహకార పద్ధతిని కోల్కోజ్ ఏర్పరచుకుంటారు. (3) సోవకోజ్ బడ్జెట్టులు ప్రభుత్వం నిర్ణయిస్తుంది. కోల్కోజ్‌లకు అలా కాదు. కొంతవరకు స్వయం నిర్ణయాధికారం, సరిపినితమైన స్వేచ్ఛ ఉంటుంది. (4) సోవకోజ్‌లో పని చేసేవారు, నివసించే ఇళ్లు, ఇతర గృహాలతో చేర్చి 1.25 ఎకరాల స్థలాన్ని కలిగిఉండవచ్చు. కోల్కోజ్‌లోని వారు ఇళ్ళు, గొడ్డు, దొడ్లు కాక 2.5 ఎకరాలను ప్రయివేటు తోటగా కలిగి ఉండవచ్చు. ఈ పనులు ప్రాథమిక నిర్ణయాల ప్రకారం మారుతూ ఉంటాయి. ఈ పనులకు కలిగిఉండడంలో కూడా వ్యత్యాసం ఉంది. కోల్కోజ్ రైతు ఇన తోటలో మిగులు పంటలు పండించి బయట అమ్ముకోవచ్చు. సోవకోజ్ రైతులు అలాంటి స్వేచ్ఛ ఉండదు.

ఈ రెండు రకాల వ్యవసాయ క్షేత్రాలలోను అస్తుల విభజన, బదాయం పంపిణీ, సామిక హోదాలలో కూడా లేదాలు ఉన్నాయి. సోవకోజ్‌లో ఉత్పత్తి సాధనాలు, పంటలు కూడా ప్రభుత్వానివే. కోల్కోజ్‌లో అది ఉ

సమైక్య అరబ్ సాయుధదళ నిర్మాణం: అమీర్ సర్వసేనాని

జోర్డాన్ జలాల మళ్లింపునకు ఇజ్రేల్ యత్నం ప్రతిఘటించేందుకు కృషి

కైరో, జనవరి 18: అరబ్ అధినాయక సమావేశం ఏర్పాటుచేసిన అఖిల అరబ్ సైనిక దళ సర్వాధినేతగా సంయుక్త అరబ్ రిపబ్లిక్ యుద్ధతంత్ర కార్యాలయాధ్యక్షుడు జనరల్ అలీఅమీర్ నియమితుడైనట్లు అరబ్‌లీగ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఖలెద్ హుస్సేనా గత రాత్రి యిర్కడి విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

జోర్డాన్ జలాలను మళ్లించడానికి ఇజ్రేల్ తన్నున్న ప్రయత్నాలను నిషేధించేందుకు ఆ దళం నిర్మింపబడిందని కూడా ఆయన పేర్కొన్నారు.

అధినాయక సమావేశంలో కుదిరిన సమాధానం సమష్టిరక్షణ ఒడంబడిక వంటిదని శ్రీ హుస్సేనా అన్నారు. అధినాయకసమావేశం పిల్లలతరపున సంబంధాలనుగురించిన "మేనూలు" లాంగిపోయినవని, అరబ్‌లీగ్ నిజమైన అరబ్ కప్పెడరేషన్ అయినదని అరుణ తెలియజేశారు.

కైరో సమావేశం నిర్ణయాల ఆధారంగా ఏమనుగుణిన పాలనా స్వయంగా రాజ్యాధినేతలు పరిపాలించడం విముక్తం చారి ప్రతీక ప్రతిపాదనలో ఒక కమిటీని ఏర్పాటు చేయ లో తు న్నట్లు శ్రీ హుస్సేనా చెప్పడించారు.

కైరో చర్చలలో కన్పిన సైద్ధాంతాలపై ప్రజలకు సమాధానమివ్వడానికి అయన నిరాకరించారు. అత్యవసరంగా తీసుకొనవలసి రాగల సైనికపు చర్యాన్నుగురించి ఆలోచించాలని మాత్రం ఆయన అన్నారు.

హాస్టాసీ, జాయాలో దేశం ఎగువపాయల జలాలను మళ్లించేందుకు, యార్మేక్‌కు లయపడకుండ నిర్మించేందుకు 62,50,000 స్టర్లింగ్ పౌండులో నిధిని కైరో వభవారు ఏర్పాటుచేశారు. నిర్మాణపూర్తికావడానికి 18 నెలలు పట్టవచ్చు నమోదుకున్నారు.

తటస్థరాజ్యాల ప్రతినిధులు ఎమోసభ గురించి కైరోసభలో సర్వేక్షించి చర్చించవలసిన అధినాయకుల ప్రకటనలు తటస్థరాజ్యాల అభిప్రాయాలను బలపరచినందుకు ఆ సమావేశానికి సముఖంగానే వున్నారని తలంచవచ్చు.

అరబ్ అధినాయక సమావేశం పిన్నటి ఘటనలు సమాప్తమైంది.

బుధవారం సమావేశానంతరం అరబ్ రాజ్యాల అధినేతలు ఒక ప్రకటన చేస్తూ జోర్డాన్ నదిజలాన్ని మళ్ళించడానికి ఇజ్రేల్ యత్నించడం అరబ్ జలాలపై దురాక్రమణ నిరవధికమేనని అన్నారు. పైగా విషయాలలో నేమి, సాంకేతిక విషయాలలో నేమి యూదు ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి కృతనిశ్చయులై వున్నట్లు విశదపరిచారు.

కైరో నిర్ణయాల అమలుకొస్తిరిని నిరోధ లోకం చేసేందుకై అరబ్ నాయకులు తిరిగి ఆగస్టులో లెబనాన్‌ద్రియాలో సమావేశానికి వస్తారు. ఇలోగా అరబ్‌రాజ్యాలు ఒకరి పట్ల మరొకరు శాంతి సుహృద్భావాలు లేదేయా ద్వారా, సన్నిహిత ద్వారా ప్రకటించారు. తమ మధ్యగల విభేదాలను పరిష్కరించేందుకు సభ్యులలోనే అగ్రనాయకులు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. పాలస్తీనా అరబ్‌ప్రజల భవిష్యత్, కార్యక్రమంగురించి కూడా నిర్ణయాలు జరిగినవి.

కలకత్తాలో ప్రశాంతత

కర్ఫ్యూ మరో రెండు గంటలు తగ్గింపు

కలకత్తా, జనవరి 18: కలకత్తాలోను, పరిసరాలలోను పరిస్థితి నేడుకూడా ప్రశాంతంగానే ఉన్నది. కలకత్తాలో ప్రశాంత వాతావరణం ఏర్పడి నేటికి రాత్రికి రోజు.

చిత్తాల్లోనూ కూడా ఎటువంటి అల్లర్లు జరిగినట్లు వార్తలు రాలేదు.

పరిస్థితి క్రమేపీ మెరుగవుతున్న దృష్ట్యా కలకత్తా పోలీస్ కమిషనర్ నగరంలో కర్ఫ్యూ వ్యవధిని మరో రెండుగంటలసేపు తగ్గించారు. కర్ఫ్యూను తాత్కాలిక పోలీసుస్టేషన్ ప్రాంతంలో మినహా మిగతా అన్నిప్రాంతాలలో రోజూ రాత్రి 7 గంటలనుండి ఉదయం 5 గంటల వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది. ఆ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో మాత్రం కర్ఫ్యూ రాత్రి 10 గంటలనుండి తెల్లవారు 5 గంటల వరకు ఉంటుంది.

ఎమ్. సి. సి. చే 1 పైసెట్‌కు 90

అహ్మదాబాద్, జనవరి 18: [illegible] ఎమ్. సి. సి. ప్రాజెక్టులో వేసిన (వేయబోయే) మొదటిదశ ఎగుమతి ఆర్డరు ఎమ్. సి. సి. ఒక పైసెట్‌కు 90 పైసలు గమించింది.

[illegible]

బియ్యం కంట్రోలు ధరలు

రోశయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 18: "ఆంధ్రప్రదేశ్ గణాంకసంస్థ సర్వేవల్ల 1964 బియ్యం పంట ఇంతకుముందు అంచనాకన్నా 34 లక్షల టన్నులుగాక 30 లక్షల టన్నులు మాత్రమే తేలింది. రాష్ట్రంలో అవసరాలు 26.5 టన్నులవరకు వుంటాయి. పోతే ఏ పరిస్థితులలోను మిగులు 3.5 లక్షల టన్నులను మించదు. ఇలాంటి స్థితిలో మొత్తము సరుకుసంతను పేకరించుటకు కేంద్రానికి నిలు కల్పించడము వాంఛనీయంగాదు" అని ఆంధ్రప్రదేశ్ రైతుసమాఖ్య సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య అన్నారు.

ఒక ప్రకటనలోనూ రోశయ్య ఇంకా ఇలా చెప్పారు: "కేంద్రప్రభుత్వము 1964 లో 2.5 లక్షల టన్నులను సేకరించాలని నిర్ణయించారు. 1963 తాలూకు బకాయి లక్ష టన్నులనుకూడా సేకరించాలనుకున్నారు. మద్రాస్, మధ్యప్రదేశ్‌ను వదిలేసి ఆంధ్రలో మాత్రము 1963 బకాయిసహా కేంద్రానికి ఆంధ్ర పట్టుదల రిందుకో అర్థమౌతుంది వుంది. మన ఉదారమే ఇందుకు కారణమేమో? 1964 పంటనుండి సేకరణ 2 లక్షల టన్నులకు దాటకుండా చూడాలని రాష్ట్రప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. లేకపోతే దేశానికి ధాన్యాగారమని పేరుమోసిన ఈ ప్రాంతము స్వరత అవసరాలకోసము దిల్లీముందు తలవంచవలసి వస్తుంది. ఆంధ్రకు సేకరించిన సరుకును రెండవసంట సమ్రేషణకు కమీషను ఆక్టోబరు నవంబరు రాష్ట్రంలోపే పంచవలసిందిగా రాష్ట్రప్రభుత్వము కేంద్రాన్ని కోరాలి.

1963 డిసెంబరు 19 నుండి లమల్లో వున్న ఆంధ్రప్రదేశ్ బియ్యంధరల కంట్రోలు పుల్లర్సు స్వేచ్ఛావ్యాపారాన్ని వదిలివేసి సేకరణకు మాత్రము పరిమితముచేయాలి. బియ్యం ప్రభుత్వానికి ఇచ్చినందువలన వచ్చే నష్టమును స్వేచ్ఛావ్యాపారముద్వారా పూడ్చుకొనుటకు అవకాశము ఇవ్వాలి. జనవరి 3 న మద్రాస్‌లో ఆహార సలహాసంఘానికి పోయి ఇచ్చినప్రకారము సేకరణ వెధకనుక్రింద బియ్యం ఇవ్వడము ప్రారంభించాము. చెమ్మగా వున్నాయని పేరుతో కోతలు ఎక్కువగా వున్నందున సరుకు ఇవ్వడానికి నిరుత్సాహముగా వుంటున్నది.

బియ్యంధరను బస్తాకు రు 3 లు పెంచే అవసరమున్నదని ఆహారమంత్రి చెప్పుతున్నందుకు చాలసంతోషము. కేంద్రము అంగీకరిస్తే మంచిదే ఎంతవరకు అంగీకరిస్తారో చూడాలి. నాకు మాత్రం కేంద్రము ఒక్కసారి బస్తాకు రు 3 లు పెచ్చిస్తుంది నిఅ ఏ పి ర చ దములేదు."



'యుగాదుల దినోత్సవం' సందర్భమున జరిగిన పోటీలలో నెగ్గినవారికి మంత్రి శ్రీ పి. కక్కన్ బహుమతులు పంచిపెట్టారు.

ఆఫ్రికలో తనపలుకుబడిని విస్తరించయత్నిస్తున్నచైన

అన్యాపదేశంగా దక్షిణాఫ్రికా అధ్యక్షుని ఆరోపణ; గట్టిచర్యలకు హెచ్చరిక

కేప్‌టౌన్, జనవరి 17: ఆఫ్రికాఖండంలో ఒక కమ్యూనిస్టువర్గం తన అధికారాన్ని పటిష్ఠపరచడానికి ప్రయత్నిస్తున్నదని, ఆ కమ్యూనిస్టువర్గం ఆటలు సాగకుండా దక్షిణాఫ్రికా దృఢమైన కోటగా నిర్మింపబడుతుందని అధ్యక్షుడు శ్రీ వాల్టెర్ స్పార్క్ పార్లమెంటులో చెప్పడి చేశారు.

ఆయన చైనాపేరు ఎత్తకపోయినప్పటికీ, ఆయన చైనాప్రధాన ప్రస్తుతం ఆఫ్రికన్ రాజ్యాలలో జరుపుతున్న వర్తనలను ఉద్దేశించినట్టు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

అధ్యక్షుడు ఇలా అన్నారు.

'పరిస్థితి ఖండానికి సంబంధించినంతవరకు, ముఖ్యంగా ఆఫ్రికాకు ఇంచుమించు క్రొత్త దైనకమ్యూనిస్టువర్గమొకటి ఈఖండంలో తన పలుకుబడిని, అధికారాన్ని విస్తరించడానికి ప్రయత్నిస్తున్న సూచనలు ఎక్కువవుతున్నవి. ప్రస్తుతం ఈ ఏడాది ప్రచ్ఛన్నయుద్ధం ఎక్కువ ప్రాముఖ్యతను వహించగలదు.

'అందువల్ల గతంలోకన్నా ఇప్పుడు ఆఫ్రికా ఖండంలోనికి కమ్యూనిజం వ్యాపించకుండా అడ్డగించే గట్టికోటగా దక్షిణాఫ్రికాను బలపరచవలసి ఉన్నది.'

ప్రభుత్వయొక్క వర్ణవివక్షతా విధానాన్ని విస్తరించటానికి, బలపరచటానికి మరికొన్ని శాసనాలు ప్రవేశపెట్టబడతాయని ఆయన సూచించారు. ఇందులో ఆర్థిక, 'పరిపాలన, సాంఘిక-ఆర్థిక అభివృద్ధి' కొరకు, శాసనాలు చేసే అధికారాలు కల మిశ్రమజాతుల సంఘం ఏర్పాటుకు బిల్లులు ప్రవేశపెట్టబడతాయని ఆయన చెప్పారు. అక్కడి బారతీయులకుకూడా జరగు సహాయాన్ని చేస్తామని తెల్పారు.

క్రిందటేడు జరిగిన అడిస్‌అబాబా ఆఫ్రికన్ అధినాయక సమావేశానికి అనుగుణంగా దక్షిణాఫ్రికాపై విమర్శలు ఈ ఏడాది ఎక్కువవుతాయని అయినప్పటికీ అని ప్రధాని హెన్రిక్ వెరోహోర్స్ ప్రభుత్వానికి ఎటువంటి అవరోధాన్ని కల్పించలేదని అధ్యక్షుడు చెప్పారు.

ఎవరెటువంటి జోక్యాలు చేసినా దక్షిణాఫ్రికా జాతి ఉనికినికాని దేశసమగ్రతనుకాని భాగం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగాలేదని అయన ప్రకటించారు.

బస్సుకాల్వలోపడి ఒకని మరణం

7 గురికి గాయాలు

హైదరాబాద్, జనవరి 18: గోదావరి జిల్లా, నేల్లూరుదగ్గర రాజోలి బండ్లపల్లి ప్రయాణీకులున్న ఎండిపోయిన కాలవలోపడినందున ఒకరు మరణించినట్లు, సుమారు 7 గురు గాయపడినట్లు ఇక్కడికి అందినవార్త మూలముద్వారా తెలుస్తున్నది.

త్రాగి సైకిలుమీద వస్తున్నవానిని తప్పించుటకుగాను డ్రయివరుబస్సును ఎడమవైపుకు, కుడివైపుకు త్రిప్పుటలో నేల్లూరు-గొల్లపూడి పథ్య బస్సు కాలవలో పడ్డట్టు అనిపించినదట్టా ద్వారా తెలుస్తోంది. ప్రమాదం జరిగిన తాలూకు ఈ బస్సు శాంతి లక్ష్మణుడుది నెడుతూవుండగా ఈ సంఘటన జరిగింది.

బస్సులోని 20 మంది ప్రయాణీకులలో 8 మంది గాయపడ్డారు. సైకిలు మీద వస్తున్నవ్యక్తి డ్రయివరు కూడా పిరిలో వున్నారు. గాయపడిన వారందరిని పిఠాపురం ఆస్పత్రిలో చేర్చారు. దరిమిలా గాయపడినవారిలో 6 గురిని కాకినాడ జనరల్ ఆస్పత్రికి తీసుకొనివెళ్ళారు. వారిలో ఒకరు చనిపోయాడు. డ్రయివరును అరెస్టు చేసి జామీనుమీద వదిలివేశారు.

పనామానుంచి అమెరికన్ ఉద్యోగుల ఉపసంహారం

పనామాసిటీ, జనవరి 17: పనామాలోని అమెరికా రాయబారి కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికి, ఇంటికి బయలుదేరి రావలసిందిగా ఉత్తర్వులు అందినట్లు, వారు ప్రయాణానికి సిద్ధమై పనామా కాలువ ప్రాంతంచేరుకున్నట్లు తెలియవస్తున్నది. పనామాలో పనిచేస్తున్న ఇతర అమెరికన్ ఉద్యోగులకు గూడా ఇట్టి ఉత్తర్వులే అందాయట.

సిబ్బంది నిష్క్రమణ

పనామానగరం, జనవరి 18: అమెరికా దౌత్య వ్యవహారాల నిరాకరుకు, తదితర సిబ్బంది ఈదేశం విడిచి వెళ్ళవలసిందిగా పనామా ప్రభుత్వం కోరింది.

వాషింగ్టన్‌లోని తన దౌత్య సిబ్బందిని ఉపసంహరించుకొంటున్నట్లు కూడా తెలియజేసింది. అక్కడి తన వ్యవహారాలను చూస్తూ వుండవలసిందిగా పనామా కోస్టారికాను కోరింది.

పనామా ఈ విధంగా చేస్తుందని ముందే గ్రహించి అమెరికా దౌత్యసిబ్బంది అంతా నిన్నటి నగరంవదిలి కాలువప్రాంతానికి చేరుకొన్నారు.

రాత్రి ఇక్కడ జరిగిన ఒకపెద్ద బహిరంగ సభలో అమెరికాను తీవ్రంగా తెగనాడుతూ ఉపన్యాసాలు జరిగాయి. అయితే సంఘటనలేమీ చోటుచేసుకోలేదు.

అమెరికా రాష్ట్రపతి శ్రీ హ్యారీ ట్రూమన్ మాత్రం ఇప్పటికీ వున్నారు. దౌత్యపరమైన సంబంధాలు తెంచివేసుకోవటంలేదని పనామా స్పష్టంచేసింది.

రైలునుండి అదృశ్యమైన నగదుపెట్టె తిరిగి దొరికిన వైనం

విజయవాడ, జనవరి 18: డిశంబర్ 8 వ తేదీరాత్రి పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలునుండి బోగీనుండి అదృశ్యమైన 'నగదు పెట్టె' నిన్న దొరికింది.

విజయవాడ, గుడివాడ స్టేషన్లమధ్య ఒక గుంతలో పడివుండగా పోలీసులు ఆ పెట్టెను స్వాధీనం చేసుకున్నారు. పెట్టెలో మేన తాళాలు వేసినట్లే వున్నవని పోలీసులు చెప్పారు.

ఈ పెట్టె గల్లంతు సందర్భంగా ఇంత వరకు ఇన్నాళ్లుగా లభించ నేదుకదా మైనది. సరకు సూర్ గారుపోలు పెషల్‌లోని రైల్వే స్టేషన్ లో టికెట్లను విక్రయించిన వచ్చిన డబ్బు, ఇతర సమస్త లాభాలు డబ్బు ఈ 'నగదు పెట్టె'లో వుండవచ్చని రైల్వే అధికారులు చెప్పినదాన్నిబట్టి తెలుస్తున్నది.

డిశంబర్ 8 వ తేదీ రాత్రి పూరి-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ రైలు విజయవాడకు రాగానే చూడగా గార్డు పెట్టెలోని 'నగదుపెట్టె' గల్లంతైనట్లు తెలిసింది.

ఫిజీకు హామీ

న్యూఢిల్లీ, జనవరి 17: భారతదేశానికి వచ్చి నాగరాష్ట్రం నాయకులతో చర్చలు జరపటానికిగాను ఫిజీ ప్రధానమంత్రి నిన్న వస్తానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని లండన్‌లోని భారత హైకమీషనర్ నాగ తిరుగు బాటు నాయకుడు ఫిజీకు మీభికంగా తెలియజేశారని విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పడినేశారు.

నాగరాష్ట్రం అధికారులు ఫిజీ భారతీకుడా రావలసినదే దీని నిర్ణయించుకున్నప్పుడు ఫిజీకు ప్రాథమికంగా హామీ యివ్వబడుతుందని ఆయన తెల్పారు.

బొంబాయి, జనవరి 17: జనవరి 20 నుంచి మహారాష్ట్రలో ఆదాత్య వినోబా పాద యాత్ర ఆరంభిస్తారు.

ప్రణాళికా సంఘంతో నియోగి విభేదాలు

రాజీనామాకు అసలుకారణం

న్యూఢిల్లీ, జనవరి 17: ప్లానింగ్ కమిషన్ తాలూకు రక్షణాధికార, నియోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ నియోగి ఆరోగ్య కారణాలవల్ల రాజీనామా ఇవ్వనేదని, ప్రణాళికా సంఘంతో సరిలుపచ్చి ఇచ్చారని తెలుస్తున్నది.

1963 సెప్టెంబరులోనే శ్రీ నియోగి తమ రాజీనామాను పంపించారట; దానిని ఈ నెల మొదట్లో ప్రధానమంత్రి ఆమోదించారట.

తన ఈ రాజీనామాను గురించి శ్రీ నియోగి త్వరలోనే ఒక ప్రకటన చేస్తారని తెలుస్తున్నది.

జకార్తాలో బ్రిటన్ ప్రతీకార ప్రదర్శనం

జకార్తా, జనవరి 18: సుమారు వెయ్యిమంది యువకులు, విద్యార్థులు నేడిక్కడ బ్రిటన్ రాయబారి ఇంటిముందు ప్రతీకార ప్రదర్శనం జరిపారు. దరిమిలా బ్రిటన్ కార్యసంబంధాలను తెంచివేసుకోవాలని ఇండోనేషియా ప్రభుత్వాన్ని కోరే ఒక విజ్ఞప్తిని అర్కడి వ్యవహార నిర్వాహకునికి చదివి వినిపించారు.

హాంగ్‌కాంగ్‌లో ఇండోనేషియా యాత్రా నౌకలను రెండింటిని నిలిపివేసినదానికి ప్రతికూలంగా ఈ ప్రదర్శనం జరిగింది.

ఏకకాలంలో సమితుల పంచాయితీల అధ్యక్ష ఎన్నికలు

ప్రభుత్వానికి పి. సి. సి. కార్యవర్గం విజ్ఞప్తి

('ఆంధ్రపత్రిక' వరదిని)

హైదరాబాదు, జనవరి 18: పంచాయతీల, పంచాయతీ సమితుల అధ్యక్షుల ఎన్నికలు ఏకకాలంలో జరిగేట్లు చూడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం నేటి ఉదయం ఇక్కడి శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షతను సమావేశమై నిర్ణయించింది.

పంచాయతీ సభ్యులు ముందు పంచాయతీ అధ్యక్షులను ఎన్నుకొనటం, ఆ తరువాత ఆ ప్రాంతంలోని పంచాయతీ అధ్యక్షులందరూ కలిసి, పంచాయతీ సమితి అధ్యక్షుణ్ణి ఎన్నుకొనటం ప్రస్తుతం అమలులో ఉన్న పద్ధతి దీనివల్ల అసౌకర్యం ప్రోత్సాహకులు అవుతోనుకుంటున్నారు. పంచాయతీల సభ్యులందరూ కలిసి, తమ తమ పంచాయతీలకు, సమితికి ఏకకాలంలో అధ్యక్షులను ఎన్నుకోవటం జరిగితే అనేకితికి, లేదా దురాచారాలకు దారావు అవకాశమే ఉండదని కూడా భావిస్తున్నారు.

రాష్ట్రంలో పంచాయతీ సమితులను పునర్వ్యవస్థీకరించాలన్న ప్రతిపాదనను కూడా కార్యవర్గం పరిశీలించింది. (ఈ వ్యవహారం (ప్రస్తుతం ఎం. పి. పాయ్ సంఘం పరిశీలనలో ఉంది) ప్రస్తుతం రాష్ట్రంలోఉన్న 447 సమితులు స్థానే, పునర్వ్యవస్థీకరణానంతరం సుమారు 300 సమితులు ఉండేట్లు చూడవలసిందిగా ప్రభుత్వానికి సిఫారుచేయాలని నిర్ణయించింది.

కార్యవర్గ సమావేశంలో ఈ సమస్యలన్నిటి ఎం. చెన్నారెడ్డి, శ్రీ పి. టి. రాజు ప్రసంగించారని. కార్యవర్గ సభ్యులు మొత్తం మీద పైకి రెండు ప్రతిపాదనలు ఎక్కువగా సూచించారని తెలుస్తోంది.

అర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికల మంత్రి డా. ఎం. చెన్నారెడ్డి, రవాణామంత్రి శ్రీ టి. పి. సుబ్బయ్యగారి (ప్రభుత్వం సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ ఎం. పి. కృష్ణప్ప కూడా సమావేశానికి వచ్చారు.

చెన్నై, జనవరి 18: దక్షిణప్రాంతీయ బజాజ్, అనుబంధ ఫలితాన్ని కార్యదర్శి కార్యవర్గపు సమావేశములో రు 2.50 లక్షలు పెట్టుడి చెయ్యాలని మద్రాసు ప్రభుత్వమువారు నిర్ణయించారు.

భారత్‌లో అమెరికా రైతుల పర్యటన

ఢిల్లీకి 14 మంది రాక

న్యూఢిల్లీ, జనవరి 17: భారతదేశంలో రెండు మాసాలపాటు పర్యటించే నిమిత్తం అమెరికానుంచి 14 మంది రైతు ప్రముఖులు నేడు ఢిల్లీకి వచ్చారు.

వీరు మనదేశంలో తొమ్మిది రాష్ట్రాలలో పర్యటించి, మన వ్యవసాయ పద్ధతులను, గ్రామీణుల జీవన విధానాన్ని, వ్యవసాయ, పారిశ్రామిక, సాంఘిక రంగాలలో మనదేశం సాధిస్తున్న ప్రగతి పరిశీలిస్తారు. కొన్ని చోట్ల వీరు మనరైతులతో కలసి ఉంటారు.

భారత, అమెరికా దేశాలకుచెందిన రైతులు ఒకరిదేశంలో ఒకరు పర్యటించే నిమిత్తం తలపెట్టిన ఐదేళ్ల పథకంక్రింద వీరు మనదేశానికి వచ్చారు. దరిమిలా వీరు మనదేశానికి వచ్చారు. ఈ పథకాన్ని భారత కృషిక్ సమాజ్, అమెరికా రైతులు, ప్రపంచ వ్యవహారాలసంస్థ సమిష్టిగా రూపొందించాయి.

1959 నుంచి ఇంతవరకూ అమెరికా నుంచి ఇలాంటి బృందాలు నాలుగువచ్చాయి. మనదేశంనుంచి రెండు బృందాలు అమెరికా వెళ్ళాయి.

నాగపూర్‌లో సమ్మె విరమణ

నాగపూర్, జనవరి 18: మహారాష్ట్రి రోడ్డురవాణా సంస్థ పనివారు ఇక్కడ ప్రారంభించిన సమ్మెను నేడు విరమించారు. ఉద్యోగం నుంచి తొలగింపబడిన కండక్టర్ గూడా నిరాహారదీక్షను విరమించాడు.

అతను కోరినట్లు 21 రోజుల జీతాన్ని చెల్లించడానికి అధికారులు ఆమోదించారు.

పై అధికారులకు అప్పీలుచేసుకోడానికి గూడా అంగీకరించారు.

ఎథియోపియాలో సోమాలీ బందిపోట్లు

అడిస్ అబాబా, జనవరి 18: ఎథియోపియా భూభాగంలో జరిగిన ఒక సర్వఖలో ఎథియోపియా రక్షణ బలం సైనికులు 26 మంది సోమాలీ బందిపోట్లను హతంచేశారు. 23 మందిని పట్టుకున్నారు. ఈ పోరాటంలో ఒక సైనికుడు, కొంత మంది గుండు సామాగ్రిగూడా ఎథియోపియావారు అయినారు.

భారత దేశంలో జర్మన్ పెట్టుబడి

ప్రోత్సాహ కల్పనకు బాన్ సంసిద్ధత

న్యూఢిల్లీ, జనవరి 17: భారత్‌వంటి అభివృద్ధి చెందే దేశాలలో పశ్చిమ జర్మన్ పెట్టుబడుల వృద్ధికి పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ఇవ్వజూపిన ఆర్థిక సాకర్యాలు, మూలధనానికి హామీ, పన్నుమినహాయింపు వి షయాలలో ప్రోత్సాహకరమైన మినహాయింపులు, మొదలగు వివరాలు నేడు తెలిసినవి.

'అభివృద్ధి — సహాయపు పన్నుల శాసనం' ఒకటి పశ్చిమజర్మన్ ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిందని భారతీయ పెట్టుబడుల కేంద్రం సభ్యులారు తెలియజేశారు. ఈయన ఆదేశం శాసనధ్యక్షుని వద్ద అశాభావంతో తిరిగి వచ్చారు. ఈ శాసనంప్రకారం పెట్టుబడి సరుకులలో పెట్టిన మూలధనంపై 15 శాతం డిప్రిషియేషన్ ఇస్తారు. ఇదిగాక మిగిలినదానిపై 'యాక్సిలరేటెడ్ డిప్రిషియేషన్' 50 శాతం ఆదేశ్యవరకు ఇస్తారు. అదివరకు అరేళ్ళలో ఈ మొత్తాన్ని పన్నురూపంగా తిరిగి చెల్లించాలి.

ఒకవేళ విదేశమైనా జాతీయంచేస్తే పరిహారం ఎంత, ఎలాగ, చెల్లించాలి? అనే అలజడి ప్రస్తుతం భారత్-పశ్చిమజర్మనీ ప్రభుత్వాలు చర్చ సాగిస్తున్నాయి.

'కీలోబ్' అనేచోట ఒక అభివృద్ధి సంస్థ ఏర్పాటయింది. విదేశాలలో పెట్టుబడులు పెట్టడంలో జర్మన్లకు ఇది దీర్ఘకాలిక ద్రవ్య సహాయం చేస్తుంది. ఇది పూర్తిగా ప్రభుత్వ నిధులతో నడుస్తున్నది. ఇప్పటివరకు 750 లక్షల 'డ్యూస్ మార్కులు' ప్రత్యేకం ఈ సహాయ కార్యక్రమంక్రింద రాబట్టింది.

ఢిల్లీలో పోలీసు ప్రదర్శనలు

కొత్తరకం నాగలి

కేంద్ర ట్రాక్టర్ శిక్షణ సంస్థచే తయారీ

న్యూఢిల్లీ, జనవరి 17: చిన్న కమతాలలో ఆకరకాల వ్యవసాయపనులకు ఉపయోగపడే ఏడు హార్స్ పవర్ నాగలి కొరకటి మధ్యప్రదేశ్‌లోని బుద్ధివద్దగల కేంద్ర ట్రాక్టర్ శిక్షణ, పరీక్షా కేంద్రం తయారుచేసింది. ఇది నీటిని "పంప్" చెయ్యడానికి, ధాన్యాన్ని తూర్చాలబట్టడానికి అదికంగా వ్యవసాయ పనులకు కూడా ఉపయోగపడుతుంది.

దేశంలో జనవదానికి పిల్లిన ఈ నాగలి ఖరీదు సుమారు రు 2 వేలు ఉంటుందని అంచనావేశారట్టు. అధికారిత్యా చెబుతున్న పత్రికా ప్రకటన తెల్పుతోంది. ఇది పెట్రోలుతోగాని లేదా కిరోసిన్‌తోగాని పనిచేస్తుంది. నూనె ఖర్చు చాలా తక్కువ. దీనిని పొలంలో ఎనిమిదిగంటలు ఉపయోగిస్తే సుమారు మూడుగాలన్ల చమురు ఖర్చు అవుతుంది. ఇందులో ఉన్న ఇంజను, ఇతరభాగాలు మన దేశంలో తయారైనవి.

భారత్‌పై దెప్పివీ విమర్శ

పాకిస్తాన్‌కు కెన్యా ప్రభుత్వ అధిక్షేపణ

న్యూఢిల్లీ, జనవరి 17: గత వారం న్యైరోబిలో జరిగిన స్వాతంత్ర్యోత్సవాలకు హాజరైన పాకిస్తానీ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ దెప్పాలీ భారతదేశాన్ని దుయ్యబడుతూ విలేకరుల గోష్ఠిలో చేసిన ప్రసంగంపట్ల కెన్యా ప్రభుత్వం, పాకిస్తాన్ ప్రభుత్వానికి తన అందోళన వ్యక్తం చేసింది.

శ్రీ దెప్పాలీ చేసిన వ్యాఖ్యలకు అధికారిక తెల్పుతూ, భారత ప్రభుత్వం పంపిన పత్రానికి సమాధానంగా కెన్యా ప్రభుత్వం, ఈ విషయం న్యూఢిల్లీకి తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

అధ్యక్షులుగా డా॥ గోపాల రెడ్డి ఎన్నిక

హైదరాబాద్, జనవరి 18: మాజీ కేంద్ర సమాచార, ప్రసారమంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నేటి సాయంత్రము నికగ్రేసుమూగా ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షులుగా ఎన్నికైనారు.

డాక్టరు గోపాలరెడ్డి పేరును శ్రీ దంటు భాస్కరరావు ప్రతిపాదించారు. శ్రీ త్రిపురనేని వెంకటేశ్వరరావు బలపర్చారు. శ్రీయుతులు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, బోయి భీమన్న శ్రీమతి ఉటుకూరి లక్ష్మీకాంతమ్మ ఇంకా అనేకమంది ఈ ప్రతిపాదనను సమర్థించారు.

అకాడమీ సర్వసభ్యులు ఇవాళ మధ్యాహ్నం సారస్వతపరిషత్ మందిరంలో సమావేశమైంది.

అధ్యక్షుని ఎన్నిక అయిన తరువాత సర్వసభ్య సమిదలి ఉపాధ్యక్షునిని, కార్యవర్గము నకు 11 మంది సభ్యులను నియమించే అధికారమును ఆయనకు ఇచ్చారు. కోశాధికారిని ప్రభుత్వము నియమిస్తుంది. నూతన కార్యవర్గము తమలో ఒకరిని కార్యదర్శిగా ఎన్నుకుంటారు.

కార్యవర్గ సభ్యులపేర్లను కొద్దిరోజుల్లో ప్రకటిస్తామని డా. గోపాలరెడ్డి చెప్పారు.

ప్రారంభములో కార్యవర్గం కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు సమర్పించిన నివేదికను పరిశీలించారు.

సమితికి బకాయిలు: రష్యాది పెద్దమొత్తం

నవక్రాజ్యసమితి, జనవరి 18: 1963 సంవత్సరాంతం నాటికి సమితికి సభ్యరాజ్యాలు 15 కోట్ల డాలర్లదాకా బకాయి పడి వున్నట్లు ప్రకటించబడింది. రష్యా పెద్ద బకాయిదారుగా తయారైంది. ఈ దేశం సమితికి అన్నిభాగాలకింద దాదాపు 580 లక్షల డాలర్ల పైచిలుకు ఇవ్వతేవుంది.

బోనస్‌నకు పంచే పద్ధతి

కమీషన్ నిర్ణయాలు

న్యూఢిల్లీ, జనవరి 18: అయితే, లాభనష్టాల ప్రసక్తి లేకుండా ప్రతి సంస్థా కొంత కనీసపు మొత్తాన్ని తప్పకుండా బోనస్‌గా ఇవ్వాలని బోనస్ కమీషన్ సిఫార్సు చేసినట్లు తెలిసింది. ఈ కమీషన్ఇట్లా ఇచ్చే మొత్తం, జీతం కడుపుభత్యం కలిపినలుకువచ్చే మొత్తంలో 4 శాతంగానీ, రూ. 40/-లు గానీ, ఏది ఎక్కువ అయితే అది, వుండాలని కమీషన్ అభిప్రాయపడిందిట. ఇట్లాగైనాసరే లుకు వచ్చే మొత్తంలో 20 శాతానికి మించి వుండరాదని బోనస్‌కు ఒకగరిష్ఠ పరిమితిని కూడా కమీషన్ సూచించిందిట.

బోనస్ కమీషన్ ఏర్పడి 25 మాసాలు అయింది. నేటి రోజు ఈ కమీషన్ 'నివేదిక' తయారుచేసిన నివేదికపై చేర్పాట్లు చేయబోతున్నట్లు తెలిసింది. ఇప్పటికే తెలుసున్నదాన్నిబట్టి కొన్ని సంవత్సరాలుగా లిమిటెడ్ కార్మికులకు, సమ్మెలకు, మూసివేతలకు కారణమైన బోనస్‌సమస్య 'ప్రశాంతి'నియంగా పరిష్కరించబడిన ప్రత్యేకత 1964 వ సంవత్సరానికి దక్కగలదని అనిపిస్తున్నది.

బోనస్‌గా ఇవ్వదగు మొత్తాన్ని మదింపు చేసేందుకుగాను మొత్తం లాభాన్ని లెక్కకట్టటానికి కమీషన్ చేసిన సూచనలు ప్రశంసార్హంగావున్నాయి. లాభనష్టాల కాతాలో కనిపించే నికరలాభానికి ఈ దిగువ వద్దులు కలపాలి: (1) ప్రత్యక్షపన్నులకు చేటాయించినమొత్తం (2) అరుగు తరుగునిధి, (3) అభివృద

ఉపప్రధాని పదవిని పునరుద్ధరించరట!

శాస్త్రికి మామూలు మంత్రిపదవే: విదేశాంగ శాఖను ఎవరికిస్తారని ఊహాగానాలు

న్యూఢిల్లీ, జన 18: శ్రీలాల్‌బహదూర్ శాస్త్రిని కేంద్రమంత్రివర్గంలోకి తెచ్చినా, ఆయన్ను ఉపప్రధానిగా వ్యవహరించరని, మామూలు మంత్రిగా వుంచి లోక్‌సభలో శ్రీ నెహ్రూ నిర్వహించవలసిన కార్యభారంలో కొంత ఆయనకు అప్పగిస్తారని తెలియవస్తున్నది.

ఇప్పుడు ఖాళీగా కేంద్రంలో ఉన్నట్లుగా ఉపప్రధాని వ్యవస్థ కొనసాగించరు. ఆయన ప్రధాని పదవిని పునరుద్ధరించడం జరగదని కొందరు అంటున్నారు.

అసలు శ్రీ శాస్త్రి మంత్రివర్గంలోకి రావడానికి సంకోచిస్తున్నారని, కామరాజ్ పథకం అంతను దాటడం మంచిదికాదని ఆయన భావిస్తున్నారని కొందరు చెబుతున్నారు.

అయితే శ్రీ నెహ్రూకు ఉపప్రధాని తగ్గించడం ముఖ్యం. గనుక ఆయన మంత్రివర్గంలో ప్రవేశించక తప్పదనిగూడా అంటున్నారు.

శ్రీ నెహ్రూ నవంబరు రెండవ వారంలో డాక్టర్లు గట్టిగా పనిచేయవద్దని చెప్పినట్లు తెలుస్తున్నది.

విదేశాంగశాఖ ఎవరికి

ఇప్పుడు ఈ సందర్భంలో అసలు చిక్కంతా విదేశాంగశాఖను ఎవరు చూస్తారు? ఎవరు అశాఖను నిర్వహించడానికి సమర్థులు అన్న ప్రశ్నను లేవ్రడం దగ్గర వస్తున్నది. సహజ వ్యవహారంలో శ్రీ శాస్త్రి తన చాకచక్యాన్ని చూపించినా, విదేశాంగ వ్యవహారాలను చూడటం ఆయన కోసలచేసిన వ్యవహారం కాదు.

శ్రీ టి. టి. కృష్ణమాచారి ఇందుకు తగిన వ్యక్తి; ఆయనకు ఈ శాఖను అప్పగించడం మంచిదన్న ప్రచారం గూడా ఇక్కడ సాగుతోంది. ఇప్పుడు శ్రీ నెహ్రూ సుస్తీతో ఆయనే ఈ శాఖ సంగతులు చూస్తున్నారు గూడాను.

అయితే, ఆ అర్థికశాఖను, ఈ విదేశాంగ శాఖను శ్రీ టి. టి. కే. నిర్వహించగలరా? అన్న ప్రశ్నవుంది. ఇందుకు ప్రత్యుత్తరంగా కొన్ని వర్గాలవారు శ్రీ దేశముఖ్‌ను తిరిగి మంత్రి మండలిలోకి తీసుకుని, ఆయనకు అర్థికశాఖను అప్పగిస్తే, ఈ చిక్కు విడుతుందని సూచిస్తున్నారు.

శ్రీ టి. టి. కేకు గనుక విదేశాంగ శాఖనుఇస్తే, విదేశాంగ విధానం పాశ్చాత్య రాజ్యాలవైపుకు మొగ్గు చూపించవచ్చు, అది అట్లా జరగడం ఇష్టంలేనట్లు శ్రీమతి ఇందిరాగాంధీకి తెచ్చి, ఆమెకు ఈ శాఖను అప్పగిస్తే, బాగుంటుందని సూచిస్తున్నారు.

ఆమెకు ఈ పదవినిఇస్తే ఇబ్బంది వుండదని, ఆమె సమర్థంగా ఈ శాఖను నిర్వహిస్తుందని చెప్పడానికి ఈ మధ్య ఆఫ్రికాలో ఆమె సాగించిన యాత్రను, భువనేశ్వర్‌లో కాంగ్రెసు విదేశాంగ తీర్మానాన్ని నిర్వహించిన పద్ధతిని ఉపపత్తులుగా చూస్తున్నారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌కు విదేశాంగశాఖను అప్పగించడం బాగుంటుందని మరికొందరు సూచిస్తున్నారు.

ఇట్లా ఈ ఊహాగానాలలో ఢిల్లీ ఒట్టుడికి నట్టుగా అయిపోతోంది. దీనికి జవాబిస్తి ఎప్పుడో ఇంకా తెలియరావడంలేదు. భువనేశ్వర్ తర్వాత వెంటనే నికరం కావచ్చునను కున్న మంత్రివర్గం మార్పులు ఇంకరరకు నికరంకాలేదు. ఇట్లాంటి వ్యవహారం తేలవచ్చు ననుకుంటున్నారు. (ఐ. పి. ఏ.)

పాకిస్తాన్ పట్ల భారత్ నూతనవైఖరి

ప్రపంచంలో సదభిప్రాయం ఏర్పడే దీలు

న్యూఢిల్లీ, జనవరి 18: పాకిస్తాన్‌పట్ల భారత్ కొత్తగా అనుసరిస్తున్న విధానంవల్ల ఈ ఉపఖండంలోనే కాక, ప్రపంచంలోనే సదభిప్రాయం ఏర్పడే వీలుంటుంది.

ఉపఖండంలో ఉద్రిక్తతలు సమసిపోవడానికి చేయాల్సిన ప్రయత్నాలు, శాంతి పురస్కరించబడటంలోపాటు, పాశ్చాత్య రాజ్యాలు, ముఖ్యంగా అమెరికా, పాకిస్తాన్ విషయంలో భారత్ ఎంత జాగ్రత్తగా వ్యవహరిస్తున్నదీ, అర్థంచేసుకుని కొంతమేరకు మారి పోవడానికి దారితీస్తుంది. పాకిస్తాన్ [illegible] దించేందుకు భారత్ [illegible] సదస్సులు [illegible] పరిష్కరించేందుకు [illegible] పరస్పరం [illegible] ఉపయోగపడగలదని ఆశిస్తున్నాం" అని కూడా శ్రీ ఫిజో అన్నారు.

నాగభూమి భవిష్యత్తు గురించి నాగ ప్రభుత్వనాయకులతో సంప్రదింపులకు భారత దేశం వెళ్లేందుకు, తన ప్రయాణం గురించి భారతప్రభుత్వ హామీకోసం ఎదురు చూస్తున్నానని, ఆ హామీ రాగానే షిలాంగ్ వెడతానని ఆయన అన్నారు.

కొహిమాలోని సంబంధాలు మెరుగుపడ్డాయని తమ్మటం నిలబడ్డారని, రెవరెండ్ మైకెల్‌స్కాట్‌లో మాట్లాడినట్లు నాలో కూడా మాట్లాడటానికి శ్రీ నెహ్రూ ఆంగీకరించి నట్లయితే, ఎప్పుడో గౌరవప్రదమైన పరిష్కారం కుదిరిఉండేదని, ఇప్పటికీకూడా ఈ సమస్య గౌరవప్రదంగా పరిష్కారం కాగలదనే ఆశిస్తున్నామని అన్నారు.



కేంద్ర రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గౌరవార్థము విజయవాడ్డి యజయాని శ్రీ కె. మాలకొండయ్య శనివారం 7 వ తేదీన సుంగంబాకము తిరుమూర్తినగర్‌లో విందుచేశారు. నగరములోని ఆంధ్ర ప్రముఖులు అనేకమంది హాజరయ్యారు.

పంచాయతీ సమితి అధ్యక్షుని ఎన్నికలు

పి. సి. సి. కార్యవర్గం సూచనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 19: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుమండలి నిన్న గాంధీభవన్‌లో సమావేశమై పంచాయతీ సమితులలోని అధ్యక్షుల ఎన్నిక నిర్వహణలో పాటించవలసిన కనీస నియమాలను పరిశీలించి తగు సూచనలు చేయవలసి సిఫారుచేస్తూ తీర్మానించినది.

సమావేశానికి పి. సి. సి. అధ్యక్షులు శ్రీ గోటిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ప్రదేశ్ కాంగ్రెసు కార్యాలయం విడుదల చేసిన ఒక స్వతంత్రప్రకటన ప్రకారము కార్యవర్గం ఈ క్రింది సూచనలు చేసినదని వివరించబడింది.

పంచాయతీసమితి అధ్యక్ష, ఉపాధ్యక్షపదవికి పోటీచేయుటకు ఆ సమితి ప్రతిపాదనకు అధికారం కల్పింపబడవలెను.

ఈ అధ్యక్ష, ఉపాధ్యక్షులను కేవలం పంచాయతీఅధ్యక్షులుమాత్రమేకాక పంచాయతీ సభ్యులందరును ఎన్నుకొనునట్లు పద్ధతి ప్రవేశపెట్టబడవలెను.

పంచాయతీ అధ్యక్షుని ఎన్నుకొను లేదినే జిల్లాపరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగూడా ఎన్నుకొనుపద్ధతి ప్రవేశపెట్టబడవలెను.

(ప్రస్తుతము మనరాష్ట్రంలోవున్న 448 బ్లాకులను దాదాపు 300 బ్లాకులకు తగ్గించుటకును, ప్రస్తుతంవున్న 187 రాలాకా కేంద్రాలను బ్లాకు కేంద్రాలుగా పుంచుతూ మిగిలిన బ్లాకులను ఉత్తరోత్తరా తాలూకా కేంద్రాలుగా మార్చుటద్వారా రిసిన్యూబ్లాక్ పరిపాలనలో సమన్వయ విధానమును సాధించుటకు చర్యలు తీసుకొనవలెను.

కొరియా రిపబ్లిక్ వాణిజ్య ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, జనవరి 18: కొరియా రిపబ్లిక్‌లాలకు ముగ్గురు ప్రతినిధులుగల వాణిజ్య ప్రతినిధివర్గం, వాణిజ్యశాఖ సహాయ మంత్రి శ్రీ చుల్‌సింగ్‌రీ నాయకత్వాన ఈ ఉదయం ఢిల్లీ వచ్చింది.

వీరు భారతప్రభుత్వంతో సంప్రదింపులు జరిపే ఒక వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంటారు. పారిశ్రామికరంగంలో ఆర్థికరంగంలోను పరస్పర సహకారం గురించి కూడా మాట్లాడుతారు.

భారత, అంతర్జాతీయ వాణిజ్యశాఖ సంయుక్త కార్యదర్శి నాయకత్వాన, భారత ప్రతినిధివర్గం ఈ చర్చలలో పాల్గొంటుంది.

మాస్కోనుంచి ఆఫ్రికన్ విద్యార్థుల నిష్క్రమణ

ఘనా విద్యార్థి మృతిపట్ల రష్యా వైఖరికి నిరసన

మాస్కో, జనవరి 18: తమ కోర్కె పూర్తి చేయకుండానే ఇటీవల సుమారు 10 మంది ఆఫ్రికన్ విద్యార్థులు ఇక్కడి పాట్రిస్ లుమంబా ఫ్రెండ్‌షిప్ విశ్వవిద్యాలయాన్ని విడిచిపెట్టారని నేడు డౌత్యవర్గాలు, విద్యార్థివర్గాలద్వారా వెల్లడయింది.

ఒక విద్యార్థి తాను చదువుతున్న కోర్సును మధ్యలో వదిలిపెట్టి త్వరలో వెళ్లిపోవాలనుకుంటున్నట్టు వెల్లడిచేశాడు. విశ్వవిద్యాలయంలో మరికొంతమంది ఆఫ్రికన్ విద్యార్థులు ఉన్నారని వారు తమంతట తాము వెళ్ళకపోతే బర్తరఫ్ చేయబడతారని ఆ విద్యార్థి చెప్పాడు.

మాస్కోను విడిచిపెట్టిన విద్యార్థులు గత డిశంబరు 18 వ తేదీన వందలాది మంది ఆఫ్రికన్ విద్యార్థులు రెడ్‌స్క్వేర్ వద్ద ప్రదర్శన జరపగా రష్యా ప్రదర్శించిన వైఖరిని చూసి అసంతృప్తిని వెలిబుచ్చారని తెలుస్తున్నది.

ఘనా విద్యార్థి మృతిని గురించి పూర్తిగా దర్యాప్తు జరిపించాలని, రష్యన్లు ఆఫ్రికన్లను హింసలు పెట్టకుండా నిరోధించడానికి గట్టి పోలీసు చర్యలను తీసుకోవాలని ఆఫ్రికన్ విద్యార్థులు కోరుతున్నారు.

ఈ విశ్వ విద్యాలయంలో సుమారు 600 మంది ఆఫ్రికన్లు చదువుకుంటున్నారు. రష్యన్ విశ్వ విద్యాలయంనుండి పశ్చిమ విశ్వవిద్యాలయాలకు మార్చుకోవటానికి తమకు అవకాశం ఉంటుందా అని చెక్కుమంది ఆఫ్రికన్లు దర్యాప్తులు చేసినట్టు పశ్చిమ దౌత్య వర్గాధికారులు ఇటీవల వెల్లడి చేశారు.

నూస్కాను విడిచిపెట్టిన విద్యార్థులలో చాలామంది సియర్రాలియోన్‌కు చెందినవారని, ఒకరు ఘనా, మరొకరు మారీషే చెందినవారని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. వారిలో కొందరు పశ్చిమ బెర్లిన్ లేక పశ్చిమ జర్మనీ విశ్వవిద్యాలయాల్లో చేరే ఉద్దేశంతో బెర్లిన్ వెళ్ళారని వారు చెప్పారు.

గత 48 గంటల్లో చెక్కుమంది ఆఫ్రికన్ విద్యార్థులు మాస్కోనుండి రైల్లో పశ్చిమ బెర్లిన్‌కు వచ్చారని నేడు పోలీసులు చెప్పినట్టు బెర్లిన్‌నుండి వార్త వచ్చింది. ఖచ్చితంగా ఎంత మందివచ్చినదీ తెలియరాలేదు.

ఆ విద్యార్థులను రష్యా వెళ్లగొట్టిందనే వార్తలను ధృవపరిచే ఆధారంలేదు. నిన్న ఇక్కడకు చేరుకున్న ఇద్దరు కాంగో విద్యార్థులు రష్యాలో రకు జీవితం దుర్భరమైపోయినందుచే రష్యాను విడిచిపెట్టి వచ్చామనిచెప్పారు. నిన్నరాత్రి వారిద్దరు బెర్లిన్‌నుండి బ్రసెల్స్‌కు బయల్దేరారు.

నాగభూమిలో ఎన్నికలు

అధికారపక్షానికి మెజారిటీ

కొహిమా, జనవరి 18: నాగభూమిలో ఇటీవల జరిగిన ఎన్నికలలో ఇంచుమించుగా 43 స్థానాల ఎన్నికల ఫలితాలు తెలిశాయి. వీటిలో 30 స్థానాలు అధికారపక్షానికి, 11 స్థానాలు డెమొక్రాటిక్ పక్షానికి, రెండుస్థానాలు స్వతంత్రులకు లభించాయి.

ఇంకో మూడుస్థానాల ఫలితాలు తెలియవలసి ఉంది.

ఉపనయనములు

వరంగల్లు, జనవరి 18: శ్రీ మాడభూషణం శ్రీనివాస్ దాసులు (ఆంధ్రజ్యోతి నిలేఖరి) గారి ప్రథమ పుత్రుడు చి. రాజగోపాలదాసుల్ను, శ్రీ వెంకటపరిసింహదాసులు గారి జ్యేష్ఠ పుత్రుడు చి. జనార్దనదాసులకు 17 వ తేదీన ఉపనయనములు జరిగాయి. బంధుమిత్రులు అనేక మందివచ్చి నటువంటి ఆశీర్వదించారు.

నాగులకు పాకిస్తాన్ బహిరంగ మద్దతు

నాగవిద్రోహ నాయకుడు ఫిజో అభ్యర్థన

కరాచి, జనవరి 18: పాకిస్తాన్ ప్రభుత్వం బహిరంగంగా 'నాగులకు' తమ మద్దతుప్రకటించాలని నాగా విద్రోహనాయకుడు శ్రీ ఫిజో విజ్ఞప్తిచేశారు.

పాకిస్తాన్ ఆబ్జర్వర్ న్యూస్ ఏజెన్సీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ ఫిజో ఈ అభ్యర్థన చేశారు. ఈ ఇంటర్వ్యూ వివరాలు ఇక్కడ ప్రచురించిన విస్తృతంగా ప్రచురించాయి.

"నిజముగా ఆలోచించే యావన్మంది మాకు సహాయపడగలరని ఆశిస్తున్నాం" అని కూడా శ్రీ ఫిజో అన్నారు.

నాగభూమి భవిష్యత్తు గురించి నాగ ప్రభుత్వనాయకులతో సంప్రదింపులకు భారత దేశం వెళ్లేందుకు, తన ప్రయాణం గురించి భారతప్రభుత్వ హామీకోసం ఎదురు చూస్తున్నానని, ఆ హామీ రాగానే షిలాంగ్ వెడతానని ఆయన అన్నారు.

కొహిమాలోని సంబంధాలు మెరుగుపడ్డాయని తమ్మటం నిలబడ్డారని, రెవరెండ్ మైకెల్‌స్కాట్‌లో మాట్లాడినట్లు నాలో కూడా మాట్లాడటానికి శ్రీ నెహ్రూ అంగీకరించి నట్లయితే, ఎప్పుడో గౌరవప్రదమైన పరిష్కారం కుదిరిఉండేదని, ఇప్పటికీకూడా ఈ సమస్య గౌరవప్రదంగా పరిష్కారం కాగలదనే ఆశిస్తున్నామని అన్నారు.

భారత ఉత్తర సరిహద్దు ప్రాంతాలలో చలివిపరీతంగా ఉన్నా, మన సైనికులు తమ కార్యకలాపాలను యథాప్రకారం నిర్వహిస్తున్నారు. ఒక సైనికబృందం మంచులో, తమ గస్తీ పని నిర్వహిస్తున్న దృశ్యం.

శ్రీ నెహ్రూ ఆరోగ్యం

బ్రిటిష్ ప్రధాని సంతృప్తి

న్యూఢిల్లీ, జనవరి 18: ప్రధాని బ్రిటిష్ ఫిజిషియన్ డాక్టర్ జి. సి. ఎస్. కామెరాన్ ఏడింటలో నేడు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను పరీక్షించి ఆయన ఆరోగ్యాభివృద్ధివల్ల సంతృప్తి నెల్లడించారు.

"డాక్టర్ కె. యల్. విగ్, డాక్టర్ ఎస్. బి. రాయ్‌లతోకలిసి శ్రీ నెహ్రూను పరీక్షించిన డాక్టరు కామెరాన్ శ్రీ నెహ్రూ ఆరోగ్యము విషయంలో ఇంకను పూర్వము వైద్యులు ఇచ్చిన అభిప్రాయాలను ధృవపరచినట్లు" ఇరవై సాయంత్రం వెలువడిన వైద్యుల ప్రకటనద్వారా తెలుస్తున్నది.

మామూలుగా మరల పనిచేసుకోవాలని శ్రీ నెహ్రూ ఆదుర్దాపడుతున్నట్లు ప్రధాన మంత్రి నివాసమునకు సన్నిహిత వర్గాలద్వారా తెలుస్తున్నది. పైళ్ళనుపంపక పోయినప్పటికీ కొన్ని అధికార పత్రాలను ఆయన చూస్తూనే వున్నారు.

శ్రీ నెహ్రూ శీఘ్రంగా కోలుకోవాలని, వారికి విశ్రాంతి లభించాలని తమ ఆకాంక్షను తెలియజేయటానికి సిక్కిందరాబాద్ ఒక ప్రత్యేక్ దోగిని ఢిల్లీకి పంపుతున్నట్లు గాంగ్‌టక్‌వార్త తెలుపుతోంది. ఈ ప్రత్యేకోద్యోగి ఢిల్లీకి రేపు బయలుదేరనున్నట్లు ప్రధాన పరిపాలనా ఉద్యోగి శ్రీ ఆర్. యన్. పోల్డిపూర్ చెప్పారు.

యన్. సి. ఛటర్జీ ఆకాంక్ష

ప్రధానమంత్రికి ఇటీవల చేసిన సుస్తీని జాతీయ దుర్ఘటనగా పరిగణించవలసి వుంటుందని ఇటీవల స్వతంత్ర సభ్యుడుగా లోక్‌సభకు ఎన్నికైనా శ్రీ యస్. సి. ఛటర్జీ అన్నారు.

దేశ శ్రేయస్సుకోసము శ్రీ నెహ్రూ కొంతకాలంపాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవలసి అవసరమని పాటు శీఘ్రంగా కోలుకోవాలని కోరుతున్నామని శ్రీ ఛటర్జీ చెప్పారు.

దేశం తొలిజెట్ శిక్షణ విమానం

మూడు, నాలుగు నెలల్లో బెంగుళూరులో ప్రయోగం

న్యూఢిల్లీ, జనవరి 17: భారతదేశం మొదటి జెట్ శిక్షణావిమానాన్ని 3,4 నెలలు గడిచాక బెంగుళూరునుండి ప్రయోగించనున్నది. దీనికి బ్రిటిష్ వైపర్ ఇంజన్లను అమరుస్తున్నారు.

ఇందుమీగను ఇటీవల హిందూస్తాన్ విమాన కంపెనీ బ్రిటిష్‌వర్గనుండి తెరిపట్టు వైపర్ జెట్ ఇంజన్లను కొన్నది.

మార్చు-2 శిక్షణవిమానానికి అవసరమైన పాక్షరీలోని స్ట్రాంటెజెట్ ఇంజన్‌ను తయారుచేసు మానికి కంపెనీ ప్రయత్నాలు జరుగుతున్నట్లు. ఈ ఇంజన్‌కు హెచ్. టి. ఇ-300 అని పేరు పెట్టారు.

జెట్ శిక్షణ విమానాన్ని ప్రవేశపెట్టటంతో ఇంజన్ల నిర్మాణంగా కానిస్తే ఉంటుంది. అందువల్ల కంపెనీ ఇతర శిక్షణవిమానాలు ఉత్పత్తి నిలిపివేయవచ్చును.

శిక్షణపొందేవారిని మొదట ఎక్కువకాలాన్ని తీసుకునే పిస్టన్ ఇంజన్ విమానంలో పంపి తరువాత జెట్ విమానాలలో శిక్షణయిచ్చే పద్ధతి అమలు చేయబడుతుంది. ఎయిర్‌ఫోర్స్ ప్రిటిష్ ప్రొవాస్ సూపరి 'నవజాన్' జెట్ శిక్షణయిచ్చే ఒక పాత్ర విమానాన్ని ఉపయోగిస్తే ఇన్ని శిక్షణ దశలు అవసరం.

ప్రస్తుతం విమానదళాన్ని త్వరితగతిని విస్తరించటానికి భారత్‌కు విమాన చోదకులకు శిక్షణయిచ్చే కాంపైర్లు, హార్వర్డ్‌లపై ఆధారపడవలసి వస్తున్నది. ఈ శిక్షణ విమానాలు ఉత్పత్తి ఇప్పుడు జరగటంలేదు.

[illegible] శిక్షణ [illegible] విమానాలు [illegible] ఉన్నాయి. [illegible] 'నవజాన్' జెట్ శిక్షణను యిచ్చే శిక్షణవిమానాలు ఉన్నాయి. (నాథన్.)

జనాభా పెరుగుదల ఆర్థికాభివృద్ధికి దెబ్బ

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా హెచ్చరిక

సాట్నా, జనవరి 18: జనాభా పెరుగుదలను అరికట్టకపోతే భారత ఆర్థికాభివృద్ధి పథకాలు అవసాన్యం పాలవుతాయని ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ హెచ్చరించారు.

ఆరోగ్యకర కుటుంబ నియంత్రణ పథకపు సమాసశాన్ని ప్రారంభిస్తూ ప్రజల ఉపయోగకరమైనదాలు పెరగాలంటే అర్థికాభివృద్ధి వృద్ధిలోబాటు జనాభా నియంత్రణ కూడా జరగాలని శ్రీ మెహతా అన్నారు.

ఆయన ఆ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు: పిల్లలు అధికంగా అర్థికాభివృద్ధి జరగాలంటే, వాంఛిత సూర్యులు సాధించబడాలంటే అర్థికాభివృద్ధి కృషి తోబాటు కుటుంబ నియంత్రణకూడా జరగాలి.

వ్యవసాయ పద్ధతులలో అభివృద్ధి, పారిశ్రామిక విస్తరణాది అభివృద్ధి పథకాలు ప్రజలకంటి, జీవనప్రమాణాలు పెంచేందుకు తోడ్పడాలి; లేదా ప్రస్తుతము చాలా తక్కువ స్థాయిలో వున్న జీవన ప్రమాణాలను, జనాభా పెరుగుతున్నందున, మరి పడిపోకుండా పరిరక్షించుకోవడానికన్నా సరిపోవాలి.

ప్రస్తుత దేశపరిస్థితులలో ఒకేసారి అర్థికాభివృద్ధి, జనాభా పెరుగుదల విషయంలో అభివృద్ధి సాధించజాలము.

సాలీనా 2½ శాతము జనాభా పెరుగుతున్నది. ప్రదులగతిని పెరుగుతున్న ఈజనాభా, అదాయంలోని పెరుగుదలను వినియోగించుకుంటుంది. ఆదాయంలోని పెరుగుదల ఇలా వినియోగించ బడకపోతే, దానిని విద్య, ఉత్పత్తి సాధనాలకు గాను కేటాయించబడేది.

కుటుంబ నియంత్రణను జాతీయోద్యమంగా అన్ని స్థాయిలలోను ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను. ఈ కుటుంబ నియంత్రణోద్యమం క్రింద ప్రతిరాష్ట్రము, ప్రతిజిల్లా—ఆర్థికాభివృద్ధి-జనాభాపెరుగుదల అదుపు—అనే లక్ష్యాలను నిర్ణయించుకోవాలి.

విశ్వవిద్యాలయాలలో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ఒక సబ్జెక్టుగా కుటుంబనియంత్రణను తీసుకుంటున్నందుకు చాలాసంతోషం. ఇలాంటిక్రమాన్ని విస్తరించజేయడం అవసరం.

గ్రామాలలో కుటుంబనియంత్రణ కృషికి తోడ్పడే ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామాధికారులకు బహుమతులు ఇవ్వవచ్చు.

సమావేశానికి బీహార్ గవర్నర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహించారు. భారతకుటుంబ నియంత్రణసంఘం అధ్యక్షురాలు శ్రీమతి ఏ. బి, వాడియా మాట్లాడుతూ, ప్రస్తుతము సాలీన 80 లక్షలు జనాభా పెరుగుతున్నదనీ, ఈ జనాభా పెరుగుదలవల్ల మన ఆర్థిక, సాంఘిక పథకాలకే గాకుండా మన ప్రజాస్వామ్యానికి హానికలిగే ప్రమాదమున్నదనీ, నిజానికి మన జీవితవిధానానికే ప్రమాదమనేది స్పష్టమన్నారు. జనాభా పెరుగుదలనన్నను పరిశీలించి తగు చర్య తీసుకోవాలన్నారు.

శ్రీ సుద్రామాయణ కావ్య విశిష్టత

తొండమండలం స్కూలు సభలో శ్రీ భక్తవత్సలం ఉత్కర్ష

మద్రాసు, జనవరి 18: రామాయణము ఆదికావ్యమనీ మానవజాతికి ఆదర్శప్రాయమైన రామకథను ఎన్నిసార్లు విన్నప్పటికీ తనివితీరనిది ముఖ్యమంత్రి శ్రీ పి. భక్తవత్సలం నిన్నరాత్రి, టంకశాలవీధిలోని తొండమండలం హైస్కూలువద్ద శ్రీ వాల్మీకి, కంబరామాయణ ప్రవచనసభ అధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన శ్రీమద్రామాయణ ఉపన్యాసమును ప్రారంభిస్తూ పేర్కొన్నారు ఇలాంటిసత్కార్యక్షేత్రాన్ని నిర్వహిస్తున్నందుకు సభను, సభ అధ్యక్షులు శ్రీమాన్ నాదెళ్ల సంపత్తుశెట్టిని అభినందిస్తూ ఆస్తిక మహాజనులు యీ విధమైన కార్యక్రమాలకు చేయూత నివ్వాలని ముఖ్యమంత్రి కోరారు. ఇంతకుముందు శ్రీ భక్తవత్సలం, శ్రీ విల్లుపురం మేలైవాల్వార్ "శొర్ణిల్ శెల్వన్" శ్రీ టి. రామానుజ అయ్యంగార్ స్వాగతించిన శ్రీమద్రామాయణ ఉపన్యాసాన్ని శ్రద్ధగా విన్నారు.

ఈ ఉపన్యాసాలను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వచ్చినప్పుడు, సభ అధ్యక్షులు శ్రీ నాదెళ్ల సంపత్తుశెట్టి, ధర్మదాయశాఖ సహాయ కమిషనర్ శ్రీ తాయరింగారెడ్డి సభ తాలూకు దత్తిరర కార్యవర్గసభ్యులు, నాదస్వరంతోను, పూర్ణకుంభంతోను ఆయనకు స్వాగతమిచ్చారు.

శ్రీ సీతారాములు సలామికి హారతి యిచ్చిన అనంతరం శ్రీ లక్ష్మీనరసింహశెట్టి, వాలిజేటి శేషయ్యశెట్టిగార్లు ప్రార్థనతో సభ ప్రారంభమైంది.

సభ కార్యదర్శులలో ఒకరైన శ్రీ ఎం. సీతాపతి, అతిథులకు స్వాగతం చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన డా. ఎం. మనవాళ రామానుజం మాట్లాడుతూ పాశ్చాత్య నాగరికతతో క్షీణించిన హిందూమతాన్ని పూర్వపు దౌన్నత్యానికి తీసుకొని రావలసిన అవశ్యకతను గురించినొక్కిచెప్పారు. రామాయణం లో కైకపాత్రయొక్క విశిష్టతను చర్చించారు.

శ్రీ రామలింగారెడ్డి మాట్లాడుతూ తెలుగు రామాయణాలలో కైకపాత్రకున్నాయనం జరుగలేదనీ కొన్ని కొన్ని సందర్భాలలో ఆమె రాక్షసిగూడా చిత్రించబడ్డదనీ, కంబర్ ఆమెకు ప్రథమ స్థానాన్నిచ్చి, ఆ పాత్రను చక్కగా పోషించాలనీ తెలిపారు. కొన్ని ప్రాచీన శ్లోకాలను, రామాయణ పద్యాలనుగూడాఆయన చదివారు.

తరువాత శ్రీ 'స్వామి' సంస్కృత శ్లోకాల లోను వక్కని పిట్టకథలలోను సుందర మధురంగా శ్రీమద్రామాయణ ఉపన్యాసాన్ని ప్రారంభించి 'మానిషాద ప్రతిష్ఠాంత్వ మగమశ్శాశ్వతీస్సమా:...' అనే శ్లోకంలో వాల్మీకిమహర్షి శ్లోకం, ఏ విధంగా శ్లోకరూపం ధరించిందీ ప్రతిభావంగా నిరూపించారు.

ఈ ఉపన్యాసాలు, తొండమండలం హైస్కూల్లో రోజూ రాత్రి 7 గంటలనుంచి 9 గంటలవరకు 45 రోజులపాటు సాగుతవి.

రిపబ్లిక్ ఉత్సవాల్లో ఋతు నృత్యోత్సవం

నృత్యనాటిక 'క్రీడాభిరామం' ఆంధ్రఖ్యాతిదంచే ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 18: ఈ ఏడాది రాజధానిలో జరిపే రిపబ్లిక్ దినోత్సవాలలో ఏడాదిలోని ఆరు ఋతువుల గాథను వివరించే రెండురోజుల ఋతు నృత్యోత్సవాన్ని కొత్తగా చేరుస్తున్నారు.

ఇందులో కనీసం 10 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కళాకారులు పాల్గొంటారు. సంప్రదాయంగా జరుపుతున్న జానపద నృత్యోత్సవానికి బదులు ఈ ఏడాది దీనిని ఏర్పాటు చేశారు.

నృత్యోత్సవం జనవరి 27,28 తేదీలలో రోషనారా స్టేడియంలో జరుగుతుంది. దీనికి ఎనూరాయ్యే సొమ్ము కళాకారులకే చెందుతుంది.

ఈ ఏడాది వ్యవస్థాపనలో జానపద నృత్యాలు శాస్త్రీయ నృత్యాలు సమ్మిళితమై ఉంటాయి.

కార్యక్రమం మణిపురి నృత్యంతో ప్రారంభమవుతుంది.

ఆంధ్రప్రదేశ్ నాట్యబృందం శ్రీనాథుడు రచించిన 'క్రీడాభిరామం' ఆధారంగా శాస్త్రీయ కర్నాటక సంగీత పద్యములతో కూర్చిన ఒక నృత్యనాటికను ప్రదర్శిస్తుంది.

నృత్యోత్సవంలో మహారాష్ట్ర, ఒరిస్సా, ఢిల్లీ, పశ్చిమబెంగాల్ గుజరాత్, పంజాబ్, అస్సాం, సీపీ బృందాలుకూడా పాల్గొంటున్నాయి. ఆఖరు అంశంగా ఢిల్లీ బృందం హోలీ నృత్యాన్ని ప్రదర్శిస్తుంది.

2 వ వారం సెలెక్ట్ (మద్రాసు)

ఎ. నాగేశ్వరరావు, సావిత్రి, జానకి, గుమ్మడి, వాసంతి, ఎస్. వి. రంగారావుగారలు నటించిన

బాబూ మూవీస్ వారి

"మంచిమనసులు"

డైరెక్షన్: అదుర్తి సుబ్బారావు

రాగిణి ఎక్కడ వున్నా
అక్కడ ఆనందము, నవ్వులు, కళ ఉంటాయి...
రాగిణి ఎక్కడ వున్నా
అక్కడ న్యూట్రిన్ స్వీట్స్ ఉంటాయి...

అందాల రాణి రాగిణి అన్నది:
"అన్నింటిలో అతి శ్రేష్ఠమైనవే నేను కోరుతాను. అందుచే బాణీలలో, పెప్పరమిట్లలో నేను ఎప్పుడూ న్యూట్రిన్ కొంటాను. అన్నిరకాలలో న్యూట్రిన్ ఉన్నవి కదా."

NC-86

మీ మధురానందముకొరకు
...న్యూట్రిన్

న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
చిత్తూరు - ఆంధ్రప్రదేశ్.

గుజరాత్ & మహారాష్ట్రకు, ఉత్తర మైసూరు మరియు తెలంగాణాలో సహా సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ట్రైబుల్ ట్రేడింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, పర్సిమెంట్ ఛేంబర్స్, గ్రాంట్ రోడ్, బ్లాక్ నెం. ఎస్ టు, బొంబాయి-1.
సబ్ డిస్ట్రిబ్యూటర్లు: మెస్సర్స్ బాల్మం బ్రదర్స్ & కంపెనీ, మంచిరియల్. * మెస్సర్స్ మదన్‌లాల్ సోహన్‌లాల్, నిజామాబాద్. * మెస్సర్స్ మూసా అబ్దుల్ జబ్బార్, వైజాగపట్నం. * మెస్సర్స్ జగేంద్రదాస్ శంకర్‌దాస్ & కంపెనీ, కొత్తగూడెం. * మెస్సర్స్ [illegible] & సన్స్, పరకాల. * మెస్సర్స్ కె. పి. జగన్నాథదాస్ & బ్రదర్స్, హైదరాబాద్.
పీనెంట్లు: మెస్సర్స్ ఇ. ఎ. [illegible] & సన్స్, సికింద్రాబాద్. [illegible], హ